THE ANDHRA PATRIKA, MADRAS



పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు 0-9-0.
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

తెలుగు పెద్దలు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 3/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M 1118 | సంపుటం 37, సంచిక నెం 135 | వికృతి సం॥ విజాషాఢ బ॥ అమావాస్య ఆదివారం 13 8 1950 | విడిప్రతిక వెల 1 అణా

317762

ధాన్యంఅక్రమంగాదాస్తే7ఏళ్ల ఖైదు:దానిధరకు20రెట్లుజరిమాన

ధరల పెరుగుదల నిరోధానికి ప్రత్యేకబిల్లు: పార్లమెంటులో మున్షీ ప్రతిపాదన

ఆశోకుని కాలంనాటి బంగారు నాణెములు

(o)

వరంగల్ జిల్లా మదికొండ గ్రామంలో బయటపడినవైనం

నిజాంబాదు, ఆగస్టు 11 వరంగల్ జిల్లా, మదికొండ గ్రామంలో గత జూలై 13 వ తేదీన 26 బంగారపు నాణెములు దొరికాయి. ఇవి చాలా ప్రాచీనకాలంలో, బహుశా అశోకుని కాలంలో చెలామణీలో ఉండేవని భావిస్తున్నారు. వేలదున్నుతుండగా ఒక రైతుకు ఇవి దొరికాయి. ఈ నాణెములకు ఒక వైపున బుద్ధుడు, కొన్నిటిలో విష్ణుమూర్తి బొమ్మలున్నాయి మరో వైపున ప్రాకృతానికి దగ్గరగావున్న లిపిలో ఏవో అక్షరాలున్నాయి.

ఘనిమదికొండ చరిత్రాత్మకమైన గ్రామం పూర్వం దీన్ని హిందూశ్రమం, ఆ తర్వాత మెట్టగూడా అనేవారు ప్రతాపరుద్రీయం గ్రంథంలో ఘటోత్కచుడు మెట్టగూడాలో నివసించేవాడని వ్రాయబడివుంది. కాకతీయుల కాలంలో మెట్టగూడాలో ఒక పరిపాలనాశాఖ ఉండి పనిచేసేది. కాకతీయుల కాలంలోకూడా ఇది చాలా ముఖ్య కేంద్రాలలో ఒకటి. కాకతీయుల కాలంలో కట్టిన విష్ణ్వాలయం శివాలయం ఇప్పటికీ ఇక్కడున్నాయి.

ప్రమాదస్థితిని ఎదుర్కొనేందుకు యావద్భారత దేశానికీ వర్తించే ఏకశాసనం: ప్రత్యేకాధికారానికైమెహతాబ్ తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 12 వివరీతంగా పెరిగిపోతున్న ధరలను అరికట్టడానికిగాను అవసర సప్లయిల (తాత్కాలికాధికారాల) చట్టాన్ని మరొకసారి సవరణచేస్తూ నేడు పార్లమెంటులో ఆహారశాఖామంత్రి కే ఎం మున్షీగారు ఒక కొత్త బిల్లు ప్రతిపాదించారు

ఈ సమావేశంలోనే పరిశ్రమల సప్లయిలశాఖామంత్రి హరికృష్ణమెహతాబ్‌గారుకూడా ఒక తీర్మానం ప్రతిపాదించారు రాష్ట్రాలకు మాత్రమే శాసనాధికారంగల విషయాలను గురించి ఒక ఏడాదిపాటు శాసనాలు జరపడానికి అధికారం అర్థిస్తూ ఈ తీర్మానం ప్రతిపాదించబడింది నానాటికీ హెచ్చిపోతున్న ధరలవల్ల ఏర్పడిన తీవ్రపరిస్థితి నెదుర్కొనడం దీని ఉద్దేశం.

మున్షీ ప్రతిపాదించిన బిలు వత్తి, ఆహార నియమాలను ఉల్లంఘించినవారిని తీవ్రంగా శిక్షిస్తుంది దొంగతనంగా ఆహారం నిలవచేసిన వారికి ఏడేళ్ళ జైలుశిక్ష, దాచిన ధాన్యం కిమ్మతుకు 20 రెట్లు జరిమానా విధించ బడుతుంది దొంగనిలవలకింద వున్నధాన్యాన్ని స్వాధీన పరుచుకోవడం కూడా జరుగుతుంది

మున్షీ అవసరసప్లయిల సవరణబిల్లు ప్రతిపాదించనున్న సమయంలో అల్లాడి కృష్ణస్వామి అయ్యంగారు తెచ్చుకూ, కాన్స్టిట్యూషనల్ అధికారాలకు చెందిన విషయాలపై శాసనాలు చేయడానికి అధికారంఇస్తూ హరికృష్ణమెహతాబ్ ప్రతిపాదించే తీర్మానం ఆమోదించబడిన అనంతరమే ఈ బిల్లును ఉర్రిం ఘటుకు పార్లమెంటుకు అధికారం ఉంటుందన్నాడు.

కానికి మున్షీ సమాధానం చెబుతూ ఈ బిల్లు పార్లమెంటులోని రెండు సభలకు సంబంధించినదనీ, ఇందులోని శాసనాలకు కేంద్రప్రభుత్వం అధికారం కలదనీ, రాష్ట్రాల కేంద్రాలు రెంటికీ శాసనాధికారం గల విషయాలకు మాత్రమే ఈ బిల్లు వర్తిస్తుందనీ సమాధానం చెప్పారు. తీర్మానం కేవలమూ కేంద్రానికి శాసనాధికారంలేని విషయాలకు సంబంధించినదనీ అన్నాడు.

కానిమీదట సభవారు మున్షీకి బిల్లు ప్రతిపాదించ అనుమతి నిచ్చారు.

ధాన్యాన్ని దొంగతనంగా దాచి నిలవచేసే వారిని తమబిల్లు కఠినంగా శిక్షిస్తుంది దొంగ నిలవల కేసులనిచారణ శీఘ్రంగా పూర్తిచేయడానికి కూడా బిల్లు తోడ్పడుతుంది.

5 వ పేజీ చూడుడు

కార్యదర్శి ట్రిగ్వీలీ స్థానే భారతప్రతినిధి

అధ్యక్షుని సరసన శ్యామల్‌ధారీకి స్థానం

లేక్‌సక్సెస్, ఆగస్టు 11 ఐక్యరాజ్య సమితి సహాయ కార్యదర్శుల్లో ఒకరయిన శ్యామల్ ధారీలాల్ నేడు భద్రతామండలిలో సమితి ప్రధాన కార్యదర్శి పీ స్థానాన్ని అలంకరించాడు. ట్రిగ్వీలీ యూరపుకి వెళ్ళటంవల్ల తాయన తాత్కాలికంగా కార్యదర్శి పదవిని నిర్వహిస్తున్నాడు. భారతీయుడు ఈ పదవిలోకి రావటం ఇదే మొదటిసారి.

సమితికి సహాయ కార్యదర్శులు కలుగుంది ఉన్నారు శ్యామల్‌ధారీలాల్ సమితికి వచ్చేముందు అంతర్జాతీయ కార్మిక కార్యాలయాధ్యక్షుడుగానూ, భారత ప్రభుత్వ కార్మికశాఖా కార్యదర్శిగానూ ఉన్నాడు. తనకు వయస్సు 55 ఓలు

"ఆహారం విషయంలో రాష్ట్ర విభేదాలుండరాదు"

ఢిల్లీ పత్రిక ఏర్పాటు చేసిన చర్చలో మున్షీ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 11: "ఇండియన్ న్యూస్ క్రానికల్" పత్రిక ఏర్పాటు చేసిన చర్చను ప్రారంభించుతూ నేడు ఆహారశాఖామంత్రి మున్షీ, ఇంకేమీ ఆహార స్వయంసమృద్ధి సమస్య జాతీయసమస్యకాగు, అంతర్జాతీయ సమస్య అనీ, దేశమంతటా ఒకేవిధమైన ధాన్యవితరణ విధానం,అమలుజరిగి వివిధ రకాల ఆహారపదార్థాలను దేశంలో వారంతా ఒకే కుటుంబంలాగా భుంచుకోవాలనీ, ఒక రాష్ట్రంలో 6 కోట్ల మంది లేకుండగా మరొక రాష్ట్రంలో 14 కోట్ల మంది లేకుండా రాదనీ, ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో రాష్ట్ర తారతమ్యాలు పోవాలనీ అన్నాడు.

మున్షీ ఇంకా ఈ విధంగా మాట్లాడాడు దేశంయొక్క సాధన సంపత్తిని కూడగట్టడంలో ప్రజలు ప్రభుత్వానికి సాయపడితే అన్నిచిక్కులూ తొలగిపోతవి.

ఇండియాకున్న ఆర్థికచిక్కులు ఇండియానే సృష్టించుకొన్నవి. ఇండియా నేడు ప్రపంచ ఉపద్రవంలో చిక్కుకొన్నా ప్రజాస్వామిక దేశం కనుక ఐక్యరాజ్యసమితిలో వాళ్ళం ఐక్యరాజ్యసమితి పై ప్రపంచశాంతి ఆకాంక్షగలవారిపై ఆధారపడి ఉన్నవి

ఈ తీవ్రపరిస్థితిలో ఆశాంగా కొలంబియన్ దొక్కుకొనడమే అగ్నిమాపకీయా రక్షణకు మహోపకారం

తాను (మున్షీ) కోరులను సంపుకొడానీ, అధికాహారోత్పత్తి చేస్తాడనీ, లేని వాగ్దానాలను కలిపిస్తాడనీ, 20 ఏళ్ళక్రితం చనిపోయిన వారిని పజీవంగా ఉంచుతాడనీ, లేనివియ్యాం సరఫరా చేస్తాడనీ గత రెండుమూడు కాలంలో అందరూ ఆశించినట్లు కనబడుతుంది ఇట్టి భారమైన సమస్యలను దేశ ప్రజలందరి పూర్తి సహకారం లేకుండా ఏ ప్రభుత్వమూ పరిష్కరించ లేదు.

కాని దేశంలో జరుగుతున్న కేళ్ళుబోతు అధికాహారోత్పత్తి జరుగుతున్నదంటే నమ్మగల ఆకలి చావులను గురించి ఆరాతీయడం అరంభిస్తే విమర్శకులు ఆకలి చావులున్నవనీ లేని పక్షంలో ఉండడం భాగ్యమనీ అంటారు ఆహార సమస్యను గురించి ఇండియా ప్రభుత్వం మిక్కిలిగా అన్నీ తారుమారు చేశారు అసలే ఆందోళనతో ఉన్నవారు దుష్ప్రచారానికి గురి కావడమే దీనికి కారణం

దేశం ఈ పరిస్థితి నుంచి బయటపడి విశ్వాసం సంపాదించాలి ప్రభుత్వం ఉదాసీనంగా ఉన్నదన్న ఆక్షేపణకు ఆధారం లేదు.

దుస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం చేస్తున్న చర్యలు ఒక నెలకాలంలో సుదూర సుదూర ఫలితాలను పైగా ధాన్యం అందిందా బడిందా, లేదా అందింద బడుతున్నదీ జూలై 15 మొదలు కొని దీపావళికు 40 వేల టన్నుల ఆహార ధాన్యం సంపడానికి ఏర్పాట్లు జరిగినవి ఆహార ధాన్య రవాణాలకు ప్రాధాన్యం ఇవ్వబడింది. కనుక ఆందోళనకు కారణం లేదు

దుస్థితికి కారకులెవరో ఆహారధాన్యాలను దొంగతనంగా నిలవ చేసినవారూ, దొంగ రేషన్ కార్డులు కలవారూ, అవినీతి పరులైన అధికారులూ, దొంగవ్యాపారస్థులకు అనుకూలమైన వాతావరణమూ మొదలైనవి ఆశేషం ఉన్నవి. ప్రజలు ప్రభుత్వానికి తోడ్పడితేనే ఇవన్నీ తొలగుతవి.

పాహాంగ్ విమానాశ్రయమూసివైక అమెరికన్ సేనలపోరాటం

మెక్కార్థర్ కార్యాలయం, కొరియా ఆగస్టు 12 పోహాంగ్ విమానాశ్రయం ఇంకా అమెరికన్ల చేతుల్లోనే వుంది. దీనిని పరరక్షిస్తున్న సైన్యాలకు పైన ముప్పై ఆరు విమానాలు ఆచ్ఛాదనంగా వున్నాయి. పసుద్రంలో ఒక పోరాట కాల్పులు సాగించడానికి సిద్ధంగా అనేకం నిలబడివున్నవి. ఈలోగా యుద్ధం అదుపులో అమెరికన్ బలాలు ఇప్పటికే ఉరికించ బడినాయి.

ఈ యుద్ధంలో కమ్యూనిస్టులు 33 వేల బలాన్ని సమీకరిస్తున్నారు పోహాంగ్ లో ఇంకా పోరాటం జరుగుతూ ఉన్నదని, ఆర్థరాత్రి వేళకు నగరంలో రైలు స్టేషను మాత్రమే కమ్యూనిస్టు చేతుల్లో చిక్కిందని మెక్కార్థర్ కార్యాలయం ప్రకటించింది.

పోహాంగ్ నగరం తిరిగి మరొక్కసారి కమ్యూనిస్టులు ఇంకా ప్రకటించక పోవడంవల్ల అది ఇంకా వారివశం కాలేదనే అనబడుతున్నదని అమెరికన్ సైనిక వ్యాఖ్యాతలు అంటున్నారు. ప్రస్తుతం ఇప్పటి పోరాడుతున్న అమెరికన్ బలాలకు పహాయంగా టాంకులు గూడా వచ్చాయి. సైనికులనికి కొలనికి మంగుసుడు పాయాగితో రెండు విమానాలు వచ్చి పోహాంగ్ విమానాశ్రయంలో వాటిని దింపి పోయినాయి.

పోరు రంగంలో పోరాటం పొడిగిస్తున్న అమెరికన్ 24 వ పటాలం ఇప్పటికి రెండు రోజులుగా తిరుగు దాడులను ప్రారంభించింది కాని అద్భుత కమ్యూనిస్టు పన్నినీతిరుగుళ్ళన్నీ మాత్రం కదల్చలేక పోయింది ఇప్పటికు కమ్యూనిస్టు టాంకులనుగూడా చేరదేస్తున్నారు. ప్రస్తుతం జాక్ టాంగ్ నదియొక్క పశ్చిమ తీరంలో కొన్ని టాంకులను జారు తెచ్చి వుంచారు ఈ టాంకుల సంఖ్య 13 దాకా వుండవచ్చునని అమెరికన్ పరిశీలకులు భావిస్తున్నారు

పోహాంగ్‌డాంగ్ కమ్యూనిస్టులసహం

మెక్కార్థర్ కార్యాలయం కొరియా ఆగస్టు 11 కొరియా కమ్యూనిస్టు బలాలు నేడు పోహాంగ్ డాంగ్‌ను పట్టుకున్నారు సమితి బలాల తూర్పుకోస్తా పొర్వ్వానికి 80 మైళ్ళదూరంలో వున్న పర్వత ప్రాంతాల మీదుగా తీవ్రగతిని పురోగమించినారు ఈ కోస్తాపట్టణాన్ని ఆక్రమించుకొన్నారు ఈ పట్టణం కమ్యూనిస్టుల వశం కావడం వేగదీనికి ఉత్తరంగా యాంగ్ డాన్ వద్ద పోరాటం సాగిస్తున్న దక్షిణ కొరియా బలాలు సమితి మూలబలాలనుండి విచ్ఛేదింపబడినట్లయింది.

పోహాంగ్ దగ్గర అమెరికన్లు, దక్షిణ కొరియన్లు పనుక్కు ఉపసంహరింప బడినాయి. ప్రస్తుతం అవి ఇప్పటికు 6మైళ్ళ దూరంలో వున్న ఒక విమానాశ్రయం దగ్గర మెహరీల్లు కున్నాయి.

సజీవమైన చైతన్యయుతమైన శాంతిస్థాపనలక్ష్యం

భారతప్రధాని అభిప్రాయంతో ఏకీభవిస్తూ మండలిలో అమెరికన్ ప్రతినిధి ప్రసంగం

ఆసియాపట్ల అమెరికా విధానం మారే అవకాశం

లేక్‌సక్సెస్, ఆగస్టు 11 నిన్న భద్రతామండలి సమావేశంలో అమెరికన్ ప్రతినిధి ఆస్టిన్ మాట్లాడుతూ అన్న ఒక వాక్యాన్నిపట్టి, శాంతివిషయంలో ఆసియా ఉద్దేశ్యాలంటే అమెరికా కొత్తవైఖరిని అవలంబించవచ్చునని భావించబడుతున్నది

ఉయభ కొరియన్ ప్రతినిధులనూ చర్చలకు ఆహ్వానించాలన్న సోవియట్ ప్రతిపాదనను విమర్శిస్తూ ఆస్టిన్ ఈక్రిందివిధంగా అన్నాడు

"సోవియట్ ప్రతిపాదనలవల్ల ఏర్పడే శాంతి, నిరపరాధి అయిన బాధితుడు ప్రాణాలువదిలి నిర్జీవంగా పడిపోయిన తరవాత ఏర్పడే శాంతి అన్నమాట పండిత నెహ్రూ ప్రతిపాదించిన శాంతి—సజీవంగానూ, చైతన్యపూరితంగానూ ఉండే శాంతి—మీద భద్రతామండలికి విశ్వాసంవున్నది"

విశ్వరాజ్య సమితిలో కొరియా వ్యవహారపరిశీలన సందర్భంలో నిండుమార్పును తీవ్రవ్యాఖ్యనూచిస్తున్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు

పండిత నెహ్రూ ప్రతిపాదించిన శాంతిపరమైనదేమాత్రం ఆస్టిన్ విమర్శించలేదు. భారతప్రధానిచేసిన శాంతిప్రతిపాదనలపట్ల మాస్కో, పాకింగ్‌లు ప్రదర్శించిన వైఖరులకుగల తారతమ్యాలను ఉద్ఘాటిస్తూ సోవియట్ ప్రతినిధి మాలిక్ భద్రతామండలిలో మాట్లాడినతరవాత, పశ్చిమరాజ్యాల ప్రతినిధిఒకరు నెహ్రూవైఖరిని ఆమోదిస్తూ చేసిన మొదటి ప్రస్తావ ఇదే.

దురాక్రమణంటే ఏమిటి దానితోసమితి ఎట్లావ్యవహరించాలి అనేఅంశాలమీద అమెరికన్ ప్రతినిధి ఇచ్చినవివరణను భారతీయవర్గాలు అర్థితో పరిశీలించారు. తూపరిశీలన కేవలం కొరియాదృష్ట్యా మాత్రమేకాక జరిగిన దురాక్రమణలనూ, ఇకముందుజరిగే దురాక్రమణలనూ దృష్టిలోపెట్టుకుని జరిగింది

"కొరియా ప్రజలకు దురాక్రమణమండి

గుంటూరు జిల్లాలోని మరొక గ్రామంపై కమ్యూనిస్టుదాడి

గరికపాడులో ఇద్దరిహత్య నగలదోపిడీ

(స్వకీయ విలేఖరి)

నత్తేనపల్లి, ఆగస్టు 12 గత రాత్రి 30 మంది కమ్యూనిస్టులు గరికపాడు గ్రామంపై దాడిచేసి, ఒకరిని గొంతుకోసీ, మరొకరిని కత్తితో పొడిచీ చంపివేశారనీ, చాలా సొత్తు దోచుకొన్నారనీ తెలిసింది

గరికపాడు ఇక్కడికి 3 మైళ్లలో వుంది గండసులు గరికపాటి శివయ్యగారి ఇంటి మీదికిపోయి రు 8,000/-ల నగదట్టు, నగదోచుకొని, ఆయననొంతు తెగోకి చంపివేశారు తిర్వాతి, గారపాటి సీతారామయ్య (రిటైర్డు అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు)గారి ఇంటికిపోయి ఆయనను కత్తితోపొడిచి చంపారు ఆపైన గరికపాటి కృష్ణమూర్తి ఇంటికి పోయి రు 4000/-ల నగదట్టు, నగలు దోచుకొన్నారు. ఆయననుకూడా పొడవబోగా, నేర్పుగా తప్పించుకు పారిపోయాడు దుండగులు కత్తులు, తుపాకులు పుచ్చుకువచ్చారట

క్రితం రోజున అంగుళూరు, పూటుకూరులపై దాడిచేసినవారే ఈ దాడికూడా చేసి వుంటారని భావిస్తున్నారు హత్యలకు పాలయినవారు ఈ ప్రాంతంలో భాగ్యవంతులుగా దాడులు గ్రామాలలో భీతి వాతావరణం కలిగించాయి.

పాకిస్థాన్‌పై ఫక్తూనిస్థాన్ కొండజాతుల తిరుగుబాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 అహమ్మద్‌జాయ్, వజీర్, మాసూద్ తెగలవారు తమ స్వాతంత్ర్యంకొరకు పాకిస్తానుపై తిరుగుబాటు సాగించారనీ, మూడు, నాలుగు రోజులక్రితం వారు రిజ్మాక్‌ను ముట్టడించి, రాకపోకల మార్గాలు పూర్తిగా ఛేదించి రజ్మాక్‌కూ మిగిలిన ప్రపంచానికీ సంబంధాలు లేకుండా చేశారని కాబూల్ రేడియో ప్రకటించింది

ఫక్తూన్ స్వాతంత్ర్య పతాకంకిందఉన్న అహమ్మద్‌జాయ్ ప్రాంతాలపై పాకిస్తాను ఆర్థిక దిగ్బంధం సాగించిందట. వీరికి ఎటి వస్తువులు అందడంలేదట. ఈ తెగకుచెందిన అయిదువందల మంది మనుష్యులు ఇటీవల తమ ఒంటెలపై ఆహారపదార్థాలను కొనిపోతుండగా పాకిస్తాను అధికారులచేత అరెస్టు చేయబడ్డారట. వారి ఆహారపదార్థాలూ, ఒంటెలూ స్వాధీనం చేసుకొనబడి వారిని ఏడాది కిపైగా జైలులో అధికారం ఉంటుందన్నాడు.

కాశ్మీర్ సమస్యకు సంబంధించి ఈ బిల్లు పార్లమెంటులోని రెండు సభలకు సంబంధించినదనీ, ఇందులోని శాసనాలకు కేంద్రప్రభుత్వానికి అధికారం కలదనీ, రాష్ట్రాల కేంద్రాలు రెంటికీ శాసనాధికారం గల విషయాలకు మాత్రమే ఈ బిల్లు వర్తిస్తుందనీ సమాధానం చెప్పారు. తీర్మానం కేవలమూ కేంద్రానికి శాసనాధికారంలేని విషయాలకు సంబంధించినదనీ అన్నాడు.

కానిమీదట సభవారు మున్షీకి బిల్లు ప్రతిపాదించ అనుమతి నిచ్చారు.

ధాన్యాన్ని దొంగతనంగా దాచి నిలవచేసే వారిని తమబిల్లు కఠినంగా శిక్షిస్తుంది దొంగ నిలవల కేసులనిచారణ శీఘ్రంగా పూర్తిచేయడానికి కూడా బిల్లు తోడ్పడుతుంది.

5 వ పేజీ చూడుడు

కాంగ్రెస్ అధ్యక్షతకు తాను పోటీ చేయడంభావ్యంకాదని నెహ్రూ

న్యూఢిల్లీ, ఆగస్టు 12 తాను భారతప్రధానిగా ఉన్నంతవరకూ కాంగ్రెస్ అధ్యక్షుపీఠానికి పోటీచేయటం ఉచితంగా ఉండదని పండిత నెహ్రూ నేడిక్కడ ఒక ప్రకటనలో తెలియజేశాడు

నేడు అమెరికా అత్యంత ప్రమాద స్థితిలో ఉన్నట్లు విదేశాంగ కార్యదర్శి ఎచిసన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 11 గెటిస్‌బర్గ్, పెరల్ హార్బర్‌ల నాటికన్నా కూడా నేడు అమెరికా తీవ్ర ప్రమాద పరిస్థితులలో ఉన్నట్లు విదేశాంగమంత్రి ఎచిసన్ నేడు కాంగ్రెసులో హెచ్చరించినట్లు తెలుసున్నది నిన్న అతణ్ణి కలుసుకున్న సెనేట్ సభ్యులద్వారా ఎచిసన్ అభిప్రాయాలు తెలుస్తున్నవి

అమెరికా ఉత్తర, దక్షిణ రాష్ట్రాలకు జరిగిన అంతర్యుద్ధంలో గెటిస్‌బర్గ్ ఒక ప్రధాన ఘటం పెరల్ హార్బర్ కిందట జపాన్ యుద్ధానికి నాంది.

కొందరు అమెరికన్ సెనేటర్లు నిన్న ఎచిసన్ దగ్గరికివెళ్లి పశ్చిమ యూరప్‌తో కలిసి రాజకీయ సమాఖ్య నొకదానిని ఏర్పరిచే విషయమై తగిన చర్యలు తీసుకో వలసినదని హెచ్చరించారు. ఈ కొత్తపనిని తీసుకోకుండానే అమెరికాకు చేతులుండా పని ఉన్నదని ఎచిసన్ జవాబిచ్చాడు. పశ్చిమ రాజ్య సమాఖ్య అభిప్రాయాన్ని తాను సమర్థిస్తున్నట్లూ, అయితే కమ్యూనిస్టు వ్యతిరేక దేశాల సంబంధాలు దృఢపడి అది సమాజ పద్ధతుల్లోనే రావాలనీ ఎచిసన్ అన్నాడట

రష్యాతో తెగతెంపులు చేసుకోవాలి

వాషింగ్టన్ ఆగస్టు 11: అమెరికా తక్షణం రష్యాతో రాజకీయ సంబంధాలన్నిటినీ, తెగతెంపులు చేసుకోవాలని అమెరికన్ కాంగ్రెసులో రిపబ్లికన్‌పార్టీ సభ్యుడు ఎల్ జేగ్ నేడు ఉద్ఘాటించాడు.

"నెహ్రూశాంతి వాంఛ యథార్థమైనది"

ఫిరోజ్‌ఖాన్‌నూన్ అభిభాషణ

లాహోర్, ఆగస్టు 11: కరాచీనగరాన్ని పరిపాలిస్తున్న తూ, బెంగాలు గవర్నరు ఫిరోజ్ ఖాన్‌నూన్ నేడిక్కడ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ పండిట్ నెహ్రూ తనకు పాకిస్తానుతో యుద్ధంలోకి దిగడం ఇష్టంలేదని స్పష్టంచేశాడనీ, నెహ్రూప్రభుత్వం వారి శాంతివాంఛయథార్థమైనదనీ, వారిపైఖరి వల్ల ఇండియా పాకిస్తాను సంబంధాలు బాగుపడే అవకాశ మున్నదనీ అన్నాడు.

తూర్పు బెంగాలులో ఎట్టిమత సంఘర్షణలు లేవని చెబుతూ నూన్, ఢిల్లీ ఒప్పందాన్ని తూ పాకిస్తాను ప్రభుత్వమూ ప్రజలూ, అమలు చేయటం వారిధర్మమనీ, పశ్చిమ బెంగాలుమంత్రులు అక్కడ పాలనకలిగి జాతీయ మాత్రం ప్రతీకాంక్షకి దిగివుని అన్నాడు.

బ్రిటిష్ ప్రభుత్వ రక్షణ సన్నాహాలు

సెప్టెంబర్‌లో పార్లమెంటు అవసర సమావేశం

లండన్, ఆగస్టు 11 రక్షణ పరిస్థితి సరించి ఇర్పించే నిమిత్తం బ్రిటిషు పార్లమెంటు సెప్టెంబర్ 12 తేదీ సమావేశం కావాలని బ్రిటిషు ప్రభుత్వం నేటి రాత్రి ప్రకటించింది. అంటే అసలు సమావేశానికి నిర్ణయించిన గడువుకన్నా ఒక నెల ముందుగా సమావేశ పరుస్తున్నదన్నమాట

నేడు అత్యవసరంగా సమావేశపరచబడిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం చేయబడింది. ఈ అత్యవసర సమావేశానికి బ్రిటిష్ సామ్రాజ్యపాలన శాఖల మూడింట్ల అధిపతులుకూడా హాజరైనారు.

ఈ సమావేశానికిముందు ప్రధాని అట్లీ జార్జిరాజును బకింఘామ్ భవనంలో కలుసుకున్నాడు. రక్షణ సమస్యకు సంబంధించిన ఒక ముఖ్యనిర్ణయమూ, సామ్రాజ్యపాలనా తీరత్యాగాలను పెంచాలన్న నిర్ణయమూ ఈ సమావేశంలో జరిగినట్లు తెలుస్తున్నది.

నంబర్ 10 డౌనింగ్ స్ట్రీట్‌నుంచి వెలువడ్డ ప్రకటనను బట్టి సెప్టెంబర్ 12 వ తేదీన లార్డ్‌సభ మరి కామన్సుసభలు రెండుసమావేశపరచబడుతవని తెలుస్తున్నది. పార్లమెంటు జూలై 28 వ తేదీన వాయిదాపడినప్పుడు అక్టోబర్ 17 వ తేదీన తిరిగి సమావేశం కావాలని నిర్ణయించబడ్డది కాని అవసరమైతే ఈ లోపలే సమావేశం ఏర్పాటు చేయబడుతుందని స్పష్టం చేయబడ్డది.

నేటి మంత్రివర్గ సమావేశం 3½ గంటలసేపు జరిగింది. ప్రధాని అట్లీ రక్షణమంత్రి షిన్‌వెల్, విదేశాంగమంత్రి బెవిన్‌లతో మొదట సంప్రదింపులు జరిపి ఆ పిమ్మటనే యీ సమావేశాన్ని ఏర్పాటుచేశాడు. పార్లమెంటు సైనికసేవ చేయవలసిన వయస్సు కనీస కాలపరిమితి 18 నెలలనుంచి 3 ఏళ్ళకు పెంచుతూకూడా మంత్రివర్గం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ యేట ఉత్తమ చిత్రం
శ్రీరంగం
AVM అందిస్తున్నది

సింథటిక్స్
గ్రైపెలిక్స్
బిడ్డల జ్వరానికు
జీవ్యామృతము
GRIPELIX Stockists
STANDARD DRUG & CHEMICALS Co.
131 NAINIAPPA NAICK st Madras

ఆయుర్వేదాచార్య
శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
సిద్ధమకరధ్వజ తులం 1-కు రు 60-0-0
పూర్ణచంద్రోదయం „ „ రు 30-0-0
పై ఔషధములకు బంగారు భాగము
విడిగా యివ్వబడును
క్యాటలాగు ఉచితము.
ఆంధ్ర రత్న ఆయుర్వేద నిలయము,
బ్రాడీపేట II సంటూరు.

ALL REAL LEVER WATCHES
AT LESS THAN HALF PRICE
ONLY FOR 2 WEEKS
LTD. 10 YEARS
No 1 Size 19 — 15 JEWELS CHROME CASE Rs 35/- ROLLED GOLD Rs 45/-
No 2 Size 19 — 15 JEWELS CHROME CASE Rs 40/- ROLLED GOLD Rs 50/-
No 3 Size 19 — 15 JEWELS CHROME CASE Rs 45/- ROLLED GOLD Rs 55/-
No 4 Size 19 — 15 JEWELS CHROME CASE Rs 46/- ROLLED GOLD Rs 56/-
MODEL PEN SUPPLIERS
POST BOX NO. 6772, CALCUTTA

బహిష్టు నిలకడగానే నిలిచి పోయినను దుష్టప్రవర్తిని తో చక్కబడుతుంది ఇది గవర్నమెంటు రిజిస్టరు చుట్టు ఒకరోజులో బహిష్టు తిరిగి మొదలుపెటును ఫీదు ఉ. 5 శక్తివంతమైనది రు 20 నేరుగా క్రాయండి నిరపాయ పైన వంశాన విగ్రహమునకు "వర్షము" శ్రేష్ఠమైనది శాశ్వతమికము రు. 3 శాశ్వతము రు 6 వి పి 14 అణాలు
Kaviraj R N CHAKRAVORTY
Calcutta 25 (A P)
పాకిస్తాన : అర్బి అండ్ కంపెనీ,
286 నేతాజీ సుభాష్‌రోడ్ మద్రాసు.

జమున
స్వచ్ఛమైన తులసి
పుండ్రు కోతగాయములు
కాలుల గజ్జ తుక్కుకాట్లు మొదలగు
సమస్త చర్మవ్యాధులకు
శ్రేష్ఠమైనది
అన్ని చోట్ల అమ్మబడును
తయారుచేయువారు
పి కె మేకలపాడు, గుంటూరు

పాలసుగంధి తైలం
సర్వ మేహములు మేహపొడలు మచ్చలు
మరుపులు దర్మవ్యాధులు, కుష్ఠు మూలార్థము
కీళ్లనొప్పులు మొదలగు అందించు
లో అద్భుతమైనది 3 దస్సీలు కాలుకు 2రూపాయలు
మూలి రు 2 0 0 పోస్టేజి ప్రత్యేకం
పి శి ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేదవనమూలం పెరిదేపి నెల్లూరు జిల్లా

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డ్)
గోపాలపురం, (వయా) తణుకు
కూర్పుగోదావరిజిల్లా

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈ పేరుగల విజయమంత్ర

పోతయిండ్ల కర్మాగారంలో కార్యాలస్యానికి కారణాలు

కామత్ ప్రశ్నలకు సమాధానాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10 ఢిల్లీ గృహనిర్మాణ కర్మాగార విషయమై శ్రీ హెచ్. వి. కామత్ పట్టుదలవల్ల ఒక అరగంటసేపు పార్లమెంటులో చర్చజరిగింది

ఈ చర్చలో కామత్ మూడుప్రశ్నలు వేసి, వాటికి ప్రత్యుత్తరం చెప్పవలసిందని ప్రభుత్వాన్ని కోరారు. ఆ ప్రశ్నలు (1) గృహనిర్మాణంలో ఆలస్యం ఎందుకు అవుతున్నదికి (2) ఇంతవరకు పైకప్పులు ఎట్లా వుండాలి అన్న విషయంలో ఎట్టినిర్ణయం నాని ఎందుకు జరగలేదు? (3) ప్రతిఒక్క గృహానికి ఖర్చు అనుకున్న దానికన్నా ఎంత ఎక్కువ అవుతున్నదికి

ఈప్రశ్నలకుఆరోగ్యమంత్రి తరవాత ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ జవాబులు చెప్పారు

ఢిల్లీ గృహనిర్మాణ కర్మాగారంలో గృహోత్పత్తి ఆలస్యం కావడానికి కారణం విదేశాలనుంచి రావలసిన సరుకులు, సామానులు వేళకు రాకపోవడ మని దేశముఖ్ అన్నారు బ్రిటన్‌లో ఓడలపనికర్యం, ఇండియాలో రవాణాపనికర్యం పరిగ్గా లేకపోవడం ఈ సరుకులు వేళకు చేరకపోవడానికి కారణమన్నారు అడికాక అవసరమైన కొన్ని ముడిసరుకులు లభ్యంకాక పోవడం, స్థానికంగా దేశంలో ఇచ్చిన ఆర్డర్లు కొన్ని వేళల పూర్తికాకపోవడం, అన్నింటికంటే ఎక్కువ నిపుణులు ఎక్కువమంది దొరక్కపోవడం గూడా ఈ ఆలస్యానికి కారణాలుగా ఆయన పేర్కొన్నాడు.

ఇళ్ళకప్పులను తయారుచేసే విషయంలో ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయనీ, వర్షాకాలంలో ఈ కప్పులు ఎలా వుంటాయి ఇప్పుడు పరీక్ష చేస్తున్నారనీ శ్రీ దేశముఖ్ తెలియజేశారు ప్రస్తుతం తాత్కాలికంగా అల్యూమినంతో కప్పులో నే గృహనిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు

గృహనిర్మాణానికి అయ్యే ఖర్చుల విషయమై ప్రస్తావిస్తూ మొదట వేసిన అంచనాకన్నా ఎక్కువ అయ్యేటట్లు కన్పించినా విదేశాలనుంచి తెప్పిస్తున్న సరుకులకు బదులు దేశవాళీ సరుకులను ఉపయోగిస్తే, మొదటి అంచనా దగ్గరికి తేలుతుందని అన్నారు ఫ్యాక్టరీలో గృహనిర్మాణం ప్రారంభమైన తర్వాత యీవిషయం తేలుతుందన్నారు ఈనూతన అంచనా ప్రకారం తయారైన ఇళ్ళనుకూడా అదే మోస్తరుగా కట్టితే మామూలు ఇళ్ళకన్నా 20% తక్కువకు అమ్మవచ్చునని ఫ్యాక్టరీ యజమానులు భావిస్తున్నారని గూడా ఆయన చెల్లడిచేశారు

ఏది ఎట్లావున్నా ఈవిషయాన్నంతటిని గూర్చి విచారణ, పరిశీలన జరగవలసిన అవసరంవున్నదని ఆర్థికమంత్రి అంగీకరించారు కాని దానికి ఇంకా కొంతకాలం అగాలన్నారు

బంధువులకు అప్పజెప్పిన అపహృతస్త్రీల సంఖ్య

శ్రీమతి మృదులాసారాబాయి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10 అపహృత స్త్రీలను చెరనుండి విడిపించుటకు కేంద్రప్రభుత్వం వారు చివరిసంధి పాకిస్థానులో జూన్ ఆఖరు వరకు 6,670 మంది స్త్రీలను విడిపించి వారి బంధువులకు చేర్చారని మిస్ మృదులాసారాభాయ్ రోటరీక్లబ్బులో ఉపన్యసించుచు చెప్పెను జూన్ 30 తేదీవరకు భారతదేశములో చెరనుండి విడిపించి, పాకిస్థానులో వారి బంధువులకు చేర్చబడిన స్త్రీలసంఖ్య 18,808 అని ఆమె చెప్పెను.

తమ స్థానములనుండి ఉద్ధరింపబడి, అపాధలుగానున్న స్త్రీలూ, పిల్లల పునరుద్ధరణము విషయమై ఆమె ప్రస్తావించుచు వారిని శీఘ్రలయ ఆర్థికముగానూ మాత్రమేగాక నైతికముగా గూడ పునరుద్ధరించవలెనని, వారి మనస్తత్వములు మారు పరిస్థితులు కల్పించవలెనని ఆమె చెప్పెను అపాధల పునరుద్ధరణ విషయమై క్లబ్బువారు శ్రద్ధవహించవలెనని పూర్వాచారపరాయణులు అపాధలనుపించుకొన నిష్టపడకుండుటవల్ల యిబ్బందులు కలుగుచున్నవని ఆమె చెప్పెను

క్లబ్బువారు యిద్దరుఅపాధలనుపెంచుకొనవలెనని ఒక సభ్యుడు సూచన గావించినట్లు క్లబ్బు అధ్యక్షుడు శ్రీకృష్ణప్రసాద్ ప్రకటించుచు ఈ సూచనను పభవారు శ్రద్ధగా విచారించెదరనిని స్త్రీలూ, పిల్లల సహాయార్థము రూ 116 8-0 సభలో వసూలయ్యెను

జనపనార మిల్లులకు కేంద్ర ప్రభుత్వాదేశం

కలకత్తా, ఆగస్టు 10 భారత ప్రభుత్వం కలకత్తా జనపనార మిల్లులకు 11 కోట్లకు జాలపట్టాకు ఆర్డరు ఇచ్చిందని వర్తక వర్గాలవారు అనుకొంటున్నారు దీన్ని మిల్లులవారు ఆగస్టు, డిసెంబరు నెలలమధ్య పూర్తి చేసి ఇవ్వవలసి వుంటుందనిగూడా తెలుస్తున్నది

ఇందులో చాలా భాగం ఆర్జెంటీనాకు ప్రభుత్వం ఎగుమతి చేస్తుందని "కేపిటల్" అనే పత్రిక వ్రాస్తున్నది తక్కింది బ్రిటన్‌కు, ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుందని గూడా ఈ పత్రిక వెల్లడి చేస్తున్నది

మండలి కార్యక్రమానికి రష్యా కల్పిస్తున్న ఆటంకాలు

జాకోబ్ మాలిక్ కు బ్రిటిష్ అమెరికన్ ప్రతినిధుల హెచ్చరిక - సమావేశం తిరిగి వాయిదా

లేక్‌సక్సెస్, ఆగస్టు 10 ఉత్తరకొరియా ప్రతినిధిని చర్చలలో పాల్గొనేందుకు ఆహ్వానించాలా, వద్దా అన్న విషయమై నుల్లో ఈ వేళకూడా ఏ నిర్ణయమూ చేయకుండానే, భద్రతామండలి సమావేశం రేపటికి వాయిదా వేయబడింది

నియమ నిబంధనల విషయంలో లేని పోని తంపులు తెచ్చిపెట్టి వృథాగా కాలహరణం చేయటం కూడదనీ, ఈఆటంకం అట్టే కాలం సాగనివ్వమనీ మండలిసభ్యులు సమావేశంలో ఇష్టాగోష్ఠి సమావేశంలో రష్యా ప్రతినిధి డాక్టర్ జాకోబ్ మాలిక్‌కు హెచ్చరిక చేశారు

భద్రతామండలి అధ్యక్షుడుగా తనపాత్రను మాలిక్ శుష్కకుంగా నిర్వర్తించటంలేదనీ, ఆయన అవలంబిస్తున్న వైఖరి చెడుకేగానీ మంచికికాదనీ బ్రిటిషుప్రతినిధి సర్ గ్లాడ్విన్ జెబ్, ఇంకా ఇతరదేశాల ప్రతినిధులూ ఆయనకు చెప్పియున్నారు

"కాని మాలిక్ ఈ మన్మాత్రమైనా చలించకపోగా తన ప్రవర్తనను పైపెచ్చు సమర్థించుకోటం మొదలుపెట్టాడు.

సమితి ప్రణాళికకూ భద్రతామండలి వ్యవహార నిబంధనలకూ తన ప్రవర్తన ఎంతమాత్రం విరుద్ధంగా లేదని మాలిక్ వాదించాడు.

భద్రతామండలి అధికారిక సమావేశం గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది

మండలి అధ్యక్షుడు మాలిక్ సమావేశాన్ని ప్రారంభిస్తూ, యెవ్వరి వైఖరినీ పక్షులలో ఎత్తయాలూడా మార్చుకోలేదనీ యింతకు ముందు జరిపిన విధంగా అడపాదడపా ఇష్టాగోష్ఠి సమావేశాలు జరుపుతూ ఉండాలనీ పక్షులు తమలో తాము విశ్వాసం ఉంచుకున్నారనీ ప్రకటించాడు కొరియా తిపబ్లిక్ (దక్షిణ కొరియా) ప్రతినిధిని ఆహ్వానించటమ్ విషయమై మాలిక్ తనపట్ల తోచిన విధంగా ఏదో ఒకటే తక్కువమే రూలింగు ఇచ్చెయ్యాలని చైనా జాతీయ ప్రతినిధి డాక్టర్ టి. ఎఫ్. వ్యాంగ్ పట్టుపట్టాడు.

"కమ్యూనిస్టు సామ్రాజ్యవాదం"పై దాడి చేస్తూ అమెరికన్ ప్రతినిధి జాకబ్ ఆస్టిన్ మండలి బహిరంగ సమావేశంలో ఇలా తీక్ష్ణంగా ఉపన్యాసం చేశాడు:

కమ్యూనిస్టు సామ్రాజ్యవాదుల చేతులో కీలుబొమ్మగా వున్న ఉత్తర కొరియన్ ప్రభుత్వం కొరియా ప్రజలకు ప్రాతినిధ్యం వహించగలదా అని ప్రశ్నిస్తున్నాను తమప్రాబల్యంకిందికి వచ్చిన దేశాల్లో జాతీయతనూ దేశభక్తినీ, స్వాతంత్ర్యాన్నీ దుంపనాశనంచేసి ఈ కమ్యూనిస్టు సామ్రాజ్యవాదులు కీలుబొమ్మ ప్రభుత్వాలను ఎలా స్థాపిస్తున్నదీ కళ్ళారాచూస్తున్న మనం ఉత్తర కొరియా ప్రభుత్వ ప్రతినిధులను ప్రజా ప్రతినిధులంటే ఎలా నమ్మగలం? వళ్ళను ప్రజా ప్రతినిధులని అనటం తుష్ట పరిహాసం తప్ప ఇంకోటి కాదు

ఈ ప్రాణంలేని బడబేసులను యంత్రచాలిత ప్రతిమలను పలేవ ప్రజాప్రతినిధులని నమ్మటం సాధ్యంకాదు ఉత్తర కొరియాను కమ్మిన చీకటి తెరలలోంచి అదేశప్రభుత్వం చేసే పొరచూడడానికి ఐక్యరాజ్య సమితి ఇంతకుముందొకసారి ప్రయత్నించింది కాని ఎంత కళ్లుచిల్లుకొని చూద్దామని ప్రయత్నించినా అంతులోని చీకటేతప్ప అక్కడ మరేమీ కనుపించకపోయింది

ఎక్కణ్ణుంచో పర్వతాలమీదుగా ఎడారులమీదుగా అంతులేని పచ్చికబయళ్ళమీదుగా వస్తున్న దూరస్వరాల ప్రతిధ్వనులు మాత్రమే మాచెవులకు సోకినై

జీవన్మృతుల ఈ పైశాచిక స్వరాన్ని ప్రజల సజీవస్వరంగా గుర్తించమనటం హాస్యాస్పదం కొరియాను దురాక్రమణదారు తీరిగ్గా మార్చివేసి చిత్రవధ చేయటానికి పూనుకొంటే ఇవ్వమని రష్యా ప్రతినిధి మాలిక్ అడుగుతున్నాడు, ఇందుకు మేము అంగీకరిస్తామనకోటం వెర్రితనం

నిరపరాధుణ్ణి పాలకం పాతమార్చిన తర్వాత ఎటువంటి శాంతి ఏర్పడుతుందో అటువంటి శాంతికోసం దారి తీసేవిగా ఉన్నాయి రష్యా చేస్తున్న ప్రతిపాదనలు ప్రపంచంలో శాంతి భద్రతలు సుస్థిరంగా నిలవాలంటే, భద్రతామండలి ఉత్తర్వులపట్ల తిరస్కారభావాన్ని ఎంతమాత్రం సహించదానికి వీల్లేదు"

అమెరికా అమానుషమైన విమానదాడులు జరుగుతున్నదని చెబుతూ ఉత్తరకొరియా చేసిన ఆరోపణ గురించి ఇక చర్చ ప్రారంభిద్దామని మాలిక్ సూచించాడు ముందు దక్షిణకొరియా ప్రతినిధిని ఆహ్వానించటం విషయమై తూలింగు ఇవ్వమనిచెప్పి సర్ గ్లాడ్విన్ జెబ్ ఆస్టిన్ మాలిక్‌ను ఒత్తిడి చేశాడు ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ విషయమై నిక్కచ్చిగా తూలింగు ఇవ్వటం అసంభవమని మాలిక్ మొండికేశాడు.

ఆస్టిన్ ఉపన్యాసం ఆదినుంచి తుదివరకు శుద్ధ అబద్ధాలతోనే నిరాధారమైన నేరారోపణలతోనే నిండిఉందనీ, అంతర్జాతీయ న్యాయశాస్త్రాన్ని బట్టి అమెరికా దేశం దురాక్రమణదారని రుజు చేయవచ్చుననీ అన్నాడు

రష్యా ఉత్తర కొరియన్లకు ఆయుధాలు సప్లై చేస్తున్నదన్న ఆరోపణ ఎంతమాత్రం సరికాదని మాలిక్ తోసివేశాడు

నిజానికి దక్షిణకొరియా ప్రతినిధిని ఆహ్వానించటం ఒక్కటే ఇప్పుడు మండలి చేయవలసినపని కాబట్టి ఈ విషయాన్ని తప్పక తేల్చమని ఆస్టిన్ రెట్టించాడు మాలిక్ దానికి అధిక్షేపణ చెబుతూ మూడులో లే, మండలి తీరపునా మండలి అధ్యక్షుని తీరపునా కూడా ఆస్టిన్ బలవంతంగా వకాలతు పుచ్చుకొనేట్టుగా ఉన్నాడనీ, అటువంటి తూలింగు కూడ ఇవ్వదలచలేదనీ అన్నాడు

అమెరికా ప్రతినిధికి ఇష్టమైనా కాకపోయినా ఈ విషయమై నేనిప్పుడు తూలింగు ఇచ్చేదిలేదు అని మాలిక్ ముక్తాయించాడు

మకాసార్‌లో డచ్చి డెస్ట్రాయర్

సుకర్నో కోరికకు డచ్చి తిరస్కరణ

హేగ్, ఆగస్టు 10: మాజీ డచ్చి ఇండోనీషియన్ సైనికులకూ, గెరిల్లాలకూ ఇటీవల సంఘర్షణలు జరిగిన మకాసార్ నుంచి డచ్చి డెస్ట్రాయర్ 'కాట్రాసేర్'ను ఉపసంహరించమని డాక్టర్ సుకర్నో చేసిన విజ్ఞప్తిని డచ్చి ప్రభుత్వం నేడు నిరాకరించింది మకాసార్ పెలిటెస్ ద్వీపంమీద ఉన్నది

ఈ తరుపు డచ్చివారు తమ డెస్ట్రాయర్‌ను పంపటం హేగ్ ఒప్పందానికి విరుద్ధమని డాక్టర్ సుకర్నో ఆరోపించాడు

దీనికి డచ్చిప్రభుత్వం నేడు సమాధానమిస్తూ "పరిస్థితులు అనుకూలించనప్పుడు ఉపసంహరణ జరుగుతుంది: గెరిల్లాలు జరిపిన దాడిలోనూ హేగ్ ఒప్పందానికి విరుద్ధమే" అని రెట్టించినది.

అమెరికా అధ్యక్షుడికి విశేషాధికారాలు

వాషింగ్టన్, ఆగస్టు 10 అవసరమయిన పెంటనే కమ్యూనిస్టు ప్రభావ నిట్టటానికి నిబంధనస్తులకు ధరలకు, వేతనాలకు గరిష్ఠ పరిమితులను నిర్ణయించటానికి ప్రెసిడెంట్ ట్రూమన్‌కు అధికారాలనిస్తూ ప్రజాప్రతినిధుల సభ శీఘ్ర బిల్లును ఆమోదించింది

ధరల కంట్రోలుకు ప్రస్తుతం ఉన్న ఫెడరల్ ప్రభుత్వ సంస్థలు చాలునని ట్రూమన్ ఈ వేళ పత్రికావిలేఖరుల గోష్ఠిలో చెప్పాడు.

వాణిజ్య సంస్థల పన్నులను పదాదాకి లక్షన్నర కోట్ల డాలర్లు పెంచటానికి ట్రూమన్ ప్రతిపాదించినబిలుకుపట్లకు సెనేట్ ఆర్థిక సంఘం తన వేళ ఏళ్ళగీరడంగా ఆమోదించింది ఈబిల్లు ఆదాయపు పన్నుగరిష్ఠ రేటును 88% నుంచి 45% కి పెంచినది

వ్యక్తిగత ఆదాయపు పన్నులను 8 లక్షల కోట్ల డాలర్లు పెంచటానికై ట్రూమన్ ప్రతిపాదించిన మరొకబిల్లునుకూడా ఈ సంఘం తేలు ఆమోదిస్తుందని తెలుస్తున్నది

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటు ఎన్నికలు

వివిధ నియోజక వర్గాలకు స్వీకరింపబడిన నామినేషన్లు

వాలేరు, ఆగస్టు 9 ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటుకు జరుగనున్న ఎన్నికల సందర్భంలో ఈ క్రింది వారి నామినేషన్లు స్వీకరింపబడినవి -

హెడ్మాస్టర్ల నియోజక వర్గం (రెండు స్థానాలు) పి వి నరసింహారావు (నెల్లూరు కాలేజి హైస్కూలు), ఎస్ నరసింహారావు (అవనిగడ్డ బోర్డు హైస్కూలు), ఎస్ ఎస్. ప్రసాదరావు (నిడుబ్రోలు బోర్డు హైస్కూలు), కె రామకోటిశాస్త్రి (రాజమండ్రి బి టి హైస్కూలు) వై. రామయోగి (నగరి బోర్డు హైస్కూలు) పి రవివర్మ (ఒంగోలు ఎ బి ఎస్ హైస్కూలు) సీ సుబ్బారావు (మదనపల్లి బియోపీకల్ హైస్కూలు, గార్లు

తెలుగుభాషా నియోజక వర్గం ఆర్ట్సు సైన్సు కాలేజీలు (ఒక స్థానం) విశ్వనాథ ఎ శాగగోపాలరావు (ఏలూరు సి ఆర్ ఆర్ కాలేజి) ఆర్ వెంకటరావు (కాకినాడ పి ఆర్ కాలేజి) డి వెంకటావధాని (విశాఖపట్నం ఎ. వి. ఎన్ కాలేజి, గార్లు,

తెలుగుభాషా నియోజకవర్గం ఓరియంటల్ కాలేజీలు (2వ స్థానం) — ఉభయ భాషా ప్రవీణ కె వి ఎస్ అప్పారావు (కొవ్వూరు ఎస్ వి కె వి. సంస్కృతకాలేజి) విద్వాన్ వై. మల్లికార్జునరావు (ఆంధ్ర మహిళా సంస్కృతకళాశాల, రాజమండ్రి గార్లు

ఉర్దూభాషా నియోజకవర్గం (ఒకస్థానం) జనాబ్ మహమ్మద్ అహమద్ మొహియుద్దీన్ అన్సారి(రాజమండ్రి ఆర్ట్సు కాలేజి) పయ్యద్ హుసయిన్ (కాకినాడ పి ఆర్ కాలేజి) పయ్యద్ నూరుల్లాహుస్సేన్ (నెల్లూరు వి ఆర్ కాలేజి) గార్లు.

ఒరియాభాషానియోజకవర్గం (ఒకస్థానం) —ఉభయభాషాప్రవీణ దండపాణి మిశ్రా (విశాఖజిల్లా పోంపేట బోర్డు హైస్కూలు) ఉభయభాషాప్రవీణ దశరథక్షత్రపతి (పార్వతీపురం బోర్డు హైస్కూలు) గార్లు.

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు నియోజకవర్గం (రెండు స్థానాలు)—జి వెంకటరెడ్డి (కమలాపురం అనంతపూర్) పి వీరభద్రస్వామి ఎమ్ ఎల్ సి (విజయవనరం)గారు

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ నియోజకవర్గం (8 స్థానాలు)—కె బ్రహ్మానందరెడ్డి ఎమ్ ఎల్ ఎ (నర్సరావుపేట), కె మణ్యం ఎమ్. ఎల్ ఎ (వంకటగిరికంపాలెం నెలూరు), బిక్తి వెంకటసుబ్బయ్య ఎమ్ ఎల్ ఎ (కందాళ్ల) గార్లు

ధూళిపాళ్ళల నియోజకవర్గం (రెండుస్థానాలు)-కుమూరకాయి అప్పారావు బుర్రూర్ (అమ్మపాలెం జమీందారు-కాళహస్తి) జబ్బరులో అక్రమ బి. లి సర్వారాయుడు (కపిలేశ్వరపురం జమీందారు-మద్రాసు) గార్లు

పాముకాటువల్ల మరణం

శ్రీకాకుళం, అగస్టు 8: తులగాం పాపు కారు ప్రకాశం పాముకాటువల్ల మరణించారు

బిశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంఘానికి పెద్ద పంచాయతీలోన్ను ప్రెసిడెంటు జి నీలకంఠంగారిని పెద్దలిశాలుగా ప్రతినిధిగా ఎన్నుకొన్నారు. (స్వ వి)

మంత్రుల వేతనాల చట్ట సవరణ

పటేల్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 1947 చం॥ పు మంత్రుల వేతనాల చట్టాన్ని సవరించటానికి సర్దార్ పటేల్ ప్రతిపాదించిన బిల్లును పార్లమెంటు ఈ వేళ ఆమోదించింది.

అసలు చట్టం కేంద్ర కేబినెట్ మంత్రుల జీతాలు అలవెన్సులు మొదలైన విషయాలపై నిర్ణయించింది కాని ఇటీవల స్టేట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులుకూడా నియమించబడటంవల్ల చట్టాన్ని దానికి అనుగుణంగా సవరించాలని సర్దార్ పటేల్ నివరించాడు స్టేట్ డిప్యూటీ మంత్రుల వేతనాలవిషయమై రిపబ్లిక్ అగ్యకుడు జూన్ 29 తే ఒక ఆర్డినెన్సును జారీచేశాడనీ దానికి చట్టరూపాన్ని ఇవ్వటమే బిల్లు ఉద్దేశ్యమనీ ఆయన వల్లడించాడు

విదేశాలనుంచి బియ్యం దిగుమతి

అవసరమని మద్రాస్ పెద్దల ఉద్ఘాటన

కేంద్రప్రభుత్వ ఆహారసలహాదారుతో సంభాషణ

చెన్నపట్నం ఆగస్టు 11 శాసనసభ సభ్యులు పి పరమేశ్, అబ్దుల్ హమీద్ ఖాన్, రాజాసూర్యయ్యచెట్టియార్ ఎం జి నటేశచెట్టియార్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, మా ఆలం ప్రభృతులు సుమారు 13 మంది నేడుశాసనసభ ప్రభుత్వ ఆహార సలహాదారు సి పి కరుణాకరమీనన్‌ను కలుసుకొన్నారు ఈరాష్ట్రంలోబియ్యంకొరువుదారాలా తీవ్రంగా వున్నదనీ, ప్రజలు నానాఅవస్థలూ పడుతున్నారనీ, కాయిలాండ్, మలయా, బర్మా మొదలైనదేశాలనుంచి ప్రభుత్వం దిగుమతి చేయడం చాలా అవసరమనీ వారు ఆయనకు తెలియజేశారు

ప్రభుత్వం ఆహారపరిస్థితిపై చేసిన ప్రకటన వాస్తవస్థితిని వల్లడించడం లేదన్నారు భారతప్రభుత్వం ఏమిచేసేందో తమకుప్రస్తుతానికి లేదనీ, తాము ప్రభుత్వానికి ఈ దిశవు సూచనలు చేయదలచామనీ అన్నారు ఇతర రాష్ట్రాలలో వెంటనే బియ్యం అధికంగా సేకరించి రాష్ట్రానికిపంపాలి ఈ రాష్ట్రంలోని మునిసిపల్ ప్రాంతాలన్నిటా రేషనింగు ఏర్పాటు చేయాలి ఇన్‌ఫార్మల్ రేషనింగు రద్దుచేయాలి ప్రతివానికీ 12 ఔన్సుల బియ్యం రేషను ముట్టేటట్లు చేయాలి ముఖ్యంగా యీ రాష్ట్రి గ్రామసీమలలో ప్రజలు బియ్యం తప్ప మరేమీ వాడరు వారికి అదే ప్రధానాహారం ఇందుకు భారత ప్రభుత్వం సత్వరమే తగు శ్రద్ధతీసుకొని సరఫరాలు పంపాలి అన్నారు

మినిస్టర్ అంతా విని తూలాన్ని పరిస్థితులు తాము స్వయంగాకూడా మాకారనీ, ఈవిషయమై ప్రభుత్వానికి తెలియచేస్తారనీఅన్నారు

కులనిష్పత్తి ఉత్తరువు

రత్నస్వామిగారి సూచన

మదరాసు, ఆగస్టు 11 సెంటుమెరీసు హాలులో పెక్కుమంది విద్యార్థులలోకూడా బహిరంగ సభకు నిన్న సాయంకాలం ఎం రత్నస్వామిగారు అధ్యక్షత వహించి, కుల నిష్పత్తి ఉత్తరువును సమర్థించుచు, అన్ని సంఘాలకు న్యాయంచేయాలంటే అది ఉద్దేశింప బడినదనియు, మదరాసు హైకోరు ఉత్తరవుపై సుప్రీము కోర్టుకు అపీలుచేసి వారు మనిరాకరించినచో రాజ్యాంగ చట్టమును మార్పించుటకు ప్రయత్నింప వలెననియు సూచించిరి

ఎ బాలసుబ్రమణ్యము దల్యాదు, కృష్ణస్వామిగార్లు సభలో ఉపన్యసించిరి

నాయకరు ప్రకటన

కమ్యూనలు జి ఒ సమర్థించుచు దాన్ని తీసివేయరాదని ప్రభుత్వానికి విన్నవించుటకు ఆగస్టు 14 వ తేదీన విద్యార్థులందరు బడులకు పోవుటమాని దుకాణాలన్నీ మూసివేయాలని ప్రకటించిరి

రాజకీయబాధితులకు భూములు

మద్రాసు, ఆగస్టు 9 మద్రాసు ప్రభుత్వ రెవిన్యూశాఖామంత్రి శ్రీ హెచ్ సీతారామరెడ్డి గారివద్దకు, విశాఖజిల్లా హరిజన జాయకులైన క్రియాయులు కోతమ్మయ్య జాయుడు ఏ ఏ ఆర్ మూర్తిగార్లు సెక్రటేరియట్‌లో నేడిచ్చిన రాయబారంవల్లే విశాఖజిల్లా హరిజన రాజకీయబాధితుల యిక్కట్లను గురించి సమగ్రంగా వివరించి సమర్పించిన విజ్ఞప్తిపత్రమును సమర్పించారు

ఇతర జిల్లాలలోగల బాధితులకు భూములు మంజూరు కార్యక్రమం చురుకుగాసాగుచూ భూములివ్వడం జరుగుచున్నదనీ యింతవరకు విశాఖజిల్లాలోగల రాజకీయ బాధితులకు భూములిచ్చుట జరుగలేదని జిల్లాకలెక్టరు గూడాఅందుకు తగిన శ్రద్ధతీసుకొనుట లేదని బాధితులలో ఏకొద్దిమందికో అద్భుతచ్చట భూములు చూపబడినవనాటికిఆశేక అధ్యంతరములు అవాంతరములు కైటికైతులనుండి కలుగుచున్నవని సత్వరచర్యకై కలెక్టరును ఆశ్రయించి, బాధితులకు భూములిచ్చు కార్యక్రమం ముగింపు చేయాలని వారుకోరిరి

ఇండియాలో జంతువుల స్థితిగతులు

పరిశీలనకు లండన్‌నుంచి ఒక సంఘం వచ్చేసూచన

హిందూపురం, ఆగస్టు 9 లండనులోని భారతీయ జంతు రక్షణ సంఘము కొంత మంది భ్యులను ఇండియాలో పర్యటనకు పంపెదరని తెలిసింది వీరు ఇక్కడి జంతువుల స్థితిగతులను గ్రహించి, వాటి క్షేమము నకై ప్రణాళిక కొరకానివి తియాదుచేశారట. ఆ ప్రతినిధి వర్గము డాక్టర్ యం డి కాశాతు వాయకత్వమున సెప్టెంబరు, నెలఖరులో వస్తుందనీ డాక్టర్ పి డి కపూర్ గారు కార్యదర్శిగా వ్యవహరిస్తారనీ తెలిసింది ఈ విషయాన్ని బల్లడిస్తూ డి కృష్ణయ్యగారు ప్రతినిధి వర్గంలోని వారందరు కాశాహారులేనని వారిని దేశంలోని వివిధ ప్రజా సంస్థల వారు సంప్రదించి వారితో జంతు క్షేమ వ్యవహారములపై సంభాషణలు జరుప వలెననీ, ప్రతిచోటా వారి కాళ్ళనించి బహిరంగ సభలు జరుప వలెననీ కోరుచున్నారు (స్వ వి)

హరిజనులకు సమష్టిసహకారవ్యవసాయ ప్రణాళిక

ప్రొద్దుటూరు, ఆగస్టు 10, ఈతాలుకా చియ్యగ్రామ మనకుచెందిన సుమారు 75 కుటుంబముల హరిజనులు, ఆగ్రామమునకు ఒక టిన్నర మైళ్ల దూరములోనున్న సుమారు 145 ఎకరములభూమిని తమకుప్రత్యేకించ వలసిందనీ, ఆభూమినినమష్టి సహకార పద్ధతులపై వ్యవసాయం చేయగిం చెదమనీ కడపజిల్లాకలెక్టరు గారికి దరఖాస్తు పెట్టుకున్నారు.

ఇందిలిసాధక బాధకాలను పరిశీలించు నిమిత్తమై విన్నజిల్లాకలెక్టరు సూచనకారుడు వాయుడు, జిల్లావ్యవసాయ ఆఫీసరు, పెల్లా ఆఫీసరు, హరిజనవెల్ఫేరు ఆఫీసరు, స్పెషలు డెవలప్‌మెంటు ఆఫీసరు, సబ్ డివిజనల్ ఆఫీసరు, పీటిపారుదల పొర్యరుకులగ కేయువట్లు హామీఇచ్చారు. ప్రస్తుతం యీ భూమికి రసాయనిక ఎరువు వేసి కంటమ్రాతవ సర్తువకాదనీ, కుళుపులపెంట ఎక్కువవేస్తే భూమిసారవంత మైనదిగా అవుతుందనీ జిల్లా వ్యవసాయ శాఖాధికారి సలహా ఇచ్చారు సభ్యులు హేజరైనవారంతా యీప్రణాళికను త్వరలో అమలుజరపాలని తీర్మానించారు.

తిరుత్తని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి తెప్పఉత్సవం

తిరుత్తని,ఆగస్టు 9 శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి తెప్పఉత్సవాలు గత మూడు రోజులు బహు వైభవముగా జరిగినవి. అన్ని ప్రాంతాలనుండి సుమారు మూడు లక్షలమంది యాత్రికులు వచ్చినట్లు అంచనా వేశారు. నీటి కణువులో బాధపడు తుండెడి యీ ప్రదేశములలో యీ యుత్సవాలకు గాను పంచాయతిబోర్డు అధ్యక్షుడు డి. మునిరత్నం నాయుడు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు రామ చంద్రయ్య గారలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైళ్ళ మూలమునను లారీల ద్వారాను విరివిగా మంచినీటిని తెప్పించి యాత్రికులకు సరఫరాచేశారు దేవాలయాధికారులు పోలీసు ఆరోగ్య శా

ఆంధ్రాభిమానం జాతీయతకు అడ్డు తగులరాదు

విద్యార్థులకు శ్రీరామమూర్తిగారి ఉద్బోధ

మదరాసు, ఆగస్టు 11

ఆంధ్రాభిమానం జాతీయతకు అడ్డు తగులరాదని, మనము దేశీయులకు ప్రతికార్యమునందును తోడ్పడుచూ మనకు స్వాభావికమై పెంపుగాంచిన గుణగణములను హైందవ జాతీయ విజ్ఞానమునకు ఉపహారమొనర్పవలెనని శ్రీ శొంఠి రామమూర్తిగారు మదరాసు రాజధాని కళాశాల ఆంధ్ర విద్యార్థిసంఘ ప్రారంభోత్సవమును నిన్న సాయంత్రం జరుపుతూ విద్యార్థులకు హితవొసగిరి

కాలేజి తెలుగుపండితులు శ్రీ బి లక్ష్మీనారాయణరావుగారు సభా అధ్యక్షత వహిస్తూ శొంఠి రామమూర్తిగారిని సభికులకు పరిచయమొనరించిరి.

శ్రీ రామమూర్తిగారు ఆంధ్ర విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము జరుపుతూ యీ తీరుగా ప్రసంగించిరి

ప్రారంభోపన్యాసము

పలుబది సంవత్సరముల క్రిందటనే నీ కళాశాలలో తెలుగు విద్యార్థిగా నుంటిని. అప్పటికి ఆంధ్ర విద్యార్థుల సంఖ్య చాలా స్వల్పము. ఈ విద్యార్థులకు శ్రీ వాలిశిశోలను సుబ్బరావుగారు అధ్యాపకులుగా ఉండిరి మేము అప్పుడు చదివిన భారత భాగవతి రామాయణాది ఉద్గ్రంథములకు మే ము తయారవుచున్న వృత్తిజీవనమునకు ఉపయోగకారిగా నుండలేదు. అధునిక కాలమున మన భారతదేశములో హైందవ జీవితవిర్మాణమున ఆగ్రంథపరిజ్ఞానమునకు తావొసంగలేదు అయినప్పటికి ఆంధ్రుల సమాజవృత్తి వారిని తమ మాతృభాషను ప్రేమించునట్లు చేసెను దేశభాష పరిగణింపబడి పోటీగానున్న ఆంగ్లభాషగా కన్న ఆంధ్రభాష పాంథుక రాజకీయ జీవితమందు ఎక్కువగా వ్యాప్తి పొందునని పెడియాశ దృఢముగా ఉండెడిది ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణవాంఛ ఆంధ్రులలో ఎక్కువగా నాటుకొనియున్నది భారతదేశము పరరాజ్య పాలనమందుండుట చేత దేశగౌరవము చాలావరకు అడుగంటెను కాని ఆంగ్లేయులు మత పాంథుక వాఙ్మయ విషయములలో ఎంత మాత్రము శౌర్యము కలిగించుకొనలేదు. బహుశా యీ కారణము చేతనే పెక్కు భాగములందు ముఖ్యముగా ఆంధ్రదేశమందు భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణవాంఛ యెక్కువగా ఆదరింపబడినది

భారతదేశ రాజకీయ పరిస్థితులు 1947 సం॥ ఆగస్టు 15 తారీఖున మారినవి. ఆంగ్లేయ పాలన ముగిసి జాతీయ ప్రభుత్వ మేర్పడినది ఆంధ్రులు స్వాతంత్ర్య సమరసమయమున పెక్కువగాకీరిపప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణవాంఛ స్వాతంత్ర్యసంతరర్ష నెరవేరలేదు హిందూదేశము స్వాతంత్ర్యం పొందిన పిమ్మట భాషాప్రయుక్త రాష్ట్ర సమస్యయే క్రమముగా అడుగంటి పోయెను స్వాతంత్ర్య సమరములో ఎక్కువ ప్రాముఖ్యమును వహించిన ఆంధ్రులను దృష్టనిల్పితులైన ఇతర భారతదేశ ప్రజలు మందంజనకయుండిరి. అర్థికాభివృద్ధికి తోడ్పడు గోదావరి కృష్ణా కడుల నీటి పారుదలను గూర్చిన ప్రయత్నములు నిష్ఫలమైనవి. మాచ్‌ఖండ్ తుంగభద్రప్రాజెక్టులు దేశ స్వాతంత్ర్యమునకుపూర్వము ప్రారంభింపబడుట చేత తిక్కటవారివలె గాక జరుగుచున్నవి. కానవధికారము స్వతంత్ర భారతదేశమున ఆంధ్రదేశములో దొక్కువగానాయున్నది సాంఘీకముగా పుల జ్వేషములు ప్రబలినవి ఆంధ్రదేశమందలి పరిస్థితులు సర్వవిధముల తారుమారైపోయినవి కార్యదీక్షతిపుకు భావోద్రేకతిపుకు అనేక శతాబ్దములనుండి చరిత్రలో పేరుగాంచిన ఆంధ్రులు స్వాతంత్ర్యము లభించిన పిమ్మట వెనుకబడి యుండుటకు కారణములు ఆలోచింపవలసియున్నది. ఇట్టి విపరీత పరిస్థితులకును భంగపాటునకును నేను కారణము సూచించెదను ఆంధ్ర త్వము హైందవజాతీయతకు బీజమా ఫలమా? హైందవ జీవితము సర్వవిధములా విదేశీయులకు లోబడియున్నప్పుడు గౌరవము భావోద్రేకము పెంపొందలేదు నిరుత్సాహపరులమై వేరు మార్గములేక జీవితి భాగము లయిన సంఘమత వాఙ్మయములను ఆశ్రయించితిమి. ప్రస్తుతము హిందూదేశము స్వాతంత్ర్యము పొందినదనగానున మన ఆశయములు భావములు గౌరవము మున్నగునవి మనము నిలనించు ప్రత్యేక భాగములు మీదనా లేక యావద్భారతము మీదనా చూపవలయును? అను అంశము విచారించుటకు తగిన సమయమిదే - మన జీవితపునాది యావద్భారత భూగోళ చరిత్రము లందు ప్రతిష్ఠింపబడియున్నను, మన జీవిత ప్రవాహము హైందవ తత్వశాస్త్రము వాఙ్మయమునందుగల ప్రాచీన భావపరంపరలకు కట్టుబడి యున్నను మనము ఆంధ్రత్వమునకుగాక హైందవత్వమునకు ప్రాధాన్య మివ్వవలయును అప్పుడు ఇండియా యే జీవితమునకు బీజము. ఆంధ్రత్వమే ఫలము ఆంధ్రజాతీయతిమీద మన ముఖ్య లక్ష్యము నుంచి తన్మూలమున హైందవత్వమునకు తోడ్పడ వలంటులో వ్యతిరేకదృష్టితో చూచుచుండుటచేత మన దృక్పథము మారినది. ఇది టెలెస్కోపును తప్పు పక్కగా చూచుట వంటిది. ఇట్లు చేయుటవల్ల మనము చూడవలసిన దృష్టితో చూడడములేగుం. ఆంధ్రులు నివసించుదేశమునకుగాని వారి చరిత్రకుగాని మనోభావమునకుగాని విరుద్ధమైన యెల్లలు లేవు. ఫలమునకు వృక్షముయెక్కడ ఆంధ్రజీవనమునకు హైందవ జీవితము అక్కడ. ప్రాచీన త్వమునకును రాజకీయ చేతలలో అవసర కలహమునకును వారిలో పెక్కుమంది కాలయేర్పడుటకును యీతిప్పు మూర్గమున చూచుటయే కారణము మనము హైందవత్వమే ప్రధానముగా పెంచుకొని ఆంధ్రత్వమును రెండవదిగా పెంచిన ప్రస్తుతమా ఆంధ్రులలో వ్యక్తిగతిమైన స్వార్థపరత్వము వివిధ ముఖాలలో చేర్పడిన ద్వేషభావములను పన్నగిలును

మనము సరియైన దృక్పథమున చూచినట్లయిన, ఆంధ్రత్వము వ్యక్తిత్వము ప్రదర్శించుటకు ఉపయోగపడు విజ్ఞానమునకు సంబంధించి యుండునుకాని తక్కిన హైందవ తత్వము వలె పరిపాలనా సంబంధించి యుపయోగపడు రాజకీయ, ఆర్థిక పరిపాలనా విషయములకు తోడ్పడ జాలదు వ్యక్తిత్వము యేర్పడుటకు దేశ పరిస్థితులు, దేశయుల గుణగణములు ప్రాధాన్యములలువను, వారి లోపలందు విభేదములు కూడ కొంతివరకు వ్యక్తిత్వమునకు తోడ్పడుచున్నవి. ఇద్దరు హైందవులలో విభేదములన్న సమాన గుణములే యెక్కువగానుండును ఆంధ్ర జాతీయతి ఆంధ్రుల గుణములలో యిమిడియున్నను, అది జాతీయపు అభివృద్ధికి అడ్డుతగుల కూడగును. ప్రస్తుతి రాజ్యాంగ పట్టమందు మన హైందవజాతీయతకు సంబంధించిన ముఖ్య హక్కులు ప్రచురింపబడినవి వ్యక్తిగతిమైన ఆంధ్రత్వమును మన హక్కుల కన్న విధులనే యెక్కువగా నిర్ణయించుచున్నది. గనక ఆంధ్రులనుమనము దేశమునకు సంబంధించిన ముఖ్య విషయములలో మన దృక్పథమును మార్చుకొని పునః లోపలనున్నవి ఆలోచనలనీ యున్నది. ఇక రాజకీయ, ఆర్థిక పరిపాలనా విషయముల లో వ్యక్తిగతముగా నాకు దేశమున కంతటికి పుపయోగ పడునట్లు చూడవలయును. వాఙ్మయము, సంగీతము చిత్రలేఖనము, శిల్పకళ మున్నగు విజ్ఞాన విషయములలో వ్యక్తిత్వము పెంపొందింపజేసు కొనవచ్చును శిల్పకళలపై పుణ్యములో ఆంధ్రులు అద్వితీయమైన ప్రతిభను పొందుటయే యిందుకు తార్కాణము నేను మీకు ముఖ్యముగా చేసెడు హితబోధ యెట్టిదన, ప్రస్తుత కల్లోలమునండియు, విరాళాభావమునండియు మిమ్ము చెందుటకుపరియైన దృక్పథమును పొందుటయే మన దేశీయులతో ప్రతికార్యమునందును తోడ్పడుచూ, మనకు స్వాభావికమై పెంపుగాంచిన గుణగణములను హైందవ జాతీయ విజ్ఞానమునకు ఉపహారమొనర్పవలయును నేను సూచించిన విషయములు భాగముగా పరిశీలించి, గత మూడు సంవత్సరములనుండియు, మన ఆంధ్ర దేశములో వ్యాపించియున్న అసంతృప్తికరమైన స్థితిగతులను తక్కువ పరచుటకు మార్గములు అన్వేషించెదరని నమ్ముచున్నాను.

అనంతరం శ్రీసూర్యనారాయణ, శ్రీలక్ష్మీగారు బృందం సంగీతము జరిగినమీదట సంఘ కార్యదర్శి నందివార్ణనముతో జాతీకార్యక్రమము ముగిసెను

ఆంధ్ర భాషాభిరంజనీ సంఘ ప్రారంభోత్సవం

విద్యార్థులకుసంజీవరెడ్డిగారిహితబోధ

శాంతిపురం క్రైస్తవకళాశాల ఆంధ్రభాషాభిరంజనీ సంఘ ప్రారంభోత్సవమును గురువారం సాయంత్రం మద్రాసుప్రభుత్వ ఘృద్య నిషేధమంత్రి నీలం సంజీవరెడ్డిగారు జరిపిరి మద్రాసు అసెంబ్లీ డెప్టీ స్పీకరు శ్రీమతి అమ్మన్నరాజాగారు అధ్యక్షత వహించిరి కళాశాల ఆంధ్రోపన్యాసకులు ఫ్రాన్సిస్ గారు అతిథులకు స్వాగతమొసగిరి శ్రీ రామమూర్తిగారి ప్రార్థనతో సభ ప్రారంభమయ్యెను

విద్యార్థులు చక్కని శీలమునలవరచుకొనవలెననియు, నిర్మాణ కార్యక్రమమును కొనసాగించవలెననియు, నిరక్షరాస్యతను నిర్మూలించవలెననియు అస్పృశ్యతురాలు పాతకొనంగిరి మంత్రి సంజీవరెడ్డిగారు మాట్లాడుచూ విద్యార్థులు ఆధునిక విజ్ఞానార్జనతోబాటు మన ప్రాచీన విజ్ఞానమునుగూడా సమపార్జించుకొనవలెననియు, భారతి భాగవత రామాయణాది, ఉద్గ్రంథముల పఠనము అందుకు తోడ్పడుననియు తెలిపిరి భారతములో తెలుపని ఉత్తమ రాజనీతిగాని, భారతము బోధించని ఉన్నతాదర్శముగాని వేరొకటో గానమనిరి ఇప్పుడు అధునికులు కొత్తగా కనుగొనుచున్నామను విజ్ఞానవిశేషములన్నియు మన పురాణములలో ఉన్నవనియు, బాటినిగ్రహించి, విద్యార్థులు ఉత్తమ విద్యాభ్యాసపరులై ఉన్నతపథము నలంకరించవలెననిరి

అస్పృశ్యులాలు ఆంధ్రులు లలితి కళలందు శ్రద్ధ, ప్రాజ్ఞత ప్రదర్శింపవలెననియు, ఇప్పుడు ఆంధ్రదేశములో కనిపించుచున్న అనైకమత్యము భేదకారణమనియు, ఆంధ్రజాయకులు, అంధ్రులు ఒకరికొకరు చులకనచేసుకొను కార్యక్రమమును విరమించుకొన, అందరూ పైకివచ్చుటకు తగిన శిక్షణమార్గమును అవలంబించవలెననియు, అప్పుడే ఇరతప్రాంతములందు వారి కీర్తిప్రతిష్ఠలు ఇనుమడించుటయేగాక, కేంద్రప్రభుత్వమున వారికి స్థానములభించుటయు, దేశములో వారిస్థితి బాగుపడుటయు లభించగలదనిరి

కార్యదర్శి వంకటరెడ్డిగారి అభినందనలతో సభ ముగిసెను

కొడవలూరు సోషలిస్టు సత్యాగ్రహం

కాంగ్రెసుపెద్దల ప్రకటనకు జవాబు

కొడవలూరు, ఆగస్టు 10: ఇక్కడ సత్యాగ్రహం చేస్తున్న పి సి రెడ్డి గారిల్లా వ్రాశారు నెల్లూరుపట్టణ జిల్లా కాంగ్రెసు కార్యదర్శులు పేసినప్రకటన వాస్తవపరిస్థితులకు దూరంగా వున్నది అసలు పోలీసిస్టులు సత్యాగ్రహాన్ని ప్రారంభించినారనే విషయాన్ని వీరు మరుగుపరచ దల్చారు ఒక వార్తా సంస్థ ఇచ్చిన వార్తలోని ఒకటిరెండు మాటలను ఏరితీసికొని వీరు ప్రకటనచేశారు. రాజకీయ బాధితులకు యిచ్చింది 180 ఎకరాలని మేము చెప్పలేదు. కొలుదాల్లు అనే పదాన్ని అవార్తా సంస్థవారు ప్రకటించిపెట్టినారు భూమునిచేస్తున్నది భూమిలేని పేదలు పేదలు అక్రమంగా చెరువును పూడుచేస్తున్నారని వ్రాశారు. అధిక అహారవుత్పత్తి రూల్సు క్రింద పూడుకు లాయికి అయినభూములను దున్ని పండించడం వీరికి అక్రమంగా కనిపించినా ప్రభుత్వానికి తోచలేదు చెరువును ప్రభుత్వం రద్దుచేసింది 1948 లో ప్రభుత్వం 144 సెక్షన్ ప్రకటించిన నేది తెలిసి చెప్పడంకోడు కాంగ్రెసుయోధులు బీదరైతులు బదిలిపెట్టిన భూమిమాత్రమే కోరుతున్నారని చెప్పడం ఈప్రాంతపు ప్రజలకు నవ్వుకలిగించింది భూమిలేనిపేదలు ఏభూమి పైకి పోగుచేసుకొంటున్నారో ఆభూమినుండి వారిని పోలీసుబలంతో తొలగించిన పూనప్రయత్నించినందువల్లనే పోలీసులు పేదలకు అండగానిలచి సత్యాగ్రహాన్ని ప్రారంభించారు.

ఆహార రేషనింగ్ భగ్నత: బ్లాక్‌మార్కెట్ ప్రాబల్యం

పెద్ద భూస్వాములు ధాన్యసేకరణలో సహకరించడంలేదని అసెంబ్లీలో సభ్యుల తీవ్రవిమర్శ.

ఢిల్లీకి ప్రత్యేక విజ్ఞప్తి అవసరమని సలహా

చెన్నపట్నం, ఆగస్టు 11: మద్రాసు అసెంబ్లీలో నేడు ప్రశ్నల కాలానంతరం ఆహారస్థితినిగూర్చి ఉర్దూ కవి మహమ్మద్ ఖాన్ గారు ఎత్తుకొనుమా కేంద్రప్రభుత్వ ఆహార మంత్రి పంపకము సరిగ్గా జరుగనందువల్లనే ఈ ఇబ్బంది వచ్చినదని తెలిపినారనీ అని ఎంతవరకు యథార్థమో చెన్నరాష్ట్రప్రభుత్వము ఋజువు చేయవలెననిరి.

కె. వైద్యనాథ అయ్యరుగారు మాట్లాడుచూ ప్రజలలో రేషనింగు, కంట్రోలు జరుగుచున్న విధానమునకు నిస్పృహ, క్రోధము, అసంతృప్తి ప్రబలి వారు కంట్రోలు అనేదే కూడదన్నట్లు వచ్చినారనిరి ఇన్‌ఫార్మల్ రేషనింగ్ అన్న అసలు రేషనింగ్ లేదన్న మాట. అంతకన్న ఘోర అన్యాయము లేదు తమకు తమ నియోజకవర్గమునుండి వచ్చిన ఆర్తుల లేఖలను వైద్యనాథ అయ్యరుగారు చదివి వినిపించిరి "ఒకగ్రామములో 25 కుటుంబములు 7 వ తేదీ నుంచి ఉపవాసము ఉంటున్నది" "మరోగ్రామములో పదిబస్తాలు గడ్డిబాటున దొంగమార్కెటుకు తీసుకుపోతూండెగా ప్రజలువిశంచేసి డబ్బిచ్చి పంచుకొనిరి" పసిపిల్లలు తిండిలేక అన్నమో రామచంద్రా అని ఏడ్చుచుండుట చూచుట కళ్ళముండి రక్తాశ్రువులు వచ్చుచున్నవి" [ఇచ్చట గొరవసభ్యుడు ఆర్ద్రహృదయుడై, అశ్రువులుకంట తాండవింప కొంచెంపేపు గద్గదికగాత్రుడై ఖేదగాళల తేలుపు అయా రేషనింగ్ చదివి వినిపించిరి] స్వరాజ్యము వచ్చినపుఖం ఈ విధముగా ఉన్నది. చిన్న చిన్న మూటల పట్టుకొని పోవువారికే పట్టుకొందురు భాగ్యవంతులు ఉద్యోగులు, యథేచ్ఛగా మంచి భవంతైన విద్యయును పొందుచున్నారు ఉద్యోగులు దొంగమార్కెటులో కొనుక్కొనుటవల్ల రేషను భగ్నమగుచున్నది పేలురులో తినపీల్లార్లు ఖర్చు సప్లయి అధికార్లపై వ్రాయుచున్నారు యమునేశ్వరములో సాలెవారి అవస్థల తెలుపుచూ సుబ్బరామన్ గారికొక జాబువచ్చినది [స్పీకరుగారు ఇచ్చట గొరవసభ్యుని లేఖల పూర్తిగా చదువనవసరం లేదనిరి] గొరవసభ్యుడు కొన్ని భాగములనే చదివి ఈ లేఖల ప్రజలు విస్తారగాధల తెలుపుచున్నవనిరి ఇప్పుడు అయోగ్యమైన, అసమర్థమైన రేషనింగు పద్ధుపుట అన్న దొంగమార్కెటును, లంచగొండితనమును, రెచ్చగొట్టుటే అగును ధాన్యమునంతయూ ఊడ్చి పనికంట్రోలు నిర్మూలించుట అధైర్యస్థితి కొనలదు పంటవచ్చేవరకు ఈ పేదల కొకకంట కాపాడవలెను బాలకృష్ణన్ గారి నియోజకవర్గంలో కొందరు పేదలు కొనుక్కొనేందుకు డబ్బులేక ముట్లుతీసి పేసి బ్రహ్మాకెముడును పండుకొనుచున్నారు. ప్రకాశంగారు ప్రధానిగా ఉండగా మూడు సంవత్సరాలు జూరీలలో ఆహార ధాన్యములను దక్షిణాదికి మిలిటరీవారితో పరుగెత్తించారు. ఇప్పుడు కాకినాడనుండి ధాన్యము తెప్పించుటకు రైలుబళ్ళట్లు రద్దు అయినవని తంతులువచ్చినవి. ఓడలమీద అయిన త్వరలో చేరవు. సరుకు బండ్లపై కొంతికాలము పడుపవలెనను తీర్మానం కొగితంపైనే ఉండిపోయినది. పేదలను ధాన్య సేకరణకు బాధించి లాభంలేదు. బ్లాకు మార్కెటుదారులను, భాగ్యవంతులను పట్టుకొనండి. దొంగమార్కెటుదారుకు రూ 100 లు మాత్రమే జరిమానా వేయుట తగదు? రేషనింగు దుకాణదారుల్లో చాలా మంది యేరుచున్నారని అధికారులే చెప్పుచున్నారు వంటనే తమ ధాన్యములు పంపండి ఇన్‌ఫార్మల్ రేషనింగు అను అపభ్రంశమునకు, అపయశస్సునకు స్వస్తిచెప్పండి సమయము లోకంట్రోలును రద్దుచేయండి ఇప్పుడు మనం మృత్యుద్వారమున నున్నాము "హృదయం నుర్బలముగా ఉన్నది మూత్రిశిరోళము సవ్యముగా పనిచేయుటలేదు. కాలేయము చెడిపోయినది"అన్నస్థితిలో రోగము ఉన్నది ఈ రోగము ముదిరిపోవుచున్నది. తగిన చికిత్స చేయవలెను లేనిచో చేతులు కాలినాక ఆకులుపట్టుకొని లాభములేదు అనిరి

శ్రీ పి పుచేళకారుగారు రేషనువుద్ధతి భగ్నమైనందుకు మంత్రుల అశ్రద్ధయే కారణమని, దేశంలో కలిగిన క్షామస్థితులను కలుగజేసి ప్రజల ఆహారమునకు బాధపడుచున్నందుకు సర్వబాధ్యతవారుతిప్పకవహించవలెననిరి ఈ దుస్థితికంతా కొంతివరకు ప్రభుత్వము మద్యనిషేధం మూలమున గోల్పోయిన ఆదాయమే యుండినట్లయితే ఎంత త్రయమైనాయిచ్చి ధాన్యమును దిగుమతి చేసుకొన వీలుండెడిదనిరి. ప్రభుత్వం అసమర్థముగా ముందు ఆలోచనలేక వ్యవహరించినందువలనే క్షామ పరిస్థితి ఏర్పడినదని రెండుమూడేండ్లుగా వానలులేని విషయము, తుఫాను సంభవించిన సంగతి ప్రభుత్వానికి తెలిసిన విషయాలే గనక వారు ముందుజాగ్రత్త వహించియుండవలెననిరి మదరాసుప్రభుత్వము ఢిల్లీకి ఊరక ఆహారకళాకార్యదర్శిని అనేకపార్లు పంపినంతమాత్రమున ప్రయోజనంలేదని ముఖ్యమంత్రిగాని ఆహారమంత్రిగాని స్వయముగా వెళ్లి భారతిప్రధానితోను, కేంద్రప్రభుత్వంతోనూమనకి పస్థితి గురించి తెలుపవలసి మొరపెట్టుకొంటూఉంటే తప్ప ఎట్టిసహాయం లభింపజాలదని ఆహారదుస్థితిని ఎదుర్కొనుటకు మన మంత్రులు యీ పని వెంటనే చేయవలెననిరి మదరాసుప్రభుత్వము చెన్నరాష్ట్రప్రజలకు విన్యాసే కావాలని తప్పక చెప్పి సఫలయిపడియవలెననిరి

శ్రీ యల్ యస్ కరమాలర్ గారు 1951 సంవత్సరంలోగా స్వయంసమృద్ధిని సాధింపతలపెట్టియున్న కేంద్రప్రభుత్వము దేశప్రజలకు కావలసిన ఆహారమొసగుటకు తప్పక బాధ్యతవహింపగలెననిరి తిరువళ్ళవిలో పనిబిడ్డలు రెండురూపాయలకు పెద్దబిడ్డలు అయిదురూపాయలకు విక్రయింపబడుచున్నారని దేశంలోగల క్షామస్థితికి యింతకన్నా వేరే తార్కాణము కావలెనాయనిరి బర్మా సింహళము యితర ఆసియాఖండ దేశాలు ఆహారవిషయంలో ఎలాంటి కష్టమునకు గురికాకున్నపుడు ఇండియామాత్రం యీ కష్టమును ఎందులకు గురికావలసియున్నదనే సంగతి ప్రజలకు అర్థంకావడంలేదు సుదరాసు ముఖ్యమంత్రి ఆహారమంత్రి ఢిల్లీకి వెళ్లి కేంద్ర భుత్వమును భారతప్రధానిని వత్తిడిచేయడమే అత్యావశ్యకమైన కార్యమని అవసరమైతే శాసనసభ్యులు కూడా కొంతమంది ఢిల్లీకివచ్చి ఆహారమంత్రిని బలపరుచుటకు సిద్ధముగా నున్నారని "ఢిల్లీ ఛలో" అనే నినాదము మన కిపుడు శిరస్యమగునని నుడివిరి

శ్రీ కోటారిగారు రాష్ట్రంలో ఆహారస్థితి అధ్వాన్నమగుటకు రాష్ట్ర ప్రభుత్వము ఇండియాప్రభుత్వము కూడా బాధ్యులయినవిధమైన అలస్యత్వలేక వెంటనే ఇండియా ప్రభుత్వమును అడిగి ధాన్యములను రప్పించకపోయినట్టయితే లక్షాదిప్రజల ప్రాణాలు బలిచేయడమగునని హెచ్చరించిరి

అంతటితో సభ మధ్యాహ్నమునకు వాయిదాపడెను.

ఆహార మంత్రిని మార్చాలి

అసెంబ్లీ మధ్యాహ్నం సమావేశమైనప్పుడు జనాబ్ అన్వర్ ఆహారపరిస్థితిపై ప్రసంగించుచూ ప్రస్తుత ఆహారస్థితికి ఆహార మంత్రిని దుయ్యపట్టుకొని ప్రయోజనమేమి లేదనిరి కేజీ ఔన్సుల బియ్యము కూడ కొనితినుమని మీద తప్పనిస్తానుగుగ ఇచ్చే నూనెదలం లేదని రాష్ట్రమంతా అనుమానము ప్రబలంగా వున్నది ముఖ్యమంత్రి ధరణాపేక్షి, ఢిల్లీనుండి ఆహారము తెప్పించుట వారి ధర్మము సమస్యల వెంటనే పరిష్కార మార్గములుండును మార్గము పెడమార్గము పట్టిన బాధ్యత వారిది గాదు ప్రభుత్వమునకు ఒకసమస్య వున్నట్టే కనిపించుట లేదనిరి

డాక్టరు సుబ్రహ్మణ్యం పెద్దభూస్వాముల వల్ల బ్లాక్ మార్కెటు జరుగుచున్నదని, ఉద్యోగులకు వారివద్దకు వెళ్లితాహుతు ధైర్యము లేకుండా యున్నదని, సప్లయి చేసే స్థితి లేన్నప్పుడు రేషనింగ్‌ను తీసివేయవలెనిరి ఆహార సమస్యను వెంటనే పరిష్కరించని యెడల రైతుతిరుగు బాటులు కాపచ్చని ప్రభుత్వమును హెచ్చరించిరి.

మంత్రినీ మార్చాలి

హుస్సేనుగారు, ఆహార మంత్రిగ అనేక మంత్రివర్గాల అనుభవంగల భక్తవత్సలంగారి మారినచో బాగుండుననిరి ఎంతో చెప్పిన ప్రజల బియ్యం తప్ప యింకోటి తినడం అలవరుచు కోలేరని

కాళువిమానము గారు, ఆహార విషయములో ఇర్చలు జరుగుచునే యున్నవి కాని యిందలి సూచనలు ఉద్యోగులు గమనించలేదనిరి ధాన్యం సేకరణ సరిసెంచు చున్నదనిరి పన్యూ బోర్డువారు ఉత్తరదేశంనుండి వస్తున్నదని మలబారు కలక్టరుకి తంతియిస్తారే గాని, అది 25 రోజుల నుండి రావడం లేదనిరి సప్లయి కాళ ఉద్యోగుల సంఖ్యను పెంచాలనిరి గ్రామ ఆహార సలహా సంఘాలను రద్దు చేయుటచే, ఎవరివద్ద ఎంత సరకుందో టి ఎస్ ఓ లకు తెలియుటలేదు దొంగవ్యాపారం ఎక్కువగ చున్నదనిరి ప్రభుత్వంవారు తీసుకోరా మిగిలిన సరకు రయితులు స్వేచ్ఛగ విక్రయించుటకు అనుమతియ్యాలనిరి కొంగ పంటే పొలాలన్ని సులభపు ప్రాజక్టులో ముంచివేయుటకు కొంటున్నారు, కనుక ఉన్నపంట కూడ తగ్గిపోయింది చెట్లుకొట్టుటకు లక్షలు యిచ్చుడు ఖర్చు చేసేకన్న, ధాన్యం రవాణాకై లారీలక్రింద ఖర్చు చేయుట మంచిదనిరి.

మొటా ఉన్నీక్ కుట్టిగారు, పశాలానికి సరకు తెప్పించే యేర్పాటులు చేయుటకు ప్రకాశంగారివంటి అనుభవజ్ఞులకు ఢిల్లీకి ప్రభుత్వంవారు పంపాలని మాచించిరి.

ఎం ఎస్ గోపాలస్వామిగారు, రేషనింగు కంట్రోలు పూర్తిగా తొలగించడం మంచిదనిరి. రైపంలలో స్వయం సమృద్ధికి కృషి చేస్తున్నామన్నారు కాని, అట్లు జరుగక క్షామానికి దగ్గరగుచున్నాము.

ఆ కామేశ్వరరావుగారు మన ప్రభుత్వ మేకాక, కేంద్ర ప్రభుత్వంవారుగూడ ప్రజలకు తిండి పట్టయిచ్చి పరిపాలించుటలో విఫలులయినారనిరి ప్రకాశంగారు ప్రధాన మంత్రిగా వున్నపుడు యిట్టి కరువురాగారయితులవద్దకు మంత్రులను పంపి, తగినంత పేకరింప గల్గిరి ముంపి గారు కేరలం అవసరార్థులు పొనీలాలా మహారాజాను యిపుడు పిలుస్తారట (నవ్వు) మదరాసు ప్రభుత్వంవారికి ముందు చూపులేదు గుంటూరు జిల్లాలో గోరు వ్యాపారస్తులకు పెలకు 5 వేలు పంపాదిస్తున్నారు వారిని చూపినా పట్టుకొనవలేకున్నారు 12000 ఖర్చుచేసి కేసు తప్పించుకున్నానని ఒక దొంగవ్యాపారస్తుడు గుంటూరులో బాహాటంగా చెప్పకల్గుచున్నాడు ఇంక జాబోటి కాసనసభ్యులు రాజీనామా నిచ్చి కాంగ్రెసు మంత్రివర్గంపై ప్రతికూల ప్రచారం చేయుటతప్ప గత్యంతరం లేదనిరి యుద్ధమంత్రివర్గంవలె ఆహారమంత్రివర్గం సమర్థులగు వల్లరితో ఏర్పాటు చేయవలెననిరి రోమ విక్టోరియాగారు రాజీనామా నిచ్చుట మంచిదనిరి

డి వి రామస్వామిగారు, పత్రికలు నిజస్థితిని తెలిపినందుకు అభినందించిరి విశాఖపట్నం అనంతపు జిల్లా కాదు కాని నిన్న ప్రభుత్వ ప్రకటనలో అది అనంతపు జిల్లాగా గమనించి 1000 ట విశాఖ జిల్లానుండి మలబారుకి పంపుట దారుణంగా నుంది 8 ఆ ఆ అక్కడివారికిస్తు, ఉన్న సరకు ఇతర జిల్లాలకు పంపుటవిమిత్యాయం ఆంధ్రజిల్లాలు సాధారణంగా అనంత జిల్లాలు లోటయిన విశాఖకు గోదావరినుండి గాని చేయవలాట్రింనుండిగాని తెప్పించి ఇవ్వాలనిరి యుద్ధంపోయినాక ఎన్ని దేశాలలోనో కంట్రోలు పోయింది మనదేశంలో ఎందుకుండాలి తొలగించాలనిరి

ఆర్ వెంకటరెడ్డిగారు,గ్రామసీమలలోరేషనింగు తొలగించాలి దానివల్ల ఎట్టి ప్రయోజనం లేదు నష్టకష్టములు ఎక్కువగ మన్నవనిరి అందువల్ల తమ చిత్తూరు జిల్లాలో ఉత్పత్తి తగ్గిపోయింది. నూతుల పొగుక్రింద ఉత్పత్తి ధర ఎక్కువయి, కంట్రోలు ధర కట్టుబడిలేక, ధాన్యం విడిచి చెఱకు పండించుచున్నారనిరి ప్రకాశంగారు సూచించిన ధాన్యసేకరణ విధానం అోపరపాతిమయినది దాన్ని అనుసరించి యున్నచో యిప్పుడు ఎంతో నిల్వయుండేది అది విడచినందున, యీ ప్రభుత్వమువారు అదనం జిల్లాలోను లోటుజిల్లాలోనుగూడ ధాన్యంకనబడకుండా చేసుకున్నారు.

(మధ్యాహ్నం ఒక గంట జాతీయ బ్రహ్మణ్యంగారు సభాధ్యక్షత వహించిరి)

శ్రీ పైడా వెంకటనారాయణగారు, అదనపుజిల్లా అయిన గోదావరిలోకూడ బియ్యం ప్రజలకు లభించుటలేదనియు, కాకినాడ నుండి దక్షిణానికి పంపివేయుటచే ప్రజలు బీతిచెందుచున్నారనిరి ప్రజలు దుంపలుతినాలని పెద్దలు సలహా చేస్తున్నారు, కాని గడ్డి కూడా తింటున్నారని వారగరు కంట్రోల్సు సరిగా అమలుజరుపలేకున్నచో రద్దు చేయుట మంచిది. ప్రతివారు వర్తకులు ధనికులుగూడ సరకుదాచుకుంటున్నారు ఆహార శాఖ ఒక్కమంత్రి నిర్వహించిన పాలదు యితరులు చేయిచేసుకోవాలి. ఏడాదిక్రిందట నుండి శ్రద్ధవహించవలసినది

కె కోటిరెడ్డిగారు తిండిలేక ప్రజలు నీరసించి రోడ్లపక్క పడిపోతున్న దృశ్యాలు రాయలసీమయందు కానవస్తున్నవనిరి ప్రస్తుత ఎద్దడి స్థితి తొలగినాకైనా కంట్రోల్సు తొలగించాలనిరి

ఎస్ దేవనాయగయ్య, ఫెర్నాండెజు. కె. సుబ్బన్న గౌండరుగార్లు ప్రసంగించిన ఎమ్మెల్యే, ఎ. వెంకటరామయ్యగారు తిండూరుజిల్లా ప్రతియేడు ప్రభుత్వం అంచనాకు మించి ధాన్యం యిస్తున్నది, యీయేడు అదనపు కరువురాకుండ ప్రభుత్వంవారు చూడవలెననిరి

కె. వెంకటరెడ్డిగారు కంట్రోల్సు తొలగించడమే ఉత్తమ పద్ధతనిరి. ఉద్యోగుల సహాయంతోనే కొందరు మిరాసీదారులు బియ్యం చెలుపలకు రహస్యంగా రవాణా చేస్తున్నారని సహకారసంఘం వారు పోయింగ దేశస్థితి తెల్పన్నప్పుడు రేషనింగ్‌ను తీసివేయవలెననిరి ఆహార సమస్యను వెంటనే పరిష్కరించని యెడల రైతుతిరుగు బాటులు కాపచ్చని ప్రభుత్వమును హెచ్చరించిరి.

మంత్రినీ మార్చాలి

హుస్సేనుగారు, ఆహార మంత్రిగ అనేక మంత్రివర్గాల అనుభవంగల భక్తవత్సలంగారి మారినచో బాగుండునని నిరి ఎంతో చెప్పిన ప్రజల బియ్యం తప్ప యింకోటి తినడం అలవరుచు కోలేరని

కాళువిమానము గారు, ఆహార విషయములో ఇర్చలు జరుగుచునే యున్నవి కాని యిందలి సూచనలు ఉద్యోగులు గమనించలేదనిరి ధాన్యం సేకరణ సరిసెంచు చున్నదనిరి. రివన్యూ బోర్డువారు ఉత్తరదేశంనుండి వస్తున్నదని మలబారు కలక్టరుకి తంతియిస్తారే గాని, అది 25 రోజుల నుండి రావడం లేదనిరి సప్లయి కాళ ఉద్యోగుల సంఖ్యను పెంచాలనిరి గ్రామ ఆహార సలహా సంఘాలను రద్దు చేయుటచే, ఎవరివద్ద ఎంత సరకుందో టి ఎస్ ఓ లకు తెలియుటలేదు దొంగవ్యాపారం ఎక్కువగ చున్నదనిరి ప్రభుత్వంవారు తీసుకోరా మిగిలిన సరకు రయితులు స్వేచ్ఛగ విక్రయించుటకు అనుమతియ్యాలనిరి కొంగ పంటే పొలాలన్ని సులభపు ప్రాజక్టులో ముంచివేయుటకు కొంటున్

ఉంటల పంచాంగం

వికృతి సం॥ నిజాషాఢ బ॥ అమా॥
1950 సం॥ ఆగస్టు 13 ఆదివారం
అ॥ అమావాస్య రా 10 15 ఆర్రో రా 3-17
వర్జ్యం సా 4 2 ల 5-39 వ
శ్రావణమాసము
శు॥ ప్రథమ ఆగస్టు 14 సోమవారం
సో॥ ప్రథమ రా 9-18 మఘ రా 2-59 వర్జ్యం
ప 3 8 ల 4 43 వ

ఆంధ్రపత్రిక

వికృతి సం॥ నిజాషాఢ బ॥ అమా॥
ఆదివారం

కమ్యూనిస్టు పార్టీ యెడల ప్రభుత్వ వైఖరి

"భారత కమ్యూనిస్టుపార్టీ విధానము మార్చుకొందలేదు కనుక భారతప్రభుత్వము కమ్యూనిస్టు పార్టీయెడల ఇప్పటివరకు అనుసరించుచున్న విధానమును మార్చు కొనవలసిన అగత్యములేదు" మొన్న పార్లమెంటులో ఉపప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన విస్పష్ట ప్రకటన రెండు వారములుగ సందిగ్ధముగనున్న పరిస్థితులను స్పష్టము చేసెను

తెలంగాణాలో కమ్యూనిస్టు దళములు రెండు మూడు సంవత్సరములుగ జరుపుచున్న గెరిల్లా చర్యలనె దేశమంతట కమ్యూనిస్టులు జరుపవలెనని, ప్రజావిమోచన సేనలను తయారు చేయవలెనని యస్ ఏ డాంగేచేసిన ప్రకటన కమ్యూనిస్టు పార్టీ విధానమును వివరింపలేదని పార్టీ కేంద్ర కమిటీవారు ఇటీవల ప్రకటించినను, పార్టీవిధానము డాంగేగారి ప్రకటనలో తెలుపబడిన పద్ధతికి విరుద్ధమని ఇంకను ఋజువుకావలసి యున్నది తెలంగాణాయందే గాక, ఆంధ్రదేశమునందలి కోస్తా జిల్లాలలోను కమ్యూనిస్టు ఘాతుక చర్యలు జరుగుచునే యున్నవి పార్టీ విధ్వంసక విధానమును విసర్జించెనని, దౌర్జన్య చర్యలకు స్వస్తిచెప్పనదని ఈ ప్రాంతములందు హింసా విధానమును అమలుజరుపుచున్న వారికి తెలిసియుండక పోవచ్చునని కేంద్ర కమిటీవారు సమర్థించుకొనవచ్చును జపాన్ 'శరణార్థి' అన్న తరువాత మూడు సంవత్సరములవరకు జపాన్ యుద్ధమింకను సాగించుచునె యున్నదని భావించిన జపానీయులున్నట్లె, కొందరు కమ్యూనిస్టులు ఉండవచ్చును!

అయితే, నిన్న బొంబయినుండి వెలువడిన వార్తలనుబట్టి పార్టీ విధానమును నిర్ణయించుటకు కమ్యూనిస్టు అగ్రనాయకులు సమావేశమగుచున్నట్లు తెలియుచున్నది కనుక తెలంగాణా ప్రాంతములలో కమ్యూనిస్టులు ఇంకను విధ్వంసక చర్యల విరమింపకుండుటకు కారణము పార్టీవిధాన మార్పు వారికి తెలియకపోవుటగాక, పార్టీ భవిష్యత్కార్యక్రమము ఇంకను నిర్ధారణ కాకపోవుటేనని భావింపవలసి వచ్చుచున్నది

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ పార్టీ సభ్యులందరికి పంపిన లేఖ నుండి సర్దార్ పటేల్ మొన్న పార్లమెంటులో తెలిపిన విషయములు పార్టీ విధానము ఎట్లున్నదీ స్పష్టమగుచున్నది కమ్యూనిస్టుపార్టీ పంథా మార్పు చెందవచ్చునుగాని, పార్టీ విధానము, లక్ష్యము మార్పు చెందుట అసంభవమని మేమిదివరలో వెల్లడించిన యభిప్రాయములు సహేతుకములని ఇపుడు మరింత స్పష్టముగ ఋజువగుచున్నది

ప్రస్తుత కమ్యూనిస్టుపార్టీ విధానమును తీవ్రముగ విమర్శించుచున్న మాజీ కార్యదర్శి పి సి జోషీగారు ఇటీవల చేసిన ప్రకటనయందు కూడ దౌర్జన్యపద్ధతులను పూర్తిగ ఖండించియుండ లేదు భారతదేశపు ప్రస్తుత స్థితిగతులను బట్టి, ప్రజాబాహుళ్య మనస్తత్త్వమును బట్టి, కమ్యూనిస్టులు ప్రస్తుతమునకు ఇప్పటి విధానమును విసర్జింపవలెననని మాత్రమే సూచించిరి క్రమముగ, పరిస్థితులు అనుకూలించినపుడు ప్రజా విమోచక పోరాటమును ప్రారంభింపక తప్పదనియే కమ్యూనిస్టు పార్టీయందలి జోషీ వర్గము అభిప్రాయము ఇట్టి పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీయెడల ప్రభుత్వ విధానము మార్పు చెందుట అసంభవము.

ఆగస్టు, సెప్టెంబరులలో మద్రాసుకు 42 వేలటన్నుల ఆహారధాన్యం

తరుగు ప్రాంతాలకు శీఘ్ర రవాణా ఏర్పాటులు

న్యూఢిల్లీ ఆగస్టు 11: తరుగు ప్రాంతాలకు ఆహార ధాన్యాలు రవాణాలు జరపడానికి ఇండియా ప్రభుత్వం వారు ప్రాధాన్యం ఇస్తున్నారు ముఖ్యంగా మద్రాసు బీహారులకు సత్వర రవాణాలు జరగనున్నవి.

మద్రాసుకు కేటాయించబడిన మొత్తంలో దిగబడి ఉన్న 42 వేల టన్నుల ఆహార ధాన్యాలు ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో పంపబడుతున్నవి ఇంకా అదనంగా మధ్య ప్రదేశం నుండి 20 వేల టన్నులూ, యు పి నుంచి 8 వేల టన్నులూ, విదేశీ దిగుమతుల నుంచి 7 వేల టన్నులూ పంపుతున్నారు

మద్రాసులో బియ్యం కొరతగా ఉన్నందున ప్రభుత్వంవారు 30 వేల టన్నులలో కాకినాడ నుండి (మిలో) 24 వేల టన్నుల గోధుమలూ ఆగస్టులో పంపుతున్నారు. సెప్టెంబరులో 40 వేల టన్నుల మిలో, 40 వేల టన్నుల గోధుమలూ పంపుతున్నారు.

మద్రాసుకు కేటాయించిన బియ్యంలో ఇంకా 30 వేల టన్నులు ఒరిస్సా నుంచి 6 వేల టన్నులు యు పి నుంచి చేరవలసి ఉన్నది

బీహారు ఆహార పరిస్థితి ప్రస్తుతం తృప్తికరంగా ఉన్నట్లు తెలుస్తున్నది. జూలై 28 నాటికి బీహారు రాష్ట్ర ప్రభుత్వం వద్ద 19 వేల టన్నుల ఆహార ధాన్యాలు నిలువ ఉన్నవి పంటోత్పత్తి సాగగానే ముస్సీ ఉత్తరువు చేసిన 18 వేల టన్నులలో 14 800 టన్నులు చేరింది మరి 5,800 టన్నులు దారిలో ఉన్నవి. బీహారుకు మరి 18 వేలటన్నులు పంపమని ముస్సీ ఉత్తరం విచ్చాడు ఇందులో 5,500 టన్నులు రైళ్లద్వారా సెప్టెంబరు నాటికి బీహారు ప్రభుత్వం చేతిలో 40 వేల టన్నుల ధాన్యం ఉండవచ్చు

ఇటీవల హైద్రాబాదు నుండి 5 వేల టన్నుల ఆహార ధాన్యాలు పంపబడినవట. ప్రస్తుతం దేశమంతటా ఆహారపరిస్థితి అదుపులో ఉన్నదని అధికార వర్గాల వారంటున్నారు.

కమ్యూనిస్టు పార్టీ భవిష్యత్ కార్యక్రమం

ఇంకా కొన్నినెలలకు గాని నిర్ణయము కాదట

బొంబాయి, ఆగస్టు 11 భారత కమ్యూనిస్టు పార్టీ కార్యవిధానము కార్యపద్ధతులు ప్రస్తుతము అనిశ్చితముగా నున్నవని పార్టీ కేంద్ర కార్యవర్గమువారు ఈ విధానము, కార్యక్రమమును గూర్చి చర్చించుచున్నారని భారత యునైటెడ్ ప్రెస్ వారికి తెలియుచున్నది పార్టీ కార్య విధానము, కార్యక్రమము గూర్చి పార్టీవారు ఏకగ్రీవమైన నిర్ణయము గావించుటకు యింకా కొన్నినెలలు పట్టవచ్చునని పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడొకడు భారత యునైటెడ్ ప్రెస్ వారితో చెప్పెను రాబోవు ఎన్నికలలో పాల్గొనవలెనా? లేదా? అను విషయమై కమ్యూనిస్టు పార్టీవారు యింకను నిర్ణయమునకు రాలేదని, ఎన్నికలలో పాల్గొనుటకే వారు నిర్ణయించినయెడల నియోజక వర్గముల విభజన ఎన్నికలపద్ధతి విషయమైవారు భారత ప్రభుత్వఎన్నికల కమిషనరుకు సకాలములోనే సూచనలు గావించెదరని ఆయన చెప్పెను

కమ్యూనిస్టుకు రేడియోసెట్టు అమ్మినవ్యాపారస్థుని విడుదల

సికింద్రాబాదు, ఆగస్టు 11 సికిందరాబాదులో షేక్ అదాం అనేరేడియోడీలరు ఒక కమ్యూనిస్టుకు రేడియో సెట్టునుఅమ్మినందుకు నిర్బంధించబడి సేడుజైలునుండి విడుదలచేయబడ్డాడు హైకోర్టువారు అతనితరపున దాఖలైన హెబియస్ కార్పస్‌దరఖాస్తును అంగీకరించారు

కాలికేతలు

పులి నాకి విడుచు, దైవము
గల నాటికి, దైవబలము గలుగని వేళం,
గలహించి గొట్టె కఱచును
గలియుగమున గుందవరపు గవిచాడప్పా

అదృష్టవంతుణ్ణి చెడగొట్టేవాడూ లేడు. దౌర్భాగ్యుణ్ణిబాగుచేసే వాడూలేడు అనుమాట నిజం కానినిజం నిలకడిమీదగాని తెలియదు అదృష్టవంతు డెవడో, దురదృష్టవంతు డెవడో ముందుగా ఎవరికీ తెలియదు. అది యీ జన్మచక్రమునుపుకున్నా, స్థూలదృష్టికిన్నీ సులభంగా గోచరించేదికాదు గోచారఫలములు గ్రహచార ఫలములు చూస్తే కొంతవరకు తెలియవచ్చునంటారు కాని అదికూడా అంతనిశ్చయంలేదు బాగా డబ్బు వచ్చించగల వాళ్లు జాతీగ్రంథాలు తిరుగవేయిస్తారు ఈ జాతీ పరీక్షవల్ల కూడా లేదా పూర్తిగా తెలియదు. అదృష్ట మెట్లా ఉంటుందో దురదృష్టమెట్లా ఉంటుందో ఆ లేదా తెలియదు ఆశ్చర్యాంతం చూస్తేనేగాని, ఆఖరుకు రెండు అదృష్టజాతకుడో, ఎవడు దురదృష్ట జాతకుడో చెప్పలేము.

* * *

ఒక్క విషయం చూడండి ఆర్బుతుపాటు కంపెనీ అని మద్రాసులో ఒక పెద్ద విదేశీ బ్యాంకు 50 ఏండ్ల క్రిందట ఉండేది. ఆ బ్యాంకు చాలా నమ్మకమైనదనే నమ్మకముతో మనవాళ్లు చాలామంది దాని లో ద్రవ్యం దాచుకొనేవాళ్లు ఆ బ్యాంకు ఇతర దేశాలతో వ్యాపారాలు భారీ ప్రమాణంగా చేసేది ఈ వ్యాపారంలో నష్టంరావడంవల్ల ఆర్బుతుపాటుబ్యాంకు హఠాత్తుగా దివాలా తీసింది బ్యాంకు తెరుచవలసిన వేళకు ఒక రోజు ఉదయము బ్యాంకు దివాలా తీసినట్లుగా బల్ల తగిలించారు ఆ బ్యాంకులో లక్షలకొలది వేలకొలది రూపాయలు దాచుకొన్న జనం గొల్లుమని గుండెలు బాదుకొన్నారు కొంతమంది ఉద్యోగస్థులు ప్లీడర్లు తాము యావజ్జీవం కష్టపడి సంపాదించిన వేలకొలది రొక్కం ఆర్బుతుపాటు బ్యాంకులో దాచుకొన్నారు. బ్యాంకు దివాలా అనేసరికి ఆ విచారంతోనే క్రుంగి కృశించి ఆక్రోశించి అసువుల బాసిన ఆంధ్రులు లెక్కకు మిక్కిలిగా ఉన్నారు

* * *

ఇంతకూ చెప్పవచ్చిం దేమిటంటే, రేపటి రోజున బ్యాంకు దివాలా తీస్తుంది అనే ఆచూకీ వాసనకూడా కించిత్తయినా పైకి పొక్కలేదు క్రితం రోజువరకూ బ్యాంకు దివ్యంగానే పనిచేసింది ఆ జాటి పాయం కాలం ఒక పెద్దమనిషి బ్యాంకులో దాచడానికి పది వేలరూపాయిలు పెట్టారుసంచి మద్రాసుకు తీసికొనివచ్చాడు. మధ్యాహ్నము 2 గంటలలోగా ఆ పైకాన్ని బ్యాంకులో జమ కట్టవలసింది 2 గంటలు దాటితే పైకమును బ్యాంకువాళ్లు తీసుకోరు. పెట్టారు నుంచి పైకం తెచ్చిన ఆ పెద్దమనిషి బ్యాంకు టైము అవగా మధ్యాహ్నం 2 గంటలు దాటిన అయిదారు నిమిషాలకు ఆ పైకంతో పక్క బ్యాంకుకు హాజరైనాడు. టైము అయిపోయింది గనుక పైకం తీసికొనను అని గుమాస్తా నిరాకరించాడు. ఎంత బ్రతిమాలినా సరే, పసేమిరా పీలు కాదన్నాడు. ఆ పెద్ద మనిషికి అదివరకే బ్యాంకులో చాలా పెద్ద వళాత్తుగా ఆపైకం తీసికోవలసివచ్చి తీసి డప్పు చెప్పాడు. అటువంటి అదృష్టబలం ఖాళా ఉంది ఆ కారణంచేత పరాసరి కొన్నాడు ఆయన చాలా అదృష్టవంతు చాలా ఉత్కృష్టబలమే

బ్యాంకు మేనేజరువద్దకు వెళ్లి తం యిబ్బందిని చెప్పకొన్నాడు "పదివేల రూపాయిల పైకాన్ని తిరిగి పేళ ఉన్న బ్యాంకు తీసికొనిపోయి యీ రాత్రి ఎట్లా దాచుకోగలను? నాకు ఎట్లాగైనా దయయుంచి యీసహాయం మీరు చెయ్యాలి గుమాస్తాతో చెప్పి ఝా పది వేలున్న సొరెక్కలో జమ కట్టించాలి మీరుచేసే సహాయాన్ని నేనిక జన్మలో మరచిపోను" అని మేనేజరును బ్రతిమాలుకున్నాడు ఆబ్యాంకు మేనేజరు వేలకొలది జీతంపుచ్చుకొనే దొర అతడు చిట్టచివరకు ఎట్లాగో సమ్మతించి గుమాస్తాకు చీటీవ్రాసి పైకం జమకట్టుకొనుమన్నాడు. ఆ పెలూరి ఆసామి బ్రతుకుజీవుడా అని సంతోషించి ఆనాడు ఆపది వేల రూపాయిలు బ్యాంకులో జమకట్టించి ఏదో గొప్ప పితృకర్మ పూర్తిచేసి తల తడివికొని, యింటికి వెళ్లినట్లుగా వంచీ దులిపి వేసికొని కుంచిరోజూరా నేడు అని బ్యాంకునుంచి నిష్క్రమించాడు. ఆరాత్రి ఆ పైకం తన బసలో తలక్రింద పెట్టుకొని పడుకుంటే పైకంగతి ఏమయ్యేదో? దొంగలభయం మూలముగా తనకు ప్రాణమోసంకూడా రావచ్చు కనుక, నేడు పైకం బ్యాంకులో జమకట్టించి పండుకు చాలా అదృష్టవంతుణ్ణి అనుకొని సంతుష్టాంతరంగుడై పక్రాశానికో హోటలుకో వెళ్లిపోయి భోంచేసి ఆరాత్రి నిద్రపోయినాడు మరుసాడు మద్రాసులో కాలుకు చిరిచావలు కొనుక్కొని సాయంత్రం రైలుకు తిరిగి పెలూరు వెళ్ళవలెననుకొన్నాడు. ఉదయము భోరచేసి విశ్రమించి బజారుకు వచ్చే సరికి బ్యాంకు దివాలా అనే వార్త ఊరంతా గుప్పుమని వ్యాపించింది ఇంకా ముంగి? గుండెలు బాదుకుంటూ ఆ పెల్లూరు ఆసామి ఆర్బుతుపాటు బ్యాంకుకు వచ్చాడు తాటకాయలంత అక్షరాలతో బ్యాంకు దివాలా తీసింది మూసివేయడమైంది అని అట్టమీద వ్రాసిఉంది. ద్వారాలు బందుచేసి కీళ్లు వేయబడ్డాయి అతని గుండెకో ఆసీలు వేసినట్లయింది ఎల్లాగో పెల్లూరు వెళ్లాడు స్వగృహంచేరాడు స్వర్గస్థుడైనాడు

* * *

నిన్నటిదినం వాఅంత అదృష్టవంతుడు లేడని బ్యాంకులో వంతలుకొట్టుకున్నాడు పదినిమిషాలు ఆలస్యమైనందుకు పదివేలు పోయినంతగా భయపడ్డాడు పైకం తీసికొన్నతత్వార అ భయంపోయింది జమ కట్టినందుకే తన అదృష్టం అనుకున్నాడు. ఆఖరుకు అదే అతని దురదృష్టమైంది 24 గంటల వ్యవధిలో అదృష్టం అనుకున్నది. దురదృష్టంఅయింది

ఏ జాతకమైనా అదృష్టజాతకమో దురదృష్టజాతకమో ఆశ్చర్యాంతం చూస్తేనేగాని ఇదిమిత్థమని చెప్పడానికి వీల్లేదు

* * *

ఈ ఆర్బుతుపాటు కంపెనీలోనే, వెంకటేశ్వరరావుగారు అనే పెద్దఉద్యోగికి వేలకొలదిగా నిల్వపైకం ఉండేది ఆయనకొక వ్యవహారంలో అవుసరంకలిగి ఇంచుమించుగా, ఆ మొత్తంఅంతా బ్యాంకులో నుంచి తెప్పించాడు. బ్యాంకు దివాలాకు రెండుమూడురోజులు ముందుగా అదృష్ట వశాత్తుగా ఆపైకం తీసికోవలసివచ్చి తీసి డప్పు చెప్పాడు. అటువంటి అదృష్టబలం ఆ కారణంచేత పరాసరి కొన్నాడు ఆయన చాలా అదృష్టవంతు చాలా ఉత్కృష్టబలమే

ఇటువంటి లౌకిక వ్యవహార ప్రపంచంలో అంతా పొంతంగా సవ్యంగా సాగితే, వా అంత మొనగాడు వా అంత ప్రయోజకుడు లేడని ఎవరికివారు అనుకోవడం కలదు అంతే కాదు లోకంకూడా "సర్వేగుణాః కాంచన మాశ్రయంతి" అంటుంది గొప్పగుణాలన్నీ కూడా కాంచనం ఉన్నచోనే ఆశ్రయించుకొని ఉంటాయి అతడే ప్రయోజకుడు, అతడే సమర్థుడు, అతడే బుద్ధిశాలి అని లోకం అంటుంది

* * *

ఇదంతా ఎంగుచేతనంటే, అదృష్టం అనేది అదృష్టం అది దృష్టికి కన్పించనటువంటిది-ఏది అదృష్టమో ఏది దురదృష్టమో అదికూడా అదృష్టమే (కంటికి కన్పించనటువంటిదే)

* * *

అయితే పైచెప్పిన కవిచాడప్ప పద్యంలో అదృష్టం అనే మాట ఉపయోగించలేదు దైవము గలవాడు పెద్దపులికూడా దగ్గరకు వచ్చి మన ఒడలు నాకి ఏమీ చెయ్యకుండా వెళ్లిపోతుంది అన్నాడు. నిజమేనుగనీ, బిడ్డను ఎత్తుకొనిపోయి తోడేలు పెంచిన గాథలున్నాయి దానినే మనము అదృష్టం అంటాము దానినే కవిచాడప్ప దైవం అన్నాడు. ఏమైనప్పటికి దైవంకూడా కంటికికన్పించనివాడే గనుక, దైవం అంటేనే అదృష్టం అదృష్టం అంటేనే దైవం దైవబలం లేకపోవడమే దురదృష్టం అన్నారు.

* * *

దైవబలం ఉన్నంతకాలం యెన్ని ప్రాణగండాలువచ్చినా, యెన్ని దీర్ఘోపవాసాలు చేసినా, గాంధీమహాత్ముని ప్రాణానికి హానికలుగలేదు. నవఖాలీలో ఏకాకిగా తిరిగినా హిందువులను చెండాడిన అవటమహమ్మదీయులెవ్వరూ ఆయనను ఏమీచెయ్యలేదు

* * *

"దైవబలముగలుగని వేళ కలహించి గొట్టె కఱచునురో" ఆయనను హిందువైనవాడు చంపుతాడని ఎవరైనా అనుకున్నారా? అందులో ఒక మహారాష్ట్ర చిత్పావన బ్రాహ్మణుడు ఆయనమీద పగబహించి పట్టపగలు ప్రాణాలు తీయడమూ దైవబలము కలుగని వేళ అది కలహించి గొట్టె కఱచింది.

* * *

ఆత్మబలంలో అపారవిశ్వాసం కలవాడు మహాత్ముడు. ఆత్మబలం అంటే తన సాంతిగుండెనిబ్బరమునే నమ్ముకొని ఉండడం కాదు తానుచేసినది ధర్మమనే విశ్వాసంతోనే ఆయన జీవించాడు ధర్మస్వరూపుడైన భగవంతుణ్ణి, పరమాత్మను ఆయన నమ్ముకొన్నాడు. హా! రాం! హా! రాం" అని ప్రాణాలువిడిచాడు ఆయన నమ్మినది పరమాత్మ బలమే అదే దైవబలం భగవంతుని యిష్టమైతే యెంత దీర్ఘోపవాసానంతరమైనా సేను బ్రతికి మళ్లీ గట్టెక్కి కలవని అన్నాడు.

* * *

అదృష్టమంటేనే దైవబలం అని కవి చాడప్ప చెప్పాడు. అటువంటి అదృష్టబలం ఖాళా ఉంది ఆ కారణంచేత పరాసరి కొన్నాడు ఆయన చాలా అదృష్టవంతు చాలా ఉత్కృష్టబలమే

కొరియా యుద్ధ నిర్వాహకులు

మెక్ ఆర్థర్, వాకర్



కొరియా యుద్ధరంగానికి రెండవదిపా విజయంచేసిన జనరల్ మెకార్థరును అమెరికా అష్టమసైన్యపు ఎనిమిదవ జనరల్ వాల్టర్ హెచ్ వాకరు ఆదరంగా అభినందిస్తున్నాడు.

ధనికులకు విద్యార్థుల బెదిరింపు లేఖలు

హైద్రాబాదులో అరెస్టులు సోదాలు

హైద్రాబాదు, ఆగస్టు 11 "కమ్యూనిస్టులని పేరుపెట్టుకుని పౌరులకు బెదిరింపు ఉత్తరాలు వ్రాసి డబ్బు లాగటానికి ప్రయత్నించే విద్యార్థులు కొందరిని" హైదరాబాదు నగర పోలీసులు అరెస్టు చేశారు ఫలక్‌ఘాట్ కాలేజికి చెందిన 18 ఏళ్ళ విద్యార్థి అబ్దుల్ ఘనీ అనేవాడు అటువంటి బెదిరింపు ఉత్తరం ఒకటి ఒక జాగీర్దారు ఇంటలో పడవేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.

అరెస్టయిన విద్యార్థి ఇంటిని సోదాచేయ్యగా, ఇంకా అనుకున్న వారి ఇళ్ళలో పడవయ్యని బెదిరింపు ఉత్తరాలు, రహస్య రక్షణ్రపమాణాలు, పి ఎమ్ ఆర్, అనే అక్షరాలుగల కాయ్యసీలు, (కమ్యూనిస్టు సెక్యూరిటీ రెస్యులేషన్) సుత్తి, కొడవలి బొమ్మలుగల రెండు పలకలు పోలీసులకు దొరికాయని తెలుస్తున్నది.

ఆ తరవాత ఆ విద్యార్థి స్నేహితులిద్దరిని కూడా అరెస్టుచేసి వాళ్ళ యిళ్లు సోదా చేశారు ఈ పుర్రబాళ్లు ఒక జాగీర్దారు మనవయ్యరూలు ఇచ్చుకోవలసిందని బెదిరిస్తూ పుత్తరం వ్రాశారట. అటువంటి మరొక ఉత్తరాన్ని ఇస్లామిక్ బజారులో ఒక పావుకారు ఇంట్లోపడ వేశారట.

సంపాదకలేఖలు

కొరియాయుద్ధం పేరుతో ధరల పెరుగుదల

ఆర్యా, పార్వతీపురంలో "కొరియా" యుద్ధము పేరుచెప్పి ప్రతివస్తువు రూపాయి యున్నది అయిదురూపాయలకు అమ్ముచున్నారు ప్రజలు చాలా యిబ్బంది పడుచున్నారు. అదియుగాక ముఖ్యంగా రేషను షాపులలో రేషను సరిగాలేదు రెండువారాలకు ఒకసారి "బియ్యం" యిచ్చుచున్నారు అవికూడా సగంమందికే అంగుచున్నవి. గట్టిగా అడిగితే మూసేం తెలియదు, కాపీ ల్దారును అడిగమంటారు పేదవాళ్లు ఉదయం మొదలుకొని సాయంత్రంవరకూ ఉన్నవాళ్ళకు బియ్యం అందడములేదు సరిగదా ఒకరోజుకు సంపాదించుకొను ఆధారములేక ఇటూ అటూ చెడి మలమల మాడిపోవుచున్నారు ప్రభుత్వం యీ విషయాన్ని గురించి తగు శ్రద్ధ తీసుకోవలసిందని కోరుచున్నాను

పార్వతీపురం గొర్లి బలరామస్వామి.

* * *

ఆర్యా, కొరియా యుద్ధం వచ్చిందని చిన్న మరుపటిదినంనుండి వర్తకులు తమవద్ద వున్న సరుకునుదాచి బారియిట్టం వచ్చినట్లు రెట్టుకు రెట్టు ధరలుపెంచి విపరీతమైన ధరలకు అమ్ముకున్నారు. కొరియా యుద్ధం ముందు రేట్లు, యిప్పటిరేట్లు ఉదాహరణకొన్ని:

			ముందు	ఇప్పుడు
సర్గబియ్యం	పి	1-కి	1-8-0	8-8-0
పాలడిబ్బాలు	డ	,,	1-5-0	8-0-0
ఓవల్‌టిన్	బా	,,	8-10-0	5-0-0
దాల్చినచెక్క	పి	,,	8-0-0	12-0-0
ధనియాలు	పి	,,	1-2-0	8-0-0
కర్పూరం	బా	,,	5-0-0	8-0-0
పోదీనా	తు	,,	2 8-0	4-8-0
పాదరసం	తు	,,	0-2 6	0-8-0
మైదా	పి	,,	1-12 0	లేదు
బార్లీ	పి	,,	8-0-0	లేదు

యిట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ఏమాత్రం చర్య తీసుకొన్నట్లు కనుపించదు. ఇలా రోజురోజూ పెరిగిపోతున్న విపరీత ధరలను ప్రభుత్వం వెంటనే చర్యతీసుకొని అరికట్టవలెను. లేకపోతే, సామాన్యుని నిత్యజీవనం బహుదుర్లభమై పోగలదు.

ఏలూరు, పుష్పాల సూర్యనారాయణ.

* * *

ఇంజనీరింగు కాలేజి సీట్లు

ఆర్యా, ఇంజనీరింగ్ వైద్య కళాశాలల్లో కులమును బట్టి కాక యోగ్యతనుబట్టి విద్యార్థులకు ప్రవేశమీయ వలెనను హైకోర్టుతీర్పు బాధితుల కానందము కలగించినది. కాని హైకోర్టు కెక్కిన శ్రీనివాసన్ అను విద్యార్థికి మాత్రమే ప్రవేశమిచ్చి తక్కిన వారి విషయమై యవసరము వచ్చినపుడు యోజించుమని ప్రభుత్వపక్షమున ప్రచార మంత్రిచెప్పినట్లు పత్రికలలో వెలువడుటచే గుండె లో తాయి పడినట్లైనది.

అవసరమని చెప్పుటలో బాధితుడగు ప్రతి విద్యార్థియు కోర్టు కెక్కవలెననియా? లేక ఏ ఎస్ ఎల్ ఏ లద్వారనో ప్రభుత్వము వారికి ఒత్తిడి తేవలెననియా యభిప్రాయము? అట్లనుచూ నిట్లు చేయ చాలమందికి దుస్సాధ్యమనుట బహిరంగ రహస్యమే! ఇది యేపద్ధతి యనుచో హైకోర్టు ఉత్తరువును ప్రభుత్వమువారు ఆదరణలో పూర్తిగానుండరనియే భావింప వచ్చునా?

ఇంతకు శ్రీనివాసనుకు వచ్చిన మార్కులెన్నో తెలియదు అనంతపురము జిల్లా మండి ఈ కూరి ఇంజనీరింగ్ కాలేజికి కలగురు బ్రాహ్మణ విద్యార్థుల నేరికొనియుండిరి. అందులో నొకడు సీటు వదలు కొన్నానని లిఖిత పూర్వకముగా తెల్పుకొన్నాడు ఇంటరులో 625 మార్కులు వచ్చిన మతొక విద్యార్థి ప్రాత కమ్యూనల్ జి ఓ ప్రకారము గాని కోర్టుతీర్పు ప్రకారముగాని తనకే యీ సీటు వచ్చునని వేచియున్నాడు అనంతపురము కాలేజీలో ఇంటరులో I కర్గతిలో నుంతీర్ణులైన విద్యార్థులలో నితడు మొత్తము మార్కుల బట్టి చూచిన 4 వ వాడైనను ఇతనికంటె తక్కువగా 606 మార్కులు వచ్చిన విద్యార్థికి సీటు నిచ్చినారు

ప్రజాసామాన్యమునకు న్యాయము చేకూర్చెదమని కంకణం కట్టుకొని మాటిమాటికి బహిరంగముగా ప్రకటించుచున్న కాంగ్రెస్ మంత్రులు ఈ విద్యార్థికిపుడైన న్యాయము సమకూర్తురా? లేక యీరిపబ్లిక్ ప్రభుత్వపు దినములలో గూడ బలము గల వానిది నోరు గలవారిది మాత్రమే మాటచెల్లు వనిపింతురా?

ఇట్టి విద్యార్థు లింకను ఎంతమంది గలరో? ఈ నెలలో జరుగుచున్న శాసనసభా సమావేశములలో చాలమంది సభ్యులు కులతత్వ విధానమును నిరసించినట్లు పత్రికలలో వచ్చినది వారైన ఈ యంశమున ప్రభుత్వము వారిని సరియగు మార్గమున పెట్టుదురని నమ్మవచ్చునా! రాముడు రాకైన రావణుడు రాకైన నొకటేయను సామెత యీ సందర్భమున జ్ఞప్తికి వచ్చుచున్నది.

అనంతపురం 'హితవాది

* * *

9-వ తేదీన ఆంధ్రపత్రికలో "ఆంధ్రలో రజకుని ఆర్థికవిధానము" అను సంపాదక లేఖలో చిరుగు, నుగ్గు కొట్టినంగకు గదికి 1-0 0 అనట్టకు ఒదులు 11 రూపాయలుగా పడినది పాఠకులు గమనించవలెను.

మద్రాస్ వార్తలు

బొబ్బిలి మునిసిపాలిటీ

మదరాసు ప్రభుత్వంవారు విశాఖజిల్లాలో బొబ్బిలి గుణదలవలస, జగన్నాథపురములు కలిపి బొబ్బిలి మునిసిపాలిటీ యేర్పాటుచేయదలచిరి అక్షేపణ లున్నవారు ఆయా జాబాలలోగా గవర్నరుగారికి తెలుపుకోవచ్చునని గజటులో ప్రకటించిరి

క్యూ విస్టుల విడుదల

కాకుమర్తి రామకృష్ణయ్య, బొమ్మకంటి వంకటప్పయ్య, జాఖరి వీరరాఘవయగ, కంధరు బాలకోటయ్య, కృష్ణజిల్లా ఖైదులు తమపూచీకోరి పూచీకత్తు వ్రాసియిచ్చినందున ప్రభుత్వంవారు విడుదలచేసిరి

విజయవాడ మునిసిపల్ కమీషనర్‌కు సెలవు

విజయవాడ, ఆగస్టు 12 ఈ నగర మునిసిపల్ కమీషనర్ ఎస్ కృష్ణయ్యచెట్టిగారికి ప్రభుత్వము 2 నెలలు సెలవు ఇచ్చినట్లు తెలిసింది. ఈ కాలంలో వీరి స్థానే ఎం ఎ రహిమాన్‌ను నియమించారు. (స్వ వి)

వయోజనవిద్యా శిక్షణ

వయోజన విద్యఉపాధ్యాయ శిక్షణతరగతి విద్యాశాఖ డైరక్టరు కార్యాలయమున వందురువారంనాడు, డిప్టి డైరక్టరు ప్రారంభించిరి 40 మందికి ఏర్పాటుచేయగ 31 మందిచేరిరి వీరికి 40 రోజులు శిక్షణ ఒపంగబడును మొదటిజట్టువారు 22 మంది ఉత్తీర్ణులయి వెడలిరి వారు మదరాసులోగాని యితరచోట్లగానివయోజన విద్యాకేంద్రాలు స్థాపించగలరు

15-వ తేదీ సెలవు

స్వాతంత్ర్య దినమువాడుదినధర్మత్యంగల పనివారికిగూడ జీతాలతోగూడ సెలవోసంగవలెననిస్థానికసంస్థలకు మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి

విశాఖజిల్లా విభజన ఈ 15-నే!

జిల్లా కలెక్టరుకు ప్రభుత్వ ఉత్తరువు

విశాఖపట్నం, ఆగస్టు 12 ఈజిల్లా విభజనకు ఆగస్టు 15 వ అమలుజరుపవలసిందిగా, ప్రభుత్వంవద్దనుంచి జిల్లా కలెక్టరుకు టెలిగ్రాఫ్‌ద్వారా ఉత్తరువు వచ్చినట్లు తెలిసింది

ఆరోజున న్యాయ, పరిపాలనాశాఖల విభజనతో పాటే ఈ విభజనకూడా అమలు జరుగుతుంది. (స్వ వి)

చిర్నపల్లిరాజాసాహిబ్ గారిభవన దహనం

కమ్యూనిస్టులుదోచుకున్న లక్షరూ ఆస్తిగ్రామస్థు లకుషంపకం

సికింద్రాబాదు, ఆగస్టు 11 నిజామాబాదు జిల్లాలో, చిర్నపల్లి గ్రామంమీద కమ్యూనిస్టుముఠాఒకటి ఆగస్టు 5 వ దాడిచేసి గ్రామపురాజాసాహిబ్ రామలింగారెడ్డిగారి భవనాన్ని దగ్ధంచేశారని ఒకవార్త తెలుపుతున్నది ధగ్ధంచేసేముందు భవనాన్నిదోచుకునిఆసంపదను యావత్తు గ్రామస్థులకు పంచిపెట్టారుట రాజాసాహిబ్ గారికి లభించినసమస్త లక్షరూ లవరకూ ఉంటుందని అంచనా వెయ్యబడింది.

గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ పంచాయత్ ఎన్నికల పరిసమాప్తి

పాటిల్ ప్రతినిధుల వివరణ

గుంటూరు, ఆగస్టు 11 ఈజిల్లా అంతటా అన్ని పోలింగు కేంద్రాలలోనూ 9 వ తేదీ సాయంత్రానికి ఎన్నికలు అయి, ఫలితాలు వెల్లడిఅయినవని ఎస్ కె పాటిల్ నియమించిన పరిశీలకులు బి కర్మ, ఎం ఠాకర్ నీ తెలియచేశారు వీరున్నూ, ఆం తా కాంగ్రెస్ కార్యదర్శి ఓబులరెడ్డిగారున్నూ జిల్లా అంతటా చూసి గత రాత్రి ఇక్కడికి వచ్చారు అక్కడక్కడ ఒకటి రెండు స్వల్ప సంఘటనలు తప్పితే అన్నిచోట్లా అంతా ప్రశాంతంగా జరిగిందన్నారు.

జిల్లా మేజిస్ట్రేటు ఇంజంక్షన్ ఉత్తరువు ఇస్తే రిటర్నింగు ఆఫీసర్లు ఫలితాలెల్లా ప్రకటించారని అడగగా, ఆ ఉత్తరువు పోలింగు ఆఫీసర్లకు అందేలోగానే, నిర్ణీత సమయానికి ఫలితాలు ప్రకటితమైనాయన్నారు

జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువును ఉపసంహరించవలసిందిగా ఒక వర్గంవారు పిటీషను దాఖలు చేయనట్లు తెలిసింది

కర్మ, ఓబులరెడ్డిగార్లు కడపజిల్లా.

రేపల్లె తాలూకా ఇసుకపల్లెలో కోట్లాట

రేపల్లె, ఆగస్టు 10 ఈ తాలూకా కాంగ్రెసు పంచాయతీ ఎన్నికలు, రిటర్నింగు ఆఫీసరు కరుణాకరం క్రిష్ణమూర్తిగారు నిన్న జరిపించినాగు. అన్ని పంచాయతీలలోను ఎన్నికలు జరిగినవి. ఈ ఎన్నికల పర్యవేక్షణకై ఏ ఐ సి సి సూపర్ వైజరు కర్మ గారికేసి లక్ష్మీనారాయణగార్లు తదితరులు వచ్చారు ఇసుకపల్లి గ్రామములో రెండు ముఠాల తగాదాలవల్ల మేకా లక్ష్మయ్య తదితరులకు దెబ్బలు తగిలినవి. జిల్లేపల్లి గ్రామములో కాగితములు దొంగతనపోయినట్లు తెలియవచ్చినది ఎన్నికలు పూర్తిచేసుకొని సాయంత్రము రిటర్నింగు ఆఫీసరు గారు వచ్చు సరికి దెబ్బలతిన్న మేకా లక్ష్మయ్య వగయిరాలను చూపారు రాత్రి గం 8 10 నిమిషములకు ఎన్నికలను ఆపుచేయవలసినదిగా పోస్టుద్వారా తెలిగ్రామున్నూ, రాత్రి 9 గంటలకు కోర్టుద్వారా ఇంటరిమ్ ఇంజంక్షను ఆర్డరు రిటర్నింగు ఆఫీసరుగారికి జారీ అయినవి. ఆ ఉత్తరువులు వచ్చుసరికి గ్రామ పంచాయతీలకును, రేపల్లె భట్టిప్రోలు పట్టణ కాంగ్రెసులకున్నూ, గెలుపొందినవారి పేర్లు ప్రకటించినట్లు క్రిష్ణమూర్తిగారు తెలిపారు

ప్రొద్దుటూరులో రాజీ పరిష్కారం

ప్రొద్దుటూరు, ఆగస్టు 12 ఈ పట్టణ తాలూకా కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికల సందర్భపు తగాదా, పాటిల్ ప్రతినిధి కర్మగారు సూచించిన రాజీ ప్రకారం పరిష్కారం అయింది. వారు నిన్న ఉదయం ఇక్కడికివచ్చి ఉభయ పక్షాలతోనూ సంప్రదించారు ఎన్నికలు జరగనే అక్కర్లేదన్న వారిసూచనకు ఉభయ పక్షాలు వొప్పుకొన్నవి.

ఈ దిగువవారు ఈ పట్టణానికి పోటీలేకుండా ఎన్నికైనట్లు ప్రకటించారు పి. ఎర్రమునిరెడ్డి, ఎస్ లక్ష్మీరెడ్డి, కొప్పరపు సుబ్బారావు, గజ్జల కృష్ణమూర్తి, ఆసం సంజీవరెడ్డి జంకా వెంకటసుబ్బయ్య, సీపాల సుబ్బరాయుడు, షేక్ బహదూర్, షేక్ నూరున్నూరు, దంబే శేషవర్మ, పాలగిరి సుబ్బారెడ్డి, పోమల జాగిరెడ్డి, పోమిశెట్టి కృష్ణమూర్తిచెట్టి, కాశెట్టి చిన్న వెంకటసుబ్బయ్య, సంగంశెట్టి చిన్నరామయ్యగార్లు.

జమ్మలమడుగు పట్టణ ఎన్నికల ఫలితాలు

జమ్మలమడుగు, ఆగస్టు 9 ఈ పట్టణ కాంగ్రెస్ మొదటి పంచాయతీకి ఈ దిగువవారు ఎన్నికఅయారు కె జానకీనారాయణమ పెయ్య, అరవేటి మద్దన్న, బి సి కొండప్పగార్లు.

రెండవ పంచాయతీకి ఈ దిగువవారు ఎన్నిక అయారు తాతిరెడ్డి జానకీనారాయణరెడ్డి, పోచిన సూదేవరెడ్డి, యు. జానకీనారాయణరెడ్డి, డి. వి రామచంద్రరావు, పాడు పెద్దవెంకట కొండయ్య, పన్న పెద్దసుబ్బరాయుడుగార్లు

ఏలూరు తాలూకాలో ఎన్నికైనవారు

ఏలూరు, ఆగస్టు 10 ఈ తాలూకాలో ఈ దిగువ కాంగ్రెస్ పంచాయతులకు ఆయా వ్యక్తులు ఎన్నికైనారు

పెదవేగి మూల్పూరు వెంకటసుబ్బయ్య, పర్వతినేని చినలక్ష్మయ్య, కందుల పాపారావుగార్లు

కొప్పాక కాయల చినమార్జాలయ్య, మాట్లా ప్రేమానందం, పిట్టా సోమయ్య మొదలినేని రామయ్య, చళ్ళపల్లి పుల్లయ్య పసుపులేటి శ్రీరాములు, కొఠారు వెంకయ్య కొఠారాజు వెంకటనారాయణగార్లు

జగన్నాథపురం: కండెపు సుబ్బారావు బులుసు సత్యనారాయణ, చిలకలపూడి వెంకటరత్నంగార్లు. (స్వ వి)

మార్టేరు

మార్టేరు, ఆగస్టు 10 ఈగ్రామ కాంగ్రెసు పంచాయతీకి 16 మంది అభ్యర్థులు నిలబడారు ఈగ్రామ పంచాయతీ పరిధిలో రాజీపడితే క్రింది వారిని పంచాయతీ సభ్యులుగా ఎన్నుకొని జాబితా జిల్లా కాంగ్రెసు కార్యదర్శి నడింపల్లి తిరుపతిరాజు గారికి పంపేటట్లు తీర్మానించారు తెలిసింది.

ద్వారంపూడి బసిరెడ్డి, వెలగల కొండారెడ్డి, మల్లిడి సత్యం, గాదె శ్రీరాములు, గాదె బ్రహ్మానందరావు, కర్రి వెంకటరెడ్డి, జాత్తిగ పాపేబు కట్టి, త్రిపుర సుబ్బారావు గార్లు స్వ వి.

ద్రాక్షారామ

ద్రాక్షారామ, ఆగస్టు 10. ఈగ్రామ కాంగ్రెసు పంచాయతీ 6 పీట్లకు 16 అభ్యర్థులు పోటీచేసి ఈ దిగువవారు గెలిచారు మీర్జా బాకర్ బేగ్ బాయుడు, సున్న కామరాజు, పాలీకృష్ణమూర్తి, కొర్ర సత్యనారాయణరావు, ముక్కరపడ వెంకటస్వామినాయుడు, కళ్లేపల్లి రామమూర్తిగార్లు

విజయవాడలో 7 పంచాయతుల ఎన్నికల శాశ్వత వాయిదా

విజయవాడ, ఆగస్టు 12 ఈ పట్టణంలోని 2, 3, 8, 9, 10 18, 19 వార్డుల కాంగ్రెసు పంచాయతులు ఎన్నికల ఫలితాల ప్రకటన శాశ్వతంగా వాయిదాపడుటతో ఇక్కడి ఎన్నికలు ముగిసినట్లు ప్రకటితమైనది ఇప్పుడున్న పంచాయతీదారుల సంఖ్య ప్రతినిధిని ఎన్నుకోవడానికి తగినంత ఉన్నదని భావిస్తున్నారు.

గత రెండు సంవత్సరాలనుంచీ ఇక్కడ ఎన్నిక అయిన కాంగ్రెసు సంఘంలేదు ఈసారి కొంతవరకైనా ఎన్నిక అయి సంఘం ఏర్పడుతుంది

నాగాయలంక ఎన్నికలు

దివితాలూకా నాగాయలంకలో ఎన్నికలు రేపు జరుపవలెనని ఉత్తరువైంది రెండు వర్గాల తాలూకు జాబితాలను న్యాయమైనవిగా ఎంచి, ఎన్నికలు జరుపవలెనని నిశ్చయించారు

అమలాపురం, నందికొట్కూరు, (కర్నూలు) సులూరులలో (అనంతపురం) ఎన్నికలు రేపు జరుగుతాయి. (స్వ వి)

ఏలూరు పట్టణ పంచాయతీ ఎన్నికలు

రిటర్నింగ్ ఆఫీసర్‌పై దౌర్జన్యం

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, ఆగస్టు 12 పశ్చిమ గోదావరి జిల్లాలో కాంగ్రెస్ పంచాయతీఎన్నికలు జరపటానికివచ్చిన ఎస్ కె పాటిల్ ప్రతినిధులు కె. కె మంత్రి, ఎస్ జె తోషీ మకాము చేస్తున్న స్థానిక మునిసిపల్ ట్రాన్సిలర్సు బంగళాలో గతరాత్రి ఒకవిచిత్రసంఘటన జరిగింది

మంత్రి, తోషీలు సుమారు 10, గంటలప్పుడు ఓట్లులెక్కిస్తూండగా వీరమారుసేని వెంకటనారాయణగారు అక్కడికి వచ్చి పట్నంలో 12 13వార్డుల నియోజక స్థానం ఫలితాలు చెల్లనిదించవలసిందని కోరారు. ఈనియోజక స్థానం విషయం అంతకు ముందు తగాదావచ్చింది మంత్రిగారు ఫలితాలు ప్రకటించవప్పుడు అక్కడ ఏలూరుపట్టణ రిటర్నింగు ఆఫీసరు ములుకుట్ల పురుషోత్తంగారు ఉన్నారట వెంకటనారాయణగారు తోపాద్రక్తుడై పురుషోత్తంగారు అన్యాయం చేశారని ఆరోపించారట అదే సమయంలో పురుషోత్తంగారి పనుక నిలబడివున్న ఒకరు పురుషోత్తంగారిని పిడుగుమీద, తలపై బాదూడు వాలుగుసార్లు కొట్టారు. పురుషోత్తంగారు తెలివితప్పి పడిపోయారు మంత్రిగారు శోక్యం చేసుకొని, శాంత పరిచారు.

ఈ సంఘటనవల్ల పోలీసు పిబ్బందీని సహాయం కోరించుకొన్నారు పోలీసు కాపలాతో లెక్కింపు ఇవ్వాళ కొనసాగుతోంది.

పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ వర్గాల బలాబలాలు

ఏలూరు, ఆగస్టు 12 పంచాయత్ ఎన్నికల ఫలితాలనుబట్టి, తమవర్గానికి మూటికి కర్ర స్థానాలు లభించినవనీ, రాష్ట్రకాంగ్రెస్ సంఘంలో ఈజిల్లా కుంకే 15 స్థానాలలో 13 13 తమ వర్గానికి లభిస్తవనీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి వర్గానికి చెందిన ఒక ప్రముఖుడు అన్నాడు. (స్వ వి)

ట్రాముపనివారి సమ్మె

మదరాసు, ఆగస్టు 12 నేడు ట్రాముపని వారంతామధ్యాహ్నం ఫిల్లుపనికి రాక అకస్మాత్తుగ సమ్మె కట్టారి ఒకపనివాడు టీ త్రాగుటకు పోయి రేళకు రానందున, వానిని యజమానులు సస్పెండు చేసిరి దానికి నిరసనంగా పనివారంతా సమ్మెకట్టారి

సమ్మె ఇంకా సాగేసూచన

మద్రాసు, ఆగస్టు 12 మద్రాసులో నేటి మధ్యాహ్నం ప్రారంభమైన ట్రాము పనివారి సమ్మె ఇంకా జరుగుతుందని తెలుస్తున్నది అసిస్టెంటు లేబరు అధికారి, డిప్యూటీ పోలీసు కమీషనరు మున్నగు అధికారులు కార్మికులతో సంప్రదింపులు జరుపుతున్నారు పనిలోకివస్తే తొలగింపబడిన ఇద్దరి విషయమూ ఆలోచిస్తామని అధికారులు, ఆవిషయం ముందు తేలిస్తేగాని పనిలోకి రామని కార్మికులు అంటున్నట్లు తెలుస్తున్నది.

చాకలిపేటలో ఉత్తర మదరాసు మహిళాసంఘము నందు (216 తిరువత్యూరు హైరోడు నందు, 18 తేదీ సాయంత్రం 5 గం. హిందీపరీక్షలు సంగీత పరీక్షలం దుత్తీర్ణులయిన వారికి సర్టిఫికేటు లిచ్చు సభజరుగును పిస్టరు సుబ్బలక్ష్మి అధ్యక్షత వహించును

15 తేదీ స్వాతంత్ర్య దినమున కానిమరలైబ్రరీ, మ్యూజియము మూసివేయబడును.

లాయకాలీపైనా, అతని పరారీకి కుమ్మక్కిచ్చిన వారిపైనా కేసుల కొట్టివేత

'ఫుల్ బెంచి' తీర్పు పూర్తిపాఠం

హైదరాబాదు ఆగస్టు 11 హైదరాబాదు మాజీప్రధాని మీర్ లాయకాలీ పైన, అతని పరారీకి తోడ్పడినవారి 17 గురిమీద హైకోర్టులో విచారణ చేయబడిన కేసును కొట్టివేస్తూ 'ఫుల్ బెంచి' జడ్జీలు తీర్పునిచ్చారు

ప్రధాన న్యాయమూర్తి ఆర్ ఎన్ జాయక్ తమతీర్పులో ఇలాగన్నారు

"భారత రాజ్యాంగం అమలులోకి రావటానికి ముందు నిజాంసరిగా అధికారులను బట్టి హైదరాబాదు రెగ్యులేషన్ జనవరి 26 వరకూ న్యాయ సమ్మతమైన దేనని పిటీషనర్ల తరఫు వారు (అంగీకరించారు. రెగ్యులేషను లోని 2, 3, 4 సెక్షన్లు రాజ్యాంగ నియమాలకు విరుద్ధమైనవి కావటంవల్ల జనవరి 26 తర్వాత అవి అమల్లో ఉండటానికి వీలులేదని అడ్వకేటు జనరల్ కూడా అంగీకరించారు తత్ సెక్షన్లు లాయకాలీ నిర్బంధానికి అనుకూలమైనవి

ఈ విధంగా అంగీకరించటంవల్ల—హైదరాబాదు రెగ్యులేషను రాజ్యాంగంలోని 22 వ సూత్రానికి విరుద్ధంగా ఉన్నదని, 22 వ సూత్రం 4 వ క్లాజులో చెప్పబడినట్లు నిర్బంధమును 3 నెలలకే పరిమితం చేస్తూ రెగ్యులేషన్‌లో ఏమీ ఏర్పాటు లేదని, కనుక అది రాజ్యాంగవిరుద్ధమనీ, పిటీషనర్లు చేసిన వాదనసమర్థించే నేమీ చెప్పవలసిందిలేదు

22 వ సూత్రం 4 వ క్లాజు ప్రకారం సలహాసంఘమును జేన్నీ నియమించలేదు 5 వ క్లాజు ప్రకారం కారణాలు చూపించటానికి రెగ్యులేషన్‌లో ఏర్పాటేమీ చెయ్యలేదు 226 వ సూత్రానికి విరుద్ధంగా కోర్టువారి అధికారం లాగివెయ్యబడింది

ఈ కారణాలవల్ల ఇప్పుడు నిర్ణయించవలసిన విషయ మేమిటంటే—రెగ్యులేషన్ రద్దయిన తర్వాత కూడా లాయకాలీని నిర్బంధించటం న్యాయ సమ్మత మవుతుందా? అన్న ప్రశ్న

లాయకాలీ పరారీ అయిన రోజున అతని నిర్బంధము అక్రమమైన పక్షంలో—పిటీషనర్లు ఒక వేళ అతని పరారీకి తోడ్పడి నప్పటికీ (కానివారు తోడ్పడలేదు) అది నేరం క్రింద పరిగణించటానికి వీలులేదని అడ్వకేటు జనరల్ అంగీకరించారు

క్రింది కోరులో ప్రభుత్వం తరఫున—లాయకాలీ నిర్బంధించ బడలేదని, అతని సంచారాన్ని అరికట్టటం మాత్రమే జరిగిందని చెప్పబడింది లాయకాలీ సంచారమును కేవలం అరికట్టడం మాత్రమే జరిగిందని అలా అరికట్టటం రాజ్యాంగంలోని 19 వ సూత్రాన్నిబట్టి అక్రమం కాదనీ క్రింది కోర్టువారు వాదించారు అరికట్టటానికి, నిర్బంధించటానికి గల తేడాను గూర్చిగాని, అరికట్టటాన్ని రాజ్యాంగం ఎంత వరకూ ఒప్పుకుంటుందని గాని నే నిప్పుడు చెప్ప నవసరంలేదు క్రింది కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ చేయబడిన వాదనమూడా నేను తిరస్కరించ నవసరం లేదు ఎందుకంటే అడ్వకేటు జనరలు ఆ తీర్పును విడిచిపెట్టి, లాయకాలీని నిగ్రహించటం నిర్బంధమేనని వప్పుకొన్నారు ఆయన ఒప్పుకోక పోయినా నేను దాన్ని నిర్బంధంగానే పరిగణిస్తున్నాను ఎందుకంటే—పోలీసు ఇన్స్పెక్టరు జనరలు ఎ. వి. పాత్రోగారి ఉత్తర్వులోని మాటలనుబట్టి, అతర్వాత వచ్చిన బి జి కె ట్లీ గారి ఉత్తరాన్ని బట్టి, మిలిటరీ గవర్నరు కె ఎన్ కాథురీ 1949 ఆగస్టు 4 వ రాబర్టన్సన్ (కె. సి) కు ఉత్తరంవ్రాస్తూ, "హాఫ్ అరెస్టు", "డిటెన్షను" అనే మాటల మధ్యపయోగించటంబట్టి, లాయకాలీ ఇంటి చుట్టూరా పోలీసుకాపలా ఉండటంబట్టి నేనలా పరిగణించుతున్నాను.

మీర్ లాయకాలీ నిర్బంధం 'మామూలు నిర్బంధ' మనీ, జనవరి 26 తర్వాత అది రాజ్యాంగంలోని 22 వసూత్రం 3 వ క్లాసు ప్రకారమూ, గడువులోగా అతనిని మేజిస్ట్రేటువద్ద హాజరుచేయవలసిన హైకోర్టు వద్ద హాజరుచేయవలసిన క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారమూ న్యాయ విరుద్ధమనీ, పిటీషనర్ల తరఫున అడ్వకేటు వాదించారు లాయకాలీపై నేరారోపణ లేమీ లేనందున అది శిక్షానిర్బంధం కాదని రెగ్యులేషన్‌లో ఏర్పాటులేనందున అది ప్రివెన్టివ్ నిర్బంధంకూడా కాదని, రెగ్యులేషన్ ఉద్దేశాలతములో ప్రివెన్టివ్ నిర్బంధం కోసమని స్పష్టంగా చెప్పిఉండాలనీ పిటీషనర్ల అడ్వకేటు వాదించారు.

అడ్వకేటు జనరల్ కూడా లాయకాలీ నిర్బంధం 'మామూలు నిర్బంధం' కాదని, మామూలునిర్బంధం అరెస్టుఅయిన తర్వాత జరిగేపని అనీ, ఆ తర్వాత అతనిని మేజిస్ట్రేటువద్ద హాజరు చేయవలసి ఉంటుందని ఒప్పుకున్నారు

ప్రివెన్టివ్ నిర్బంధం కాదని పిటీషనర్ల అడ్వకేటు చెప్పిన మాటను నేనొప్పుకోను నిజాంకుగల పూర్తి కాపన నిర్మాణాధికారాలవల్ల మిలిటరీ గవర్నరు రెగ్యులేషను జారీ చేశారు. సంస్థానంలో చాలా ప్రమాదస్థితి ఏర్పడిఉన్నప్పుడు ప్రభుత్వం ఈ రెగ్యులేషను జారీ చేయవలసి వచ్చింది పిటీషనర్ల న్యాయవాది అన్నట్లు దీనివల్ల ప్రభుత్వానికి విస్తృతాధికారాలు వచ్చాయి. రెగ్యులేషనులోని అధికారాలు శిక్షా నిర్బంధానికి, ప్రివెన్టివ్ నిర్బంధానికి కూడ వర్తిస్తాయి ఉద్దేశాతంలో చెప్పబడిన "ప్రజా క్షేమమును, ప్రజల ప్రయోజనాలను కాపాడుట కు" అనేమాటలవల్లా, శత్రువు నిర్బంధించటానికి అధికారులకు అధికారమిస్తూ చేసిన ఏర్పాట్లవల్ల కూడా ఈ విషయం బలపడుతుంది రాజ్యాంగం ఇప్పుడు కోరిన నిబంధనలన్నీ ఆ రెగ్యులేషనులో ఉంటాయని అశించటం అనవసరం జనవరి 26 కు ముందుగల న్యాయ చట్టం ప్రకారము నిజాను నేరారోపణగాని విచారణగాని లేకుండానే | శిక్షా నిర్బంధం విధించే అధికారం కలిగి ఉండేవారు అంగవల్ల హైదరాబాదు రెగ్యులేషన్ ప్రకారం లాయకాలీ నిర్బంధం శిక్షా నిర్బంధం, ప్రివెన్టివ్ నిర్బంధంకూడా అయి ఉండవచ్చును కానిఅడ్వకేట్ జనరల్ అదిశిక్షానిర్బంధం కాదని ఉద్ఘాటించి చెప్పారు అంగుచేత అది ప్రివెన్టివ్ నిర్బంధమా కాదో చూడవలసి వుంది,

గ్వాలియర్‌లో తిరిగి అశాంతి కత్తిపోట్లల్ల ఇద్దరి మరణం

కర్ఫ్యూ పొడిగింపు

గ్వాలియర్, ఆగస్టు 12 గత 30 గంటలలోనూ ప్రశాంతంగావున్న గ్వాలియర్ పరిస్థితిలో తిరిగి అశాంతి ప్రారంభమైంది ఇద్దరు కత్తిపోట్లవల్ల మరణించారు కర్ఫ్యూ, పోలీసు పహరా అమలులోనే వున్నవి.

9, 10-వ తేదీలన జరిగిన పోలీసుకాల్పుల ఫలితంగా మొత్తం 9 మంది మరణించారు తుపాకీ పేల్చడంలో జరిగిన అసంకల్పిత ఒక పోలీసు కానిస్టేబుల్ కూడా మరణించాడు. మొదటిరోజు కాల్పులవల్ల గాయపడిన విద్యార్థులలో నొకరుడు మరణించాడు మధ్యభారత ప్రభుత్వం కర్ఫ్యూ ఉత్తర్వును రేపు ఉదయం 6 గంటలకూ పొడిగించారు

కేంద్ర ఉద్యోగి విచారణ

భారత ప్రభుత్వ హోంశాఖ అధికారిని పోలీసు కాల్పులపై విచారణ జరపడానికి నియోగించబోతున్నట్లు తెలుస్తున్నది బి పి మీనన్ గారు విమానంలో ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు ప్రముఖ ఉద్యోగుల సందర్శనీ వీరు సమావేశపరిచి సంప్రతించారు

సెవూల్‌కు ఉత్తర కొరియన్ రాజధాని మార్పు

టోకియో, ఆగస్టు 12 ఆగస్టు 15 నాటికి ఉత్తర కొరియన్‌లు తమ రాజధానిని ప్యాంగ్యాంగ్ నుంచి సెవూల్‌కు మార్చాలని ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఈ విధంగా చేయడం ద్వారా ఉత్తర దక్షిణ కొరియాల ఐక్యతను, తమ విమోచన విధానాలను ప్రపంచానికి చాటాలని వీరి అభిప్రాయమైనట్లుగా భావించబడుతున్నది.

నెహ్రూ సూచనలు: భద్రతామండలిలో అమెరికా ప్రతినిధి ప్రశంస

1-వ పేజీ తరువాయి

రక్షించి స్వాతంత్ర్యం ఐక్యతా, శాంతి లభించేట్లు చేస్తానని ఐక్యరాజ్యసమితి పూనుకున్నది దురాక్రమణను ఉపేక్షించటం, పాసుభూతి చూపటం, తోడ్పడటం అనేది కేవలం పశుత్వాన్నే చాటుతుంది ప్రపంచంలోని అగ్రరాజ్యాలన్నిటిలోనూ కొరియాలో దురాక్రమణను నిరసించనిది ఒక్క రష్యామాత్రమే"—ఈ విధంగా ఆస్టిన్ మాట్లాడాడు.

జూన్ 28 వ తేదీన భారత ప్రతినిధి బి ఎన్ రావ్ చెప్పిన మాటల సమర్థించే అమెరికా "ఉత్తర కొరియాదురాక్రమణను నిరసించాలన్న ప్రతిపాదనను చేసినదని కూడా ఆస్టిన్ అన్నాడు జూన్ 28 తేదీన బి. ఎన్ రావ్ అన్నమాటలు ఇవి—"ఇప్పటికైనా ఉత్తర కొరియనులు 25 తేదీ భద్రతామండలి చేసిన తీర్మానాన్ని—ఇప్పటికి ప్రపంచపు తీర్పు ఏమిటో విన్నారు కనుక—పాటిస్తే కొరియాను చాలా అనవసర కష్టాలనుంచి తప్పించిన వారవుతారు"

బి. ఎన్ రావ్ 4 సమావేశాలనుంచీ హాజరు కావటంలేదు. అంతకు క్రితం హాజరైన కడపటి సమావేశంలో మాట్లాడుతూ "దక్షిణకొరియాను దురాక్రమణ అవ్యాజీంచాలని భద్రతామండలి జూన్ 25 వ తేదీన చేసిన తీర్మానం ఇంకా చెల్లుతుంది" అని అన్నాడు. దానికి భిన్నంగా ఆయన అభిప్రాయం వెల్లడించేవరకూ ఆయన వ్యాఖ్య అట్లాగే ఉంటుంది. ఈ వ్యాఖ్యను ఆధారంగా చేసుకునే, పశ్చిమరాజ్యాలు అధ్యక్షుడు మాలిక్ వెంటనే ఒక రూలింగు ఇవ్వాలని త్వరచేడుతున్నది

మాలిక్ వాళ్ళకు సమాధానమిస్తూ భద్రతామండలిలో ఏర్పడ్డ పరిస్థితులవల్ల తాను రూలింగు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నట్లు తెలియజేశాడు

జూన్ 25 వ తేదీ సమావేశంలో చైనా, రష్యాలు పాల్గొనలేదు కనుక అది అక్రమ సమావేశమని మాలిక్ చర్చల సందర్భంలో స్పష్టపరిచాడు

పాకిస్థాన్‌పై కొండజాతుల తిరుగుబాటు

(1-వ పేజీతరువాయి)

శిక్ష విధించబడుటట

ఒక గడువులోగా అహమ్మద్ జాయ్, వజీర్ తెగవారు తమ ఎర (ఫక్తూన్) కొండాలన్నిటినీ దింపి పాకిస్తాను అధికారుల వశం చేయకపోతే విమానాలతోనూ, కాల్బలాలతోనూ దాడిజరుగుతుందని పాకిస్తాను హెచ్చరిక చేసిందు కాని అహమ్మద్ జాయ్ తెగవారు ఈ ఉత్తరువులను లక్ష్యపెట్టలేదు తమ శరీరంలో రక్తపుచుక్క ఉన్నంతవరకు వారు స్వాతంత్ర్యంకొరకు పోరాడ సంసిద్ధులై ఉన్నారు

షరీఫ్‌పై విమానదాడి

కేంద్ర ఫక్తూనిస్తాన్‌లోని షరీఫ్ గ్రామంలో జిర్గా (సమావేశం) జరగనున్నదినముంగా తెలిసి జూలై 26 వ పాకిస్తాను విమానాలు ఆ గ్రామంపై బాంబులు వేసినవనీ, దాని ఫలితంగా కొన్ని ఇళ్లు నాశనమైనవనీ సమావేశం కొద్దీ గంటల ముందుగా అయిపోవడంచేత ఎవరూ గాయపడలేదనీ కాబూల్ రేడియో తెలుపుతున్నది.

ధరల పెరుగుదలను అరికట్టేందుకు శాసనం

1-వ పేజీ తరువాయి

నూలుబస్త్రాలకు సంబంధించిన చట్టం కింద చేయబడే ఉత్తరువులను ఉల్లంఘించిన వారికి మూడేళ్ళవరకు ఖైదూ, జరిమానా విధించబడి వారిసొత్తు స్వాధీనపరచుకొనబడుతుంది

ఆహార పదార్థాలవిషయంలో కూడా నేరస్థులు పైవిధంగానే శిక్షపొందుతారు గాని జైలుశిక్షా సొత్తు జప్తూ న్యాయంగా అవసరంలేదని తోచిన కేసులలో జడ్జీలు ఆ విషయం తీర్పులో పేర్కొనవచ్చు

ఆహారధాన్యాలు దొంగతనంగా విలవచేసినవారి విషయంలో 7 ఏళ్ల వరకు జైలు శిక్షా, దాచిన ధాన్యంయొక్క మూల్యానికి 20 రెట్లకు తక్కువకాని జరిమానా, ధాన్యం జప్తూ విధించబడుతుంది

ఇతర అవసర వస్తువుల విషయంలో చట్టాన్ని ఉల్లంఘించినవారికి మూడేళ్ల ఖైదు గాని, జరిమానాగాని, రెండూగాని, అవసరమైతే సొత్తు జప్తుకూడా విధించబడవచ్చును

ఈ కేసులు త్వరలో ముగించాలి కోర్టులు పిటిని నిత్యమూ విచారించాలి

ఈ కొత్త చట్టం అన్ని రాష్ట్రాలకూ సమంగా వర్తిస్తుంది అవసరవస్తువులకు సంబంధించిన శాసనాలు దేశమంతటా ఒకేతీరుగా ఉండడానికై ఈ చట్టం నిర్దేశించబడింది.

బిల్లు ఆశయాలు

ఈ బిల్లుయొక్క ఆశయాల, కారణాల కింద తూచిధంగా చెప్పబడింది

"కొరియాయుద్ధంవల్ల ఆహారపదార్థాల సరఫరాలకష్టం గా పెరిగినవి అదేవిధంగా, గత సంవత్సరం మద్రాసురాష్ట్రంలో కొన్ని ప్రాంతాల వానలు తక్కువకావ్, ఉత్తరహిందూస్థానంలో పంటలు సరిగా పండకా, కిందటి సెల, వీహారులో వరదలవల్లా వివిధవర్గాల వారిలో ధాన్యం రహస్యంగా కూడబెట్టే ధోరణి ఏర్పడుతున్నది దీనివల్ల ఆహారపు ఆదాయోళన కలుగుతున్నది కనుక ధాన్యం రహస్యంగా కూడబెట్టే ధోరణిని అరికట్టుటకు తగు చర్యలు తీసుకొనడం అవసరమయింది దాచినధాన్యం ప్రభుత్వానికి లభిస్తేగాని పరిమితంగాఉన్న ఆహారధాన్యాన్ని న్యాయంగా దేశమంతటా పంచడం సాధ్యంకాదు కనుక ఆహారధాన్యాలు అనుమతంగా పోగుచేసేవారిని కఠినంగా శిక్షించడానికి బిల్లు అవకాశమిస్తుంది"

మహతాబ్ తీర్మానం

శాస్త్రులకు మాత్రమే కాకసాధారణంగల వాణిజ్యమూ, వ్యాపారమూ, వస్తువుల ఉత్పత్తి, సప్లయి, పంపకము మొదలైనవాటిని సరిగా 1950 ఆగస్టు 15 నుంచి ఒక సంవత్సరంపాటు దేశశ్రేయోదారకు, కేంద్రం కాపాలులుచేసే అధికారం కావాలంటూ పరిశ్రమల, సప్లయిలశాఖా మంత్రి హరికృష్ణ మహతాబ్ తీర్మానం ప్రతిపాదించాడు.

ఇంతకుపూర్వం పండిట్ నెహ్రూ సూచించినట్లు, ఆవశ్యకవస్తువుల ధరలు పెరిగి దేశంలో ఏర్పడిన తీవ్రపరిస్థితి పెదుర్కొనడమే ఈ తీర్మానం ఉద్దేశమని మహతాబ్ చెప్పాడు.

ఏయేవస్తువులనుగురించి ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదీ బయటపెట్టడం తప్పనిసరిగాదేదు ఆపనిచేస్తే బజారు తారుమారు కావచ్చు

"ఈ తీర్మానాన్ని నేనూ, భారత ప్రధానీ మూకీకిగొడ్డి బలపరుస్తున్నాము" అని మహతాబ్ అన్నాడు

ఈ పరిస్థితిని మార్చడానికిగాను దేశంలోని ప్రతి రాజకీయపక్షమూ తన పలుకుబడినంతా వినియోగించాలని మహతాబ్ విజ్ఞప్తి చేస్తూ, "ఈ కేళంలో ధరలు హెచ్చిపోవడంఎవరికీ ఇష్టంలేదు" అన్నాడు.

ఒక్క చట్టంమాత్రమేకాక, ప్రజాభిప్రాయం కూడా ధరల హెచ్చింపుకు అంతకంగా ఉండకూడదనీ, ప్రభుత్వం అనేక మార్గాలు అవలంబించవలసి ఉంటుందనీ ప్రజాభిప్రాయంయొక్క సహకారంతో ఈ చట్టం నిర్దాక్షిణ్యంగా అమలుకావలదనీ ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలుకూడా తగుచర్యలు తీసుకొంటవని తన విశ్వాసమనీ ప్రధాని ఏర్పాటుచేస్తున్న రాష్ట్ర ప్రధాన మంత్రుల సమావేశంలో ఇది ముఖ్యంగా చర్చింపబడుతుందనీ, పరిస్థితి చక్కబడకపోతే అదింపాయతంగా ఉపకాటింపు జరగడానికి అనుమతిస్తామని బెంగాలు, బొంబాయిప్రభుత్వాలు నిలవదార్లకూ, అతిలాభపరులకూ ఇదివరకే హెచ్చరికచేసి ఉన్నదనీ, దొంగనిలవలు చేసి అతి లాభ వ్యాపారాలు చేసేవారికి పోలీసు రక్షణ ఉండదని బీహారు పప్లయిశాఖ మంత్రి హెచ్చరిక చేశాడనీ మహతాబ్ అన్నాడు

జిల్లా న్యాయ శాఖ విభజన

సబు డివిజనుల మార్పు వివరములు

మచిలీపట్నం, ఆగస్టు 12 విశాఖపట్నం, శ్రీకాకుళం, కడప, కర్నూలు, రామనాథపురం దక్షిణ కన్నడ జిల్లాలందు కోర్టుల పరిపాలనా పరిహద్దులు మార్చుచు ప్రభుత్వం వారు 10 వ తేదీ ప్రకటించిన అసాధారణ గజెటులో యిట్లు గలదు —

క్రిమినలు ప్రొసీజరు కోడు 1898 చట్టం 8(1) సెక్షను ప్రకారం గవర్నరు గారు యీ దిగువ జిల్లాలను 1 వ కాలంలో తెలిపిన సబు డివిజనులుగా విభజించి, ఆ సబుడివిజను లందు రెండవ డివిజనులో గల తాలూకాలు చేరియుండునని, 1950 ఆగస్టు 15 నుండి యీ మార్పు అమలు జరుగునని ప్రకటించుచున్నారు —

విశాఖపట్నం జిల్లా

విశాఖపట్నం సబుడివిజను :—ఇప్పటి విశాఖపట్నం తాలూకాయు, భీమునిపట్నం తాలూకాలోని 48 గ్రామాలు—అన్ని 2 వ తరగతి మేజిస్ట్రేటు పాలనక్రింద నుండును.

కృష్ణగిరపురోట తాలూకా (ఏజెన్సీ మినహా)

విజయనగరం తాలూకాయు, భీమునిపట్నం తాలూకాలోని 184 గ్రామాలు. (అన్ని విజయనగరం 3 వ తరగతి మేజిస్ట్రేటు పాలనలో నుండును)

యలమంచిలి సబుడివి

ప్రేమ జ్యోతి

తెలుగు స్వతంత్ర వారపత్రిక

సంవత్సర చందా ఆరురూపాయలు

సంపాదకులు:
శ్రీ పాలగోళేటి సూర్యప్రకాశరావు, B A
రాజమహేంద్రవరము

మొదటి సంచిక సెప్టెంబరు 8, 1950 వ తేదీని వెలువడును

అహింసా ప్రచారమునకు, కార్మిక ఉద్యమమునకు ఎక్కువగా ప్రోత్సాహమిచ్చును

పుస్తకములు

గ్రామకరణము మునసబు అండ్ సర్వేయరీక పుస్తకములు కావలసినవారు ఈ దిగువ చిరునామాకి వ్రాయవలెను నా పేరిట గుంటూరుకు వ్రాయకూడదు: ఇట్లు బాలేమర్తి నాగభూషణరావు (S/o Late Lakshminarasimham) బాలేమర్రుపోవు, గుంటూరు జిల్లా

అద్దెకు యివ్వబడును

మాంబళంలో ఒక బంగాళా అద్దెకివ్వబడును వివరములకు మద్రాసు, నం. 18 ఆర్మీనియన్ స్ట్రీటందు తెలిసికొనవచ్చును. టెలిఫోన్ నం 8771

పరులు కావలెను

విద్య, సంస్కృతి, గృహ విషయక శీతలైన ఇష్టదేవ మా సాహసరులైన కన్యలకు 25 28 సం ల మి వయ వంస్కృతి సత్ప్రవర్తన పా ప్రజాయమ గల వరులు కావలెను వివరములకు తాన్ B C/o ఆంధ్రపత్రిక బ్రాంచి ఆఫీసు 110 అక్కు పరువీధి సికింద్రాబాదు దక్కన్ అడ్రెసుకు వ్రాయండి.

ప్రకటన

మద్రాసు నం 28, సైనియప్పన్ వాయకన్ వీధిలోని మెసర్సు ఎం కే ఏ కంపెనీవారు మద్రాసు స్టేటుకు మా సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా నియమింపబడిరని తెలుపు పంకనీంచుచున్నాము.

సి కే సేన్ అండ్ కో, లిమిటెడ్
జబాకుసుం హౌస్,
34, చిత్తరంజన్ అవెన్యూ, కలకత్తా 12

కావలెను

ఆంధ్రజిల్లాలో, చురుకుదనముగల యువకుడైన సేల్సు యింజనీరుకు ఒక యుతోపియన్ యింజనీరింగ్ ధరమలో ఉద్యోగము కలదు. అభ్యర్థి మంచి కుటుంబమునకు చెంది, నిజంగా కష్టపడి పనిచేయుటయందు ఆసక్తికలిగి యుండవలెను తెలుగు భాషాజ్ఞానముగా మాట్లాడగలిగి, ఇంగ్లీషుభాషా కాగ తెలిసియుండవలెను సేల్సులో మరి, మెకానికల్ యింజనీరింగులోను లోగడ అనుభవము అత్యవసరము. నిర్ణయించు కోవబడిన అభ్యర్థికి మద్రాసులో తిర్బీతు యివ్వబడి, కంపెనీ ప్రతినిధిగా ఆంధ్రకు పంపబడును పూర్తి వివరములు తెలుపుచు, యోగ్యతా పత్రములతో దిగువ అడ్రెసుకు దరఖాస్తులు పంపవలెను బాక్సు నెం 5/1415 C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు 1.

వెయ్యిరూపాయిలు పొందండి

మన యాసముగా అర్థించినట్లే మీరు రూపాయిలు పొందగలరుతారు నేనే ఈ విలాసానికి వ్రాయండి Colico Silk Co Post Box 106 Calcutta 1

అంకానికి — మన్నికకు
గిరార్డ్ పెరిగా
1791 నుండి ప్రఖ్యాతి చెందిన గడియారము
అథరైజ్డ్ డీలర్లు: చౌదరి అండ్ కో,
పార్కు రోడ్డు - విజయవాడ.



రాష్ట్రీయ అసెంబ్లీ ప్రశ్నోత్తరములు

కృష్ణాపెన్నార్ ప్రాజక్టుమీద డామునిర్మాణం

మదరాసు, ఆగస్టు 11 పబ్లిక్ వర్కుల మంత్రి శ్రీ యం భక్తవత్సలం నేడుఅసెంబ్లీలో జనాబ్ సలాం సాహెబ్ ప్రశ్నకు జవాబు ఇచ్చుచూ ప్రాజక్టుపరిశీలనకు సంబంధించిన ఇంజనీర్లను కృష్ణా పెన్నార్ ప్రాజక్టునందర్భమున డాము నిర్మాణమునకు తగినస్థలపరిశీలనకు పంపలేదని తెలిపిరి

మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్ల రాయబారం

మదరాసు, ఆగస్టు 11 ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ యస్ బాగప్పప్రశ్నకు జవాబు ఇచ్చుచూ మోటారు వర్కర్లు 1950 ఏప్రియల్ లో శ్రీ సీతారామ నాయుడు నాయకత్వమున రాయబారమువచ్చి విజ్ఞప్తిచేసిరి కానిరని తెలిపిరి

విజ్ఞప్తిలో వారు డ్రయివర్లు, కండక్టర్ల పనివేళలను సరిగా నిర్ణయించవలెనని, చిచారణసంఘంలో కార్మికులకు ప్రాతినిధ్యము ఇవ్వవలెనని, తీసివేసిన వారికి తిరిగి ఉద్యోగము ఇవ్వవలెనని, వర్కర్లకు ఇంక్రిమెంటు ఇవ్వవలెనని, చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు కండక్టర్లకు సహాయముగ వుండునట్లు చేయవలెనని కండక్టర్లకు డ్రైవరు పనికూడ ఇవ్వవలెనని, నగరంబాటి వెళ్లే బస్సుల కండక్టర్లు డ్రైవర్లకు స్పెషల్ బత్తా స్పెషల్ తీసివేయు ఇవ్వవలెనని, గత కార్మిక సమ్మె సందర్భమున కార్మికులకు, నాయకులకు చేసిన జాల్మానాలను వాపసు చేయవలెనని, క్రమశిక్షణ చేసులలో కమిషనర్ అప్పెలెటు అర్థరాత్రి రిమిషన్ పిటిషనులను ఎంక్వైరీ కమిటీ తీసుకొని వలెనని కండక్టర్ల పనిళ్ళకు సెలకు రూ 15/—లు తిరునదల క్రింద అలవెన్సు ఇవ్వవలెనని ప్రభుత్వ బస్సు లన్నింటికి ఇన్సూర్ చేయవలెనని, నిలచుని ప్రయాణము చేయుటను రద్దు చేయవలెనని, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటులో కొన్ని ఉద్యోగములు రద్దు చేయవలెనని కోరిరి వారికోరికలను ప్రభుత్వము వారు పరిశీలించుచున్నారని కూడ గోపాలరెడ్డి గారు సమాధానములో తెలిపిరి.

శ్రీ నాగప్ప: లాభములలో పంపిణీ చేసిన కార్మికుల చిక్కులు తీరును గదా?

స కార్మికుల చిక్కులు తీరునేమో గాని డిపార్టుమెంటు కష్టములు తీరవు

సింకోనా పరిశ్రమకు రక్షణ

మదరాసు, ఆగస్టు 11 గ్రామోద్ధరణ మంత్రి నేడు అసెంబ్లీలో శ్రీ వి రాఘవయ్య ప్రశ్నకు జవాబు ఇస్తూ దిగుమతి అయ్యే క్వినైను ధరకంటె కొంచెము ఎక్కువగ యున్నందునను ప్రభుత్వ క్వినైను తగిరకీ వున్నందునను సింకోనా పరిశ్రమకు రక్షణ కల్పించు అవసరం లేదనీ అవసరమైనప్పుడు రక్షణ ఇచ్చుట గురించి ఆలోచించబడుతుందనీ తెలిపిరి

అనమలై కొండజాతులకు స్కూలు

సంగంవద్ద అనమలై కొండజాతులకు హాస్టలు, స్కూలు ప్రారంభించుటకు ప్రభుత్వము నిశ్చయించినదనీ యీవిషయమై చీఫ్ కన్సర్వేటరును ప్రతిపాదనలు పంపగోరితిమని వారి రిపోర్టు చేరగనే హాస్టలు, స్కూలు ప్రారంభించుటకు వెంటనే చర్యతీసుకొనెదమని మద్యనిషేధమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు నేడు అసెంబ్లీలో శ్రీ రాఘవయ్యకు తెలిపిరి

నెల్లూరులో స్వతంత్ర ఉద్యానవనం

స్థానికపాలన మంత్రి నేడు అసెంబ్లీలో శ్రీ రాఘవయ్య ప్రశ్నకు జవాబు ఇచ్చుచూ నెల్లూరులో పార్కును అభివృద్ధిచేయవలెనని కమిషనర్‌కు ఉత్తర్వులు ఇవ్వబడినవనీ కాని నెల్లూరు మునిసిపాలిటీ ఇంతవరకు వుత్తర్వులు చేయలేదని వుత్తర్వును కవున్సిల్ అమలుజరుపు విధానము గురించి ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారని తెలిపిరి

అన్వారీ: స్థలము మతసంస్థకు చెందినందున సేచీవున్నదిగదా

స ఆసేచీలన్నీ తీరిపోయినవి

ట్రాక్టర్ల కిరాయిపెంపకం

మదరాసు, ఆగస్టు 11 వ్యవసాయ మంత్రి నేడు అసెంబ్లీలో శ్రీ చెన్నకేశవరెడ్డి గారు ప్రశ్నకు జవాబుగ ట్రాక్టర్లను అద్దకిచ్చు స్కీమును గిట్టుబాటు చేయుటకు ప్రభుత్వము 9F0 అద్దె 1 నుండి కిరాయిను పెంచినదని తెలిపిరి

దున్నుటకు యూ॥ కు రు 10, పైపైదున్నుటకు యూ॥ కు రు 8 లు, డి-7 తరగతి బుల్ డోజరుతో లెవల్ (సమానము) చేయుటకు గరిటకు రు 12 లు, టి -6, డి-14 తరగతి బుల్ డోజర్లతో లెవల్ చేయుటకు గంటకు రు 10 లు, టి డి-9 టి డి 6, టి డి-6 డి-4 తరగతి బుల్ డోజర్లతో లెవల్ చేయుటకు గంటకు రు 8 లు, నిర్ణయించ బడినదని మంత్రిగారు సమాధానములో తెలిపిరి

శ్రీ రాఘవయ్య రేట్లను రెటింపు చేయుట వలన శాస్త్ర పద్ధతులపై వ్యవసాయమునకు దెబ్బకాదా?

స రేట్లు అన్ని సందర్భములలో రెట్టింపు కాలేదు

ప్ర ట్రాక్టర్ పని స్థలమునకు వెళ్లి వచ్చే ఖర్చులను కూడ వసూలు చేసెదరా?

స రవాణా ఛార్జీలు ఇందులో చేరలేదు రవాణా ఛార్జీలు వసూలు చేయుదురు

ప్ర రేట్లను ఎందుకు పెంచినారు?

స మారకం మార్పువల్ల ట్రాక్టరు ధరలు మూడు మొదలుకొనవాని ధరలు పెరిగినవి

ప్ర రవాణాకు కూడ ఛార్జీ చేయుట వలన రైతులలో ఉత్సాహము తగ్గ గలదు?

స ట్రాక్టరు కావాలనే వారందరికి ఇవ్వలేకుండా యున్నాము ప్రస్తుతము 234 ట్రాక్టర్లు ఉన్నవి

రాఘవమోహన్ ట్రాక్టర్లను పెంచిన వ్యవసాయ కూలీసమస్య ఏర్పడదా?

స కూలీలు తగినంత మందిలేరు.

ప్ర పంటల్లో అద్దె ఇచ్చు కొనుటకు అంగీకరించెదరా?

స ఆ పొకర్యము లేదు

హమీద్ ఖాన్ ఒక ట్రాక్టరు ఎంత విస్తీర్ణమునకు ఉపయోగించును

స: పెంత్తం ఎంత భూమి ట్రాక్టర్ల వలన బాగు అయింది చెప్పగలను గాని ఒక్కొక్క ట్రాక్టరు గురించి తెలుపలేను అది ట్రాక్టరు హార్సు పవర్‌నుబట్టి వుంటుంది

అన్వార్: ఒక ట్రాక్టరు ఎన్ని ఎడ్లులకు సమానమో తేల్చిన రైతులు ఎడ్లులను తగ్గించుటకు వీలుగ వుంటుంది.

స ఇది ఊహా ప్రశ్న కనుక జవాబు చెప్పలేను

మంత్రిగారు అనుబంధ ప్రశ్నలకు జవాబు ఇస్తూ నిరడు 42 వేల యకరములు సాగు క్రిందికి తీసుకొని రాబడినదని తెలిపిరి

శ్రీ నాగప్ప వాయులసీమలో సాగు క్రిందికి రావలసిన బంజర్లు చాల యున్నదనన ట్రాక్టర్లను ఎక్కువ సప్లయిచేయుదురా?

స ప్రత్యేకముగ వ్రాసిన పరిశీలించెదము.

శ్రీ దిసుమర్తి ట్రాక్టర్ల ప్రచారము ఎక్కువైన గ్రామాల్లో నిరుద్యోగము ఎక్కువ కాదా?

స ఇంతవరకు నిరుద్యోగ సమస్య ఏర్పడలేదు.

ప్రసూతి శిశుసంరక్షణ కేంద్రములకు సహాయం

1949 సం॥ ములో ప్రసూతి, శిశుసంరక్షణ కేంద్రములకు రు 192301 లు విరాళము మంజూరు చేయబడినదని ఆరోగ్యమంత్రి నేడు అసెంబ్లీలో జనాబ్ యస్ యం ఇస్మయిల్‌కు తెలిపిరి

ప్ర ప్రయివేటు సంస్థలకుకూడ సహాయము ఇచ్చెదరా?

స అది పెద్దసమస్య

ప్ర కస్తూరిబా నిధిలాంటివి నిర్వహించేవానికి ఇచ్చెదరా?

స దరఖాస్తులు వచ్చినప్పుడు పరిశీలించెదము

మెడికల్ కాలేజీలో సీట్ల రిజర్వేషన్

మదరాసు, ఆగస్టు 11 ఆరోగ్యమంత్రి శ్రీ రాజన్ నేడుఅసెంబ్లీలో శ్రీ విశ్వనాథం గారి ప్రశ్నకు జవాబు ఇచ్చుచూ పర్జన్ జనరల్‌తో సంప్రదించి ప్రభుత్వ ఇష్టానుసారము భర్తీచేయుటకు 12 సీట్లు రిజర్వు చేయబడినవనీ అభ్యర్థి తిల్లితిండ్రులు దేశస్వాతంత్ర్య ఉద్యమములో దేశమునకు కాష్టకు చేసినసేవ, ఇంకా ఇతరవిషయములు దృష్టియందుంచుకొని పర్జన్ జనరల్‌తో సంప్రదించి ప్రభుత్వము ఆ సీట్లను భర్తీచేయునని తెలిపిరి

కొండజాతుల అభ్యుదయం

చెన్నపట్నం, ఆగస్టు 9 కొండజాతుల అభ్యుదయమును చేకూర్చుటకు ప్రభుత్వానికి శ్రీ చెన్నకేశవరెడ్డి గారు యీక్రింది సూచనలను గావించియున్నారు కొండజాతుల చరిత్రజీవితపద్ధతులు, స్థితిగతులు ఆచారములు మున్నగువిషయములను కనుగొని తెలియజేయుటకుమానవశాస్త్ర లక్షణముల శాస్త్రనిపుణుని ప్రభుత్వమువారు నియమించ వలెనని ఆజాతులవారిని అధికారులుగాని అధికారేతరులుగాని బాగుపరచ ప్రయత్నించుటకు అట్టి నివేదిక విశేషముగా నుండగలదని, యిందుకు వ్యయపరచేడబ్బుయేమాత్రం వృథాకాజాలదని యీ కొండజాతుల అభ్యుదయము విషయమై పలహాసంఘటన కొకఅధికార సంఘము కూడా నియమింప వచ్చునని సూచించినారు.

ఆగస్టు 13 నుంచీ రేషన్ ప్రమాణములు

సివిల్‌సప్లయి కమిషనర్ వుత్తర్వు

మదరాసు, ఆగస్టు 11: ఆగస్టు 18 తేదీ ఆదివారమునుంచి రాజధానిఅంతటా భోజనపు రేషన్ నిమిత్తం 6 ఔన్సుల బియ్యము మాత్రము ఇవ్వబడును

ఇట్లు ఉత్తర్వు చేయుదు సివిల్ సప్లయిల కమిషనర్ ఇంకనూ ఈ దిగువ వివరములు తెల్పుచున్నారు రోజుకు మొత్తము 12 ఔన్సులు మాత్రము

(1) బియ్యము తినువారికి —
6 ఔన్సుల బియ్యము లేక గోధుమ లేక జొన్నలు లేక సెమోలినా యున్నూ + 2 ఔన్సుల సెమోలినా లభ్యము కానిచో గోధుమయున్నూ + లభ్యనిబట్టి 4 ఔన్సుల గోధుమ

(2) మిశ్రమ ఆహారులు:—8 ఔన్సుల బియ్యము లేక గోధుమ లేక జొన్నలు లేక సెమోలినా + 2 ఔన్సుల సెమోలినా అది లేనిచో గోధుమయున్నూ + లభ్యనిబట్టి 7 ఔన్సుల గోధుమ లేక సెమోలినా లేక జొన్నలు

(3) జొన్నలు తినేవారు—ఒక ఔన్సు బియ్యము లేక గోధుమ, లేక జొన్నలు లేక సెమోలినా + 2 ఔన్సుల సెమోలినా అది దొరకనిచో గోధుమ + 9 ఔన్సుల గోధుమ లేక సెమోలినా లేక జొన్నలు లభ్యనిబట్టి

మూడురకాల వారికీ పైన పేర్కొన్నవి 12 ఔన్సులకు మించకూడదు

రొట్టె తినువారికి 12 ఔన్సుల రొట్టెకు తోడు 2 ఔన్సుల సెమోలినా లేక గోధుములు ఇచ్చెదరు

బియ్యము బదులుమాత్రము రొట్టె ఇవ్వవచ్చును అదనపు సెమోలినా లభ్యము కానిచో ఆ రెండు ఔన్సులకు గూడ రొట్టె ఇవ్వవచ్చును. బియ్యము గోధుమ వగైరాలు ఏధాన్యము నిర్బంధముగ తీసుకొనవలెనని లేదు

పైమాదిరిగానే హాస్టల్సు మొదలయిన వానికి వర్తించును

భోజనహోటళ్లు హోటళ్లకు ఒక్కొక్క భోజనమునకు 6 ఔన్సుల రేషనుమాత్రము ఇచ్చెదరు. అందులో బియ్యము 8 ఔన్సుల సెమోలినా ఒక ఔన్సు గోధుమ 2 ఔన్సుల సెమోలినా యున్నయెడల విధిగ ఇచ్చి తీరవలెను లేకపోయిన బదులుగ గోధుమ ఇవ్వవచ్చునుగాని విధిగ నివ్వ నక్కరలేదు

ఈ ప్రకారముగ తగినంత గ్రామము అన్ని గుర్తాణములవారున, జిల్లా అధికారులను నిల్వ చేయవలెనని వుత్తర్వు చేశిరి

అధికధరలను అరికట్టే ప్రత్యేక శాసన నిర్మాణం: కేంద్రానికి విశేషాధికారం

రిపబ్లిక్ అధ్యక్షుని ప్రత్యేక ఆజ్ఞాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 అధికధరల నిరోధానికి కావలసిన శాసన నిర్మాణం విషయంలో ఇండియా అధ్యక్షుడు ఈ కింది ఉత్తరువు జారీ చేశాడు

"భారత రాజ్యాంగంలోని 392 వ అంశంయొక్క 1 వ క్లాజులో ఇవ్వబడిన అధికారాలను పురస్కరించుకొని అధ్యక్షుడు ఈ కింది విధంగా ఉత్తరువు చేయడమైనది "

(1) ఈ ఉత్తరువు పేరు రాజ్యాంగ (ఆటంకనిరోధం) ఉత్తరువు నం 2 (రెండవ సవరణ) ఉత్తరువు (2) రాజ్యాంగ షెడ్యూలు (ఆటంకం నిరోధం) 1 వ భాగంలో ఉత్తరువు నం 2

(ఎ) 249 వ అంశానికి సంబంధించి చెప్పబడిన దాని స్థానే ఈ కింది విధంగా చేర్చేది "249 1 వ క్లాజులో స్టేట్స్ కౌన్సిల్ అనే మాటకు బదులు పార్లమెంటు అనే మాట ఉంచవలెను (బి) 251, 252 అంశాలకు సంబంధించి చెప్పబడిన విషయాలను విసర్జించవలెను "

పార్లమెంటులో ప్రధాని నెహ్రూ వివరణ

ఈ ఉత్తరువును వివరిస్తూ భారత ప్రధాని నెహ్రూ పార్లమెంటులో రాజ్యాంగంలో సేట్స్ కౌన్సిల్సు పేర్కొనబడి నప్పటికిన్ని ఈ ఉత్తరువు ఆధారంతో ప్రస్తుత పార్లమెంటు రాష్ట్రాలకు మాత్రమే శాసనాధికారంగల కొన్ని విషయాలనుగురించి శాసనాలు చేసే అధికారం పొందుతుందని అవిషయాలేవైనదీ పార్లమెంటు నిర్ణయిస్తుందనీ, రేపు సభలో పరిశ్రమల శాఖామంత్రి ఒక తీర్మానం ప్రతిపాదించ నున్నాడనీ తెలిపాడు.

సభాధ్యక్షుడుమావ్‌లంకర్ ఈకింది తీర్మానం చదివాడు:

"అధ్యక్షుడు సవరణ చేసిన 249 వ రాజ్యాంగంశాసనపారం దేశ క్షేమం కొరకు పార్లమెంటు, 1950 ఆగస్టు 15 లగాయతు ఒక సంవత్సరంపాటు, రాష్ట్ర జాబితాలోని ఈ దిసువ విషయాలపై శాసనాలు చేయుట అవసరమై ఉన్నది.

(1) వాణిజ్య వ్యాపారాలు (2) వస్తూత్పత్తి, సరఫరా పంపకాలు. "

ఈ తీర్మానం ప్రతిపాదించ బడుతుందని హరికృష్ణ మహతాబ్ నోటీసిచ్చి ఉన్నాడు ఇది సెగ్గాలంటే హోజరైన సభ్యులలో మూడింట రెండు వంతులమంది దీని బాహాటించవలసి ఉంటుంది

హెచ్చిపోతున్న ధరలను నిగ్రహించడానికి గాను ప్రభుత్వం వారు ఒక అవసర ప్రతిపాదన చేయనున్నట్టు భారత ప్రధాని నిన్నటే తెలిపాడు.

ఈ తీర్మానంతో బాటు ప్రభుత్వంవారు, అవసర సరఫరాల (శాశ్వతాధికారాల) చట్టం సవరణ చేయడానికి ఒక బిల్లుకూడా ప్రతిపాదించనున్నారు

రాష్ట్ర ఆహార పరిస్థితిపై విమర్శలు

ఆహారమంత్రి సహేతుక సమాధానాలు

మదరాసు, ఆగస్టు 12 నేడు అసెంబ్లీలో ఆహారమంత్రి శ్రీ కె యల్ పి రోమ్‌విజ్రియా ఆహార పరిస్థితిపై జరిపిన చర్చకు జవాబు ఇచ్చుచూ అమూల్యమైన సలహాలు ఇచ్చినందుకు కృతజ్ఞత తెలిపిరి

ఆహారచిక్కు ఒక్క మదరాసుకే ఉన్నదని భావించకూడదు. బీహారు, మైసూరు, తిరువాన్కూర్‌లలోకూడ ఈ చిక్కు వున్నది కంట్రోళ్లు అమలు చేసినప్పటినుండి ఇండియా ప్రభుత్వము రాష్ట్రములకు ఆహారము సప్లయి చేయుము చేయుచున్నది దిగుమతులు డాలర్, స్టర్లింగ్‌కు చెందినందున రాష్ట్రములకు స్వేచ్ఛ ఇవ్వదగిన విషయము కాదు ఒక రాష్ట్రమువకు అనుమతిఇచ్చిన ఇతర రాష్ట్రములుకూడ గోరును తత్ఫలితముగ పోటీపెర్చడి ధరలు పెరుగగలవు. ఇందుకు ఇండియా ప్రభుత్వము ఎన్నటికీ అంగీకరించదు.

ప్రభుత్వమువారి ప్రకటన యదార్థ పరిస్థితులు తెలుపుటలేదని ప్రకటించుట తప్పనీ అనికొందరు సభ్యులు విమర్శించిరి ప్రకటన వలన మన వాదన బలపడింది. యదార్థములను మరుగుపరచక ప్రభుత్వము రాజ్యము చేయలేదు స్వతంత్రముగ దిగుమతులు చేయుటకు వీలు లేకపోయినా ఈ సందర్భమున వచ్చిన దరఖాస్తులను ఇండియా ప్రభుత్వమునకు పంపినాము. ఈపారి జరుగు ఆహారమంత్రుల సమావేశములో ఈ విషయము చర్చకు రాగలదని ఆశించుచున్నాను

ఇవ్వాళ పత్రికలలో ఇండియా ప్రభుత్వము ఆగస్టు సెప్టెంబరుకూడ పరకు అలాటు చేసినట్లు వున్నది. ప్రభుత్వము, ఉద్యోగులు ఆక్రమ తత్తతో వుండి పరుపును అవసరమున్నచోట్లకు రవాణా చేయుచున్నారు. రైల్వేవాగనులు సప్లయిచేయలేకుండాయున్నవి. ఈ విషయమును తగిన ఆధారముతో తెలుపుచున్నాను.

సేకరణ సందర్భమున ఇండియా ప్రభుత్వము కొన్ని నిబంధనలు చేశింది. రవినిరు వ తప్పకుండా అమలు జరుపుచున్నాము కాపులస్కీము విఫలమైనదని నేను ఎప్పుడూ అనలేదు కంట్రోళ్ళను తీసివేయు విషయము కేంద్రమునకు సంబంధించినది బ్లాక్ మార్కెటును తొలగించుటకు ప్రస్తుతపు చట్టములే చాలును. సేకరణ, కాలము బాగావున్న కొంతసరకు కావలసి యేయున్నది ముస్లీ ఏమీచేయుటలేదని నిందించిలాభము. వారు రాష్ట్రములను వత్తిడిచేసి సప్లయిలు పంపుటకు కృషిచేయుచున్నారు వచ్చే ఆహారమంత్రుల సమావేశములోత్పత్తికరమైన ఎర్పాట్లు జరుగగలవని ఆశించుచున్నానని

నేను తుస్థితికి ప్రకృతిపై నిందమోపి తప్పుకొనుటగాదు ప్రకృతి మనతో సహకరించలేదని అంటాను లక్షలు ఖర్చుపెట్టినాము, ఎక్కువ ప్రయోజనములేక పోయిందనిరి

పట్టణ ప్రజలు క్రమేపే ఆహార అలవాట్లను మార్చుకుంటున్నారు తినుటకు పనికిరాని కిరమములను ఇక్కడికి తీసుకొనివచ్చి ప్రదర్శించుటకు బసులు కలెక్టరుకు రిపోర్టు చేశిన, వెంటనే చర్యతీసుకొనెదివారు. ప్రతి విషయము పైకి తీసుకొని రావటంవల్ల అలస్యమై ప్రజలలో నిరుత్సాహము ఏర్పడి కొపకారణ మవుతుందనిరి.

విశాఖపట్నమేగాక మిలెట్లు తినే ఇతర ప్రాంతములలో కూడ 8 ఔన్సుల బియ్యము ఇవ్వవలెనని వుత్తర్వు చేశిరి విశాఖపట్నం స్వతంత్రకొరవజిల్లాయే అయినా ఇతరరాష్ట్రములనుండి వచ్చేధాన్యములు అక్కడ నిల్వ చేయుదురు వానిని కూడ లెక్కవేసుకొని అక్కడవారు తమకు లేకుండా ఎగుమతి చేయుచున్నారని భావించి ఆందోళన చేయుట జరుగుచున్నదనిరి

మిసులు జిల్లాలలో 10 ఔన్సుల చొప్పున లెక్కకట్టి మిగిలినదే పేకరించుచున్నారు

భద్రతామండలి చర్చలలో ప్రతిష్టంభన యథాస్థితి

ఉత్తర కొరియా ప్రాతినిధ్య సమస్యపై ఏ నిర్ణయ చేయకుండానే సమావేశం వాయిదా

లేక్ సక్సెస్, ఆగస్టు 11 కొరియా సమస్యపై భద్రతామండలి జరిపే చర్చలలో పాల్గొనటానికి ఉత్తర కొరియాకు అవకాశం ఇచ్చే విషయమై మండలి నేడు కూడా చర్చించి ఏ నిర్ణయమూ చేయకుండానే సమావేశాన్ని సోమవారంనాటికి వాయిదావేసింది

భద్రతామండలి అధ్యక్షుడు మాలిక్ ఉభయపక్షుల ప్రతినిధులనూ చర్చలకు ఆహ్వానించాలన్న తమ ప్రతిపాదనను ఆమోదించమని మండలిని కోరాడ దక్షిణ కొరియా ప్రతినిధిని ఆహ్వానిస్తూ మండలి జూన్ 25 వ తేదీన చేసిన తీర్మానాన్ని పాటించవలసినదీ లేనిదీ తరువాతి సమావేశాల్లో చర్చిస్తామనికూడా మాలిక్ అన్నాడు కాని పశ్చిమ రాజ్యాల ప్రతినిధులు మాత్రం ఆ తీర్మానం ఇంకా అమలులోనే ఉన్నదనీ, దాని పరిధిని అన్యత్రుడు దక్షిణకొరియా ప్రతినిధిని ఆహ్వానించవలసి ఉన్నదనీ వాదించారు

బ్రిటిష్ ప్రతినిధి గ్వాడ్విన్‌జెబ్ ఈ కింది విధంగా వాదించాడు

"ఉత్తర, దక్షిణ కొరియన్ ప్రతినిధులిద్దరినీ చర్చలకు ఆహ్వానించాలన్న రష్యన్ ప్రతిపాదననుబట్టి ప్రస్తుత వివాదానికి ఉభయపక్షాలనూ నిందించవలసి ఉంటుందనీ, అసలు కొరియాలో ఉన్న విదేశీ సైన్యాలను (అమెరికన్‌లు) బయటికి పంపి, కమ్యూనిస్టు వ్యవస్థను సవ్యకొల్పటమే పరిష్కార మార్గమనీ వాదించటమే ఆ ప్రతిపాదన ఉద్దేశ్యమన్నట్లు కనిపిస్తున్నది పోలియట్ తిరస్కరించిన ప్రభుత్వం దక్షిణ కొరియన్లకు ఇష్టంలేదని అక్కడ జరిగిన ఎన్నికలు స్పష్టపరచినవి అంగుపల్ల అమెరికన్ పోలీసు పక్కకు తిరగ్గానే దక్షిణకొరియన్‌లకు బుద్ధిచెప్పే ఉద్దేశంతో, ఉత్తర కొరియా దాడిచేసింది.

అయితే అసలు పోలీసులూ ఇతర పోలీసులూకూడా వెంటనే జాగ్రత్త పడి తగిన చర్య తీసుకుంటున్నారు. పోలీసు లందరినీ ఉపసంహరించి, బాధితుడిని దురాక్రమణదారుడికరుణాకటాక్షాలకు వదిలివేయాలన్న సూచనకు అనుకూలంగా వుండేవారు ఉండరు. వారిని వెనక్కి పిలిచినట్లే ఆసియా అంతా దురాగతాలకు రంగస్థానక అవుతుంది

కమ్యూనిస్టు సామ్రాజ్యవాదపుడుష్ట శక్తులన్నీ ఆసియాలో ఒక్క వేటవయినా పాధించాలని ప్రయత్నిస్తున్నవి ఆసియాలో కొత్తగా ఉద్భవించిన నూతన జాతులన్నిటికి ఈ విషయం తెలుసు బర్మాలో ప్రభుత్వాన్ని ఎదిరించి కమ్యూనిస్టులు సాయుధ పోరాటంజరుపుతున్నారు ఇంటోనీషియాలో సుకర్నో, హట్టాల ప్రభుత్వం స్థిరపడుతున్నట్లు కనిపించగానే, దానిని భగ్నం చేయటానికి కమ్యూనిస్టు నాయకుడు ముసోసంపఁడాడు వీట్నాంలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం కమ్యూనిస్టులతో యుద్ధం జరుపవలసి వస్తున్నది. ఫిలిప్పీన్‌లో కమ్యూనిస్టు గెరిల్లాసంస్థ హక్ బలహక్ ప్రభుత్వంతో పోరాటం సాగిస్తున్నది. అభారికి ఆసియా ప్రజాస్వామ్యాలలో కల్లా పెద్దదయిన ఇండియాలోకూడా హైదరాబాద్ ప్రాంతంలో కమ్యూనిస్టులు సాయుధ దౌర్జన్యాలకు దిగటం సాయుధులైన అల్పసంఖ్యాకులం తమ బలాన్ని ఉద్ఘాటించటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలియజేస్తున్నది

ఈ అంశాన్ని పశ్చిమ రాజ్యాలు ఇంతవరకూ గుర్తించి ఉండక పోవచ్చును ఆసియా, పశ్చిమ యూరపుల వైకట్టి సంబంధాలు ఎట్లాఉన్నప్పటికీ ఈ విషయంలో ఒకటిగా నే వ్యవహరించటం అవసరం ప్రమాదాన్ని గుర్తించి ఉభయులూ దానిని ఎదుర్కొనక పోతే ఉభయులకూ ప్రమాదమే కలుగుతుంది."

సోవియట్ ఉద్ఘాటన

పోలియట్ ప్రతినిధి మాలిక్ తనప్రసంగంలో ఈ కింది విధంగా ఉద్ఘాటించాడు "దక్షిణ కొరియన్లు అమెరికా చేసిన ఉత్తరువులవలసరించి, అమెరికా సప్లయి చేసిన ఆయుధాలతో, యుద్ధాన్ని మొదలు పెట్టింది. ఉత్తరకొరియాకు పోలియట్ యూనియన్ యుద్ధ సామగ్రి సప్లయి చేస్తున్నదన్న ఆరోపణ సర్వాంధ్రం ఉత్తర కొరియన్ల దగ్గర పోలియట్ సామగ్రి ఏమైనా ఉన్నదంటే, అది యుద్ధదర్శలకు ముందుగా ఉత్తరకొరియాకు అమ్మిన సరుకే

ఈ సందర్భంలో జనరల్ మెకార్థర్ పాత్ర చాలా ఘోరమైంది మూరప్రాచ్యానికి అపరభగవంతుడుగానూ, రాజుగానూ తయారయిన ఆ ప్రముఖుడు పాశ్చాత్యమైనంత వరకూ అక్కడే ఉండాలని ప్రయత్నిస్తున్నాడు.

భద్రతా మండలి ఇప్పుడొక నిర్ణయం చేసుకోవలసిఉన్నది. శాంతిని బాధించే మార్గాన్ని అనుసరించటమో లేక, అమెరికన్ పరిపాలక వర్గాలు దురాక్రమణ చేసి ప్రారంభించిన యుద్ధపు ఊబిలో మరిలోతుగాదిగి పోవటమో నిర్ణయించు కోవాలి "

ఏ ప్రతినిధులను ఆహ్వానించాలి అన్న సమస్యమీద ఏ నిర్ణయమూ చేయకుండానే సమావేశం సోమవారానికి వాయిదాపడ్డది.

ఇంగ్లీషులోనే ప్రశ్నాపత్రాలు

హైద్రాబాదు యూనివర్సిటీ అధికారుల నిర్ణయం

సికింద్రాబాదు, ఆగస్టు 11 1950 సెప్టెంబరునుండి హైద్రాబాదులో విశ్వవిద్యాలయ పరీక్షలన్నిటిలోనూ ప్రశ్నాపత్రాలు ఒక్క మాతృభాషా పరీక్షను తప్ప మిగతావన్నీ ఇంగ్లీషులోనే ఉండాలని యూనివర్సిటీ కౌన్సిలువారు నిర్ణయించారు.

1950 సెప్టెంబరు పరీక్షలలో మాత్రం, ఇంగ్లీషుకు సమానమైన ఉర్దూ పరిభాషలో చదువుకున్న విద్యార్థులు కోరినట్లయితే వారికి ప్రత్యేకంగా పరీక్షా సమయంలో ఉర్దూ పరిభాషలో ప్రశ్నాపత్రాలు ఇస్తారు. (యు. పి. ఐ

ఇండియన్ కాఫీ బోర్డు

1950 సెప్టెంబరు-పూల్ వేలములు

దిగువచోట్ల ఆయా తేదీలలో పూల్ కాఫీ వేలములు జరుగును.
మైసూరు 1—9—50 సోమవారము
కోయంబత్తూరు 12—8—50 మంగళవారము

బెంగుళూరు,
10 8-1950

సి ఐ మఛియా,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

తాజ

సహకారసంస్థలు-

మరదేశము ప్రాచీనకాలమున ండియు, ప్రఖ్యాత వ్యవసాయ దేశమనియు, పల్లెలు సర్వ సమృద్ధముగ ఆహార పదార్థములతో నిండిన వనియు పేరుగాంచినను, కాల చక్ర త్సరములనుండియు, పరదేశములనుండి ఆహార పదార్థములను దిగుమతి గావించి కొనుచుండు విపదస్థితిలో నున్నది గత మహా సంగ్రామానంతరము యీ దిగుమతు లైనను మనకు విరివిగ లభింపమిచే, సజా ఆహార కొరతచే ప్రజలు, ప్రబలబాధల ననుభవించుచుండుట ఎల్లరకు విదితమే

కేంద్ర ప్రభుత్వమును, రాష్ట్ర ప్రభుత్వ ములును, అధికాహారోత్పత్తిని చురుకుగ త్వరగ గావింప చెక్కు ప్రణాళికల నిర్ణయించి అమలుజరుప తీవ్రకృషిని గావించు చున్నను, యీ సమస్య యింకను తృప్తికర ముగ పరిష్కరింప బడుచుండుటయు విచారకరమే.

వ్యవసాయాభివృద్ధికి వలయు పరికరములు ఎరువులు మున్నగునవి విరివిగ లభింప కుండుటకు చెక్కు ప్రాంతముల వర్షములు సరముల కొలదియు లేకుండుట, లేదా వర్షములున్నచోట్ల వరదలు ప్రబలి పంటలు నష్టపడుట మున్నగు అనివార్యములగు ఆటంకములచే అధికాహారోత్పత్తి మనమనుకొనిన విధముగ జరుగక పోయినది.

1 బంజరు భూములను సాగునకు దెచ్చుటకు ప్రభుత్వము కృషిని గావించుచున్నది.

2. సాగు రక్షణమునకు నీటి వసతుల కలిగించు కృషియు జరుగుచునే యున్నది. జలాశయములు, వరదలకు ఆనకట్టలు గట్టి-నీటి వసతుల గల్పించు కృషికితోడు, ప్రభుత్వము వేద్యమునకు కాలువలను త్రవ్వుటకు విరివిగా విరాళములు- తక్కువ వడ్డీతో అప్పులను ఒసగుచున్నది. ఎరువులకు లభించినంత వరకు పరదేశములనుండి దిగుమతిగావించి-చాల రేటులతో రైతుల కందించుచున్నది

మేలురకపు విత్తనములను ఆయా ప్రాంతముల రైతుల కందించుచున్నది టక్కపీ బుణములు మున్నగు వానిని తక్కువ వడ్డీ రేటుతో పొసగుచున్నది. ఇన్ని గావించుచున్నను, మన యీ ఆహార కొరత సమస్య ఇంకను పరిష్కరింపబడ జాలక పోవుట విచారకరమే. ఈ సమస్యను వ్యక్తి గత సమస్యగాగాక, సాముదాయక సమస్యగనే పరిగణింపవలెను. ప్రభుత్వపు శాఖలకు, ప్రజలకు సన్నిహిత సంబంధము ఏర్పడ వలెను. సంబంధబాంధవము నను సక్రమముగ గలిగించి - యీ సమస్యను చక్కగ పరిష్కరించుటకు సహకార సంస్థ లెంతయు దిగియున్నవి.

ప్రభుత్వపు ప్రణాళికలకు - వారు గావించు పదుపాయములను ప్రజకులు విస్పష్టముగ వివరించి - వారిచే వానిని తక్కువగ అమలు జరుపించుటకును ప్రభుత్వపు వివిధ శాఖలకు రైతులకు సహకారమును గలిగించి - రైతులలో ఉత్సాహమును, కార్యదక్షతను -ఉద్యోగులలో ప్రజాసేవను తోడ్పాటును జేకూర్చుటకు యీ సహకార సంస్థలు చక్కని రాచబాటలుగ నుండనగును సహకార సంస్థలు రైతులకు స్వల్ప వాయిదా బుణముల పంద జేయుచున్నవి గత సంవత్సరము రమారమి రు కోట్ల బుణము లొసగబడెన దీర్ఘ వాయిదా బుణములను, భూమితనఖా బ్యాంకుల ద్వారా పొసగుచున్నవి పాతబుణముల దీర్చు గతవత్సరము యీ బాంకులు రైతులను 66 లక్షల రూపాయలు పొసగెను. మరియు ప్రత్యక్షమున అధికాహార ఉత్పత్తికి కొన్ని సహకార సంఘములు కృషిని గావించుచుండుటయు జరుగుచునే యున్నది మన రాష్ట్రమున 525 పారిశ్రామికుల సహకార సంస్థలు గలవు. నిమ్న జాతులు - హరిజనులు వీనిలో సభ్యులుగనుండి - లంకలు - మున్నగు వానిని కౌలుకు తీసుకొని సహకార విధానమునే సాగును గావించు చున్నారు. గత వత్సరము సంస్థలు 28.430 ఎకరములలో ఆహార పదార్థములను ఉత్పత్తి గావించినవి ఇవిగాక సహకార భూమివలన సంఘములు 30 స్థాపింపబడి 12,800 ఎకరాలను సాగుగావించినవి వీనికి ప్రభుత్వమువారు విరాళములను - తక్కువ వడ్డీతో బుణములు పొసగుచున్నారు తంజావూరు జిల్లా, పట్టుకోట తాలూకాలో 21 గ్రామపరపతి సంఘములు, కౌవిరి పెట్టూరు ప్రాంతపు 4,800 ఎకరముల భూములందు పంటల పండించు కృషిని గావించుచున్నవి. ఇందులో 3,360 ఎకరము లిప్పటికే సాగుగా పండుచుచున్నవి. మిగిలిన వానిని సాగునకు మరి 16 గ్రామ సంఘములు స్థాపింపబడినవి.

వ్యవసాయ వృత్తి నిర్వహణమున చెక్కు కష్టములు చిక్కులు లేకపోలేదు ప్రభుత్వ మెంత ఉత్సాహ ప్రోత్సాహముల నొసగినను -అద్దానియందు నిరంతరమును కృషిని గావించుచు సఫలీకృత మొనర్చవలసినవారు రైతులే, ప్రజా సహకారమే - యీ సహకార సంస్థల కృషికిని ప్రభుత్వ కృషికిని ఆయువుపట్టు

సహకార సంస్థలు ప్రజా సంస్థలు - నిర్మాణతంత్రములు - కావున నిందు కృషిని గావించువారు - పట్టుదలను వహించి - రైతులకు సర్వవిధముల తోడ్పడుచు - ప్రభుత్వపు తోడ్పాటు నందించుచు నందుచో మనరాష్ట్రము న శేడు గడ్డు సమస్యగ నున్న ఆహార కొరత సమస్యను అల్పకాలములో సఫలీకృత సాధించగలమనియే నాదృఢ విశ్వాసము అయితే ప్రస్తుతము మనరాష్ట్రమున సహకార విధాన వ్యవసాయ సంస్థలు బహుతక్కువగ నున్నవి అందువను కొన్ని యింకను కౌలాని - ఉత్సాహముగ కృషిని గావించుటలేదు కాబట్టి మనరాష్ట్రమున నీసమస్యను పరిష్కరింప ప్రజలు - తమ తమ ప్రాంతములలో విరివిగ నీ సంస్థలను స్థాపించి, పట్టుదలతో నిర్వహింపబూనవలెను లోగడ కన్నను క్రమక్రమముగ ప్రతి వత్సరమును ప్రభుత్వము సహకార సంస్థలకు తోడ్పడివారిచే నధికపంటల బండింపబూనకొనవలెను

ప్రత్యేక వ్యవసాయ సంఘములేగాక - పెక్కు గ్రామములందు పశాలార్థ సహకార సంస్థలు గతవత్సరమున ండియు విరివిగ స్థాపింపబడు చున్నవి. ఈ ప్రతియొక్క సంస్థయు ఆయా గ్రామములందలి బంజరు భూములను, చినచిన్న ఖండములుగ భిన్నప్రాంతములందలి భూములను సహకార విధానమునకు దెచ్చి సల్పవ్యయముతో పెక్కువ పంటలు బండించుటకు కృషిని గావించు అవకాశములు యీ సంస్థలకు కలవు ఈవిధానమును మనరాష్ట్రమున ప్రస్తుతము కి కుండలములలో నమలు జరుగుటకు పరిపాటులు గావింపబడుచున్నవి గ్రామములందలి పశాలార్థ సంఘములకిది పదవ కాశము. ప్రభుత్వ ము మనకు ప్రజలకు ప్రభుత్వశాఖలకు రైతులకు కొలికిగ నుండు యీ సంస్థలు అధిక ఆహార ఉత్పత్తికి తోడ్పడ జాలును. వివిధజిల్లాలలోని యీ సంఘములకు క్రిందబ్యాంకులు, ప్రభుత్వము సర్వ పదుపాయములకు గలిగింప సంసిద్ధములుగ నున్నది ప్రతిగ్రామసంఘమును నగటున కనీసము 10 ఎకరముల భూమిని సాగుగావించినను మన రాష్ట్రము ఆహార పదార్థములతో సమృద్ధముగ నుండగలదు పొసగునకు కలయు కాళ్వత నీటివసతులు కల్పించి భావులు త్రవ్వుట చెరువుల మరమ్మత్తు గావించుట, చిన్న చిన్న జలాశయ నిర్మాణములు, మున్నగువానిని సహకార సంస్థలే నిర్వహింపవలెను

అధికఆహారఉత్పత్తి

[సహకార శాఖామాత్యుడు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు]

వసతుల పెక్కువగ గలిగించుచునే యున్నది అవకాశముల పొసగుచునే యున్నది ఇటీవలనే ప్రభుత్వమువారు వ్యవసాయపు ఎరువులను - ఇనుప పనిముట్లను సహకార సంఘముల మూలమునకే రైతుల కందించు ఏర్పాట్లను గావించిన విషయము ప్రజలకు తెలియ యేయుండును. ఈనిర్ణయమువలన రు 160 లక్షలు విలువగల 10 వేల టన్నుల ఎమోనియం ఫాస్ఫేటును రు 20 లక్షలు విలువగల 10 వేల టన్నుల సూపర్ ఫాస్ఫేటును 80-6 50 వరకు పగము ధరకే రైతుల కందించు వసతులను ప్రభుత్వము గలిగించినది.

రు 86 లక్షల విలువగల 9 వేల టన్నుల వ్యవసాయ పరికరములు సహకార సంఘముల ద్వారా మూడుమాసములలో పంచిపెట్టు ఏర్పాట్లును గావించిరి ప్రస్తుతము వ్యవసాయశాఖవారి వద్దనున్న రబాయుబపు టెఱువులను సహకార సంఘములే స్వీకరించి రైతులకు అందజేయవచ్చును. అవసరాల పొసుపద్ధతుల వసలంబింపజేస - రైతులకు వలయు సౌకర్యములకే సూర్యుటకు సహకార సంఘములకిది పదవ కాశము. ఈతరుణమున - నీ అవకాశముల పురస్కరించుకొని - సహకార సంస్థలు - తమ సహకారధర్మమును నిర్విహింప బూనుకొనవలెను నిర్దుష్టముగ రైతులకు తోడ్పడివారిచే నధికపంటల బండింపబూనకొనవలెను

ప్రత్యేక వ్యవసాయ సంఘములేగాక - పెక్కు గ్రామములందు పశాలార్థ సహకార సంస్థలు గతవత్సరమున ండియు విరివిగ స్థాపింపబడు చున్నవి. ఈ ప్రతియొక్క సంస్థయు ఆయా గ్రామములందలి బంజరు భూములను, చినచిన్న ఖండములుగ భిన్నప్రాంతములందలి భూములను సహకార విధానమునకు దెచ్చి సల్పవ్యయముతో పెక్కువ పంటలు బండించుటకు కృషిని గావించు అవకాశములు యీ సంస్థలకు కలవు ఈవిధానమును మనరాష్ట్రమున ప్రస్తుతము కి కుండలములలో నమలు జరుగుటకు పరిపాటులు గావింపబడుచున్నవి గ్రామములందలి పశాలార్థ సంఘములకిది పదవ కాశము. ప్రభుత్వ ము మనకు ప్రజలకు ప్రభుత్వశాఖలకు రైతులకు కొలికిగ నుండు యీ సంస్థలు అధిక ఆహార ఉత్పత్తికి తోడ్పడ జాలును. వివిధజిల్లాలలోని యీ సంఘములకు క్రిందబ్యాంకులు, ప్రభుత్వము సర్వ పదుపాయములకు గలిగింప సంసిద్ధములుగ నున్నది ప్రతిగ్రామసంఘమును సగటున కనీసము 10 ఎకరముల భూమిని సాగుగావించినను మన రాష్ట్రము ఆహార పదార్థములతో సమృద్ధముగ నుండగలదు పొసగునకు కలయు కాళ్వత నీటివసతులు కల్పించి భావులు త్రవ్వుట చెరువుల మరమ్మత్తు గావించుట, చిన్న చిన్న జలాశయ నిర్మాణములు, మున్నగువానిని సహకార సంస్థలే నిర్వహింప బూ

రేడియో

ఆగస్టు 14 సోమవారం

విజయవాడ

7 వా॥ 7-15 డి. వి. పటమ్మాళి (రి) 7-30 శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి 8-15 గీతావళి కె. రాజరత్నం, కె. సుశోరమ 8-30 ద్విభాష్యం వారాయణశర్మ వయొలిన్ 12-30 మిడిల్ స్కూళ్లకు 1 జాతీయ స్వరం (రి) 1-40 హిందీ వా॥ 1-50 వా॥ 2 క్లారినెట్ నిలయ విద్యార్థులు 4 ఎలిమెంటరీ స్కూళ్లకు 5-30 ద్విభాష్యం వారాయణశర్మ వయొలిన్ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 భావగీతాలు. కె. రామరత్నం, కె. సుశోరమ, 6-30 గ్రామస్థుల కార్యక్రమం-తన సమయంలో ఖగోళపరిస్థితి-పి. సుబ్బరాయశాస్త్రి ప్రసంగం, చరిత్ర, శ్రీ శ్రీ గేయం. 7 వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం-గీతావళి వి. కె వర్మ 7-30 చిత్రవాణి (రి) 7 45 సామాన్యుల కష్టసుఖాలు జటాక్ బండివాని తో ఇంటర్వ్యూ 8 శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి 8 30 కె హా తా రాజారావు వీణ 9-30 కె హా తా రాజారావు వీణ.

మద్రాసు (ఎ)

7 స్వాగతము. 7-30 జయలక్ష్మి జస్టాధన్ 8-15 ఉదయసంగీతము (రి) 8-30 'బి' వలె, 1-50 సినిమాసంగీతము. 2-10 'బి' వలె 2-15 హైస్కూళ్ళకు 2 45 'బి' వలె 5-30 కూలమంగళం అర్ జయలక్ష్మి 6-30 పి. వి. రామస్వామి వీణ. 2 గీతమంజరి (రి) 7-50 లాలాగుడి జయరామన్ (రి) 8 'బి' వలె 8-30 మస్కార్ సుడి అర్ భాంబళి-5

మద్రాసు (బి)

7 వా॥ 7-15 మధుర మణిఅయ్యర్ (రి) 7-30 'ఎ' వలె 8-30 తిరువడి ఎస్ కృష్ణమూర్తి 12 కార్నిషల కార్యక్రమం 12-30 మిడిల్ స్కూళ్లకు 1-40 సినిమాసంగీతము (రి) 1-50 వా॥ 2 క్లారినెట్ నిలయవిద్యార్థులు 2-15 'ఎ' వలె 2-45 కదంబము (రి) 4 ఎలిమెంటరీ స్కూళ్ళకు 5-30 'ఎ' వలె 6-30 హాయంసంగీతము (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7 వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 జంత్రపమ్మళవం 8 పి. వి. రాధ. అర్ జయలక్ష్మి 8-30 'ఎ' వలె 9 15 హంతకుడెవరు. గోకాశాస్త్రి నాటిక

హైద్రాబాద్

7-0 వార్తలు 7-15 యం కృష్ణమూర్తి 7-40 హిందీపాఠం 8-15 కర్ణాటక సంగీతము 8-30 భ్యాల్ జేకర్ శరద్ పతంకర్ 8-45 తుమ్రీ గీత్ మహ్మద్ యాకూబ్ 9 45 భ్యాల్ కావ్ పురి శరద్ పతంకర్ 12-30 ద్రాక్షా ఘజల్స్ (రి) 1-0 భజన్ (రి) 1-10 యంగళ గీతాలు (రి) 1-40 వాద్య సంగీతం (రి) 1-50 వా॥ 5-0 మహిళాసమాజం నిర్వహణ లలితాదేవి 6-20 భ్యాల్ కేజర్ శరద్ పతంకర్ 6-35 ఫిరాక్ ఘజల్స్ మహ్మద్ యాకూబ్ 6 45 గ్రామసీమ తరంగాలు వి. ఎల్ నారాయణరావు 7-0 వార్తలు 7-15 గ్రామసీమ 8-30 యం కృష్ణమూర్తి వయొలిన్ 9-30 తుమ్రీ గీత్ మహ్మద్ యాకూబ్ 9-45 శ్రోతలు కోరిన పాటలు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 12

బంగారు బండి శీటి మధ్యాహ్నం 1 గంటకు పవరసా 1-8 ఎడ్వర్డ్ బొమ్మ పిల్లు టాప్సుతో గహ రు. 76 12 0 పెట్లాబంగారు తులం 115 2 0 మూసబంగారు 118 4 0 సీమబండి తులం 100 8 (రెడి) 182 0-0 బండి తులం 1-8 1-14 0.

వేరుసెనగ (581 కా॥ 8 ఎక్సు కోస్తాగిడ్డింపులు (వెపీ5 పిల్సుటాప్సుతో పహా) కోరమాండల్ రు 218, 218-8-0 కాకాండేస్ రు పేరు సెనగనూనె ఎక్సు పెల్లర్ (ఏరకపై) టిలో 8% యస్ యస్ ఎ రు 418 0-0 (అమ్మకారు)

ఆగస్టు రు 412-0-0 (కామిషల్)

సెప్టెంబరు రు. 412 0-0 (కామిషల్)

అక్టోబరు రు 405 0-0 కామిషల్

నవంబరు, డిసెంబరు రు 375-0 0 కామిషల్

పెంకాయనూనె (87 పౌండ్ల టిన్ డిబ్బా)

ఒకటికి వెలా5 రు 88-0-9 నుంచి 88 4-9

పంచదారి

"నెల్లికుప్పము"	(2 అందరు)	89 10 8
"లోహట్టు"	(2 అందరు)	91 10-6
"సరయూ"	(2 అందరు)	91 8-8
"ఉయ్యూరు"		90 12-8

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఆగస్టు 11

అక్టోబర్ 87 87/87 87

డిసెంబరు 87 11/88 01 మార్చి 87 97/87 95 మే 87 91/87 93 జూలై 87 48/87 48

అక్టో 84 90/84 90 నూనెర 4 74 నా

మిడ్లింగ్ హాజరు	88 87
అక్టోబరు (గరిష్టధర)	89 08
(కనిష్టధర)	87 87

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం	బలం	88 02
నిన్న		88 04
క్రితం ముగింపు	బలం	87 87
నిన్న		88 01

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St, Madras

ఏవి ఎం వారి 'జీవితం'లో, అమాయి కంగా పురుష బంధనకు లోనైన యువతి పాత్రను చక్కగా నిర్వహించిన ఎస్. వరలక్ష్మి

రంజకమైనచిత్రం 'జీవితం'

ఏ వి ఎం వారి తొలి తెలుగు చిత్రం 'జీవితం' నిర్మాతలు, ప్రధాన పాత్రధారులూ ఆరవవారైనా ఆంధ్రకళామంటితనా విజయవంతంగా ప్రదర్శితమవుతూన్నదంటే అందులోని రంజకత్వమే కారణం వినోదం కలిగించే కథా, పన్నిన వేళాలూ, సంభాషణలూ, ఆహ్లాదమైన సంగీతం వుంటే చిత్రం లేకగా జవాన్ని అలరించి డబ్బుగడించడం రూఢి అని 'గుణసుందరి కథ' తర్వాతి ఈ చిత్రం మళ్ళీ గుర్తుచేసింది. అంతేకాక, ప్రేక్షకులు చిత్రాలలో ఒకవిధమైన వాస్తవికతను ఆదరిస్తారనీ, అనకరణ కూడా మెదడు వుండి చేస్తే సత్ఫలితం కలుగుతుందనీ కూడా ఈచిత్రం చాటింది.

ఈ చిత్రం కథాంశం చాలావరకూ, దాదాపు దశాబ్దంక్రితం కిశోర్ సాహూ తీసిన 'కువారా బాప్' (హిందీ) చిత్రానికి అనకరణ. అయినా, ఆచిత్రంకన్నా ఎక్కువ డబ్బు గడించడం, అదే నిర్మాతల ఉద్దేశం కనుక, నిజంగా విశేషం (ఏవి ఎం వారు మొదట ఈ చిత్రాన్ని తమిళంలో తీసి అద్భుత విజయం పొంది తెలుగులో తీశారు అదీ అమోఘంగా రాబడి తెస్తూన్నందున ఇప్పుడు హిందీలో తీస్తున్నారట)

ఒక ధనికునికి వన్నెల విసకర అయిన తురు ఉంటుంది అతని రెండో భార్య అపిల్లను తన రేలువిడి పిన తమ్మునికిచ్చి పెళ్లిచేదామనుకొంటుంది అతడు ఏదో పని మీద ఒక పల్లెటూరు వెళ్ళి అక్కడ ఒక అమాయికను, పెళ్ళాడతానని చెప్పి వంచించి, తిరిగివచ్చి ఈ ఎల్లను పెళ్ళాడడానికి ప్రయత్నిస్తాడు ఈఎల్ల మంచి కథలువ్రాసే ఒక రచయితను ప్రేమిస్తుంది ఇటువంటి నీతి గతులలో సాధారణంగా (సినిమాలలోనే అనకోండి) సంభవించే సంఘటనలతో కథ సవ్యమని అందరూ అనకొనే విధంగానే అంతమవుతుంది.

ఒప్పులకుప్ప, కలపులగిలకగా వైజయంతి మాల ప్రేక్షకులను ప్రమోదపరుస్తుంది

బంధకుడుగా వారాయణరావు నటనా పాటవ ప్రదర్శనం ప్రదర్శించాడు అమాయిక పల్లెటూరి పిల్లను పెళ్ళిచేసుకొంటానని అబద్ధ ప్రమాణం చేసి వప్పుడూ, తనను నమ్మి ప్రేమించి, తనదైన ఆ పిల్ల తిరిగి బస్తీలో తనవద్దకు వచ్చినప్పుడూ, తన గుట్టు ఒట్టబయలై వప్పుడూ కడకు మనస్సు మారి వప్పుడూ ఆయన హావభావ ప్రదర్శన చాలా ప్రశంసనీయం

అమాయికగా వంచితగా వరలక్ష్మి వివిధ ఘట్టాలలో చేర్పుగా నటించి, కొంచెం 'పేద గుండె' లైనవారికి కళ్ళనీళ్లు తెప్పించింది కూడా నాయిక తండ్రిగా పి ఎస్ ఆర్ ఆంజనేయులు, ప్రియుడుగా టి ఆర్ రామచంద్రన్ కూడా తమ భూమికలను ప్రశంసనీయంగా నిర్వహించారు రచయిత తోలేటి వెంకట రెడ్డిగారు మంచి కృషి చేశారనవచ్చు దర్శకుడు, ఫోటోగ్రాఫరు పాత్రల ప్రాధాన్యం గుర్తించి వారికి స్వేచ్ఛ నిచ్చి అవకాశం ఇచ్చి, దృశ్యముల కూర్పు వాటిని తీయవలసిన కోణముల ఎన్నికలు ప్రతిభ చూపి చిత్రవిజయానికి చాలా తోడ్పడ్డారు ఎడిటర్ ఏ దృశ్యం ఏమాత్రం ఎక్కడ కత్తిరించాలో గ్రహించి, ఆ ప్రకారం కత్తెర ప్రయోగించినందున చిత్రం దాదాపు 17 వేల అడుగులున్నా విసుగు పుట్టగు సంగీతం ఆహ్లాదకరంగావుంది 'ఇదేనా మనజీవితం' అనేపాట, దాని చిత్రణ కథలో ఇమిడక పోయినా, బాగావుంది.

'సాయిబాబా'

యూనిటీ పిక్చర్సువారి "సాయిబాబా," షూటింగ్ చకచకా జరుగుతున్నది కొద్దిరోజుల్లో పూర్తికాగలదనీ తమ పాంతంలో చిత్రం విడుదల, అవుతుందని తెలుస్తున్నది

సినిమా

నగరంలో సినిమాలు

పన్	'బర్సాత్' (హిందీ)
చిత్ర	'మీనాబజార్' "
స్టార్	'సింగార్' "
అశోక్	'ఆగ్' "
పెలెస్టు	'డాక్టర్ కోట్నిస్-కి-అమర్ కహానీ' "
ప్రభాత్	'దహేజ్' "
బ్రాడ్వే పారగన్	'మంత్రికుమారి' (తమిళం)
కినిమా సెంట్రల్	'మంగయర్కరసి' "
కాసినో	'ఇనయ గీతం' (తమిళం)
Minerva	'One Way Street'
New Elphinstone	'Elizabeth Of Ladymead'
New Globe	'Ichabod and Mr Toad'
Roxy	'The Younger Brothers'

"లక్ష్మమ్మ"

కోథపాచల వారు గోపీచంద్ గారి దర్శకత్వాన తీసిన 'లక్ష్మమ్మ' తెలుగు ఫిల్ముని తమిళంలోకి డబ్ చేశారు. ఆ తమిళ ఫిలిం ఈ 11 నుంచీ పాగర్, బ్రాడ్ టీసులలో ప్రదర్శితమవుతున్నది కృష్ణవేణి, వారాయణరావు, రజ్నీ, లింగమూర్తి ప్రభృతులు నటించిన ఈ ఫిలిం కథాంశం - తెలుగువారి ప్రసిద్ధ కమ్మవంశీకుల ఇలవేల్పు అయిన ఒక పతివ్రత జీవితం

పతంగ

నిగార్ ఖాన్, పూర్ణిమ, యాకుబ్ గోపీ నటించే వర్మా ఫిలిమ్స్ 'పతంగ్' ఈ 12 నుంచీ పలింగ్టన్‌లో ప్రదర్శితమవుతున్నది. సంగీతము, హాస్యము ప్రధానాంశాలుగా గల ఈ చిత్రాన్ని హెచ్ ఎస్ రావైల్ డైరెక్టు చేశాడు ఒక గ్రామపెద్దకు 6 గురు ఆడపిల్లల తర్వాత పుట్టిన కొడుకు, జ్యోతిష్కులు తన తండ్రికి తెలిపిన విషయమై చెప్పిన అంశాలకు విరుద్ధంగా ట్రాఫిక్కు పోలీసు కానిస్టేబుల్ కావడము, ఒక చిచ్చకత్తె పాటకు ముగ్ధుడై, విధి నిర్వహణలో నిర్లక్ష్యంవల్ల నిరుద్యోగి కావడము, తర్వాత ఆ చిచ్చకత్తెను ప్రేమించి ఆమెతో ఒక నాటకం పెనీలోచేరి పేరూ, డబ్బూ గడించడము, ఇంతిలో వారి ప్రేమకు అటంకాలువచ్చి, తుదకు విజయం లభించడము ఈ చిత్రం కథాంశం

'ఇండోనీషియాలో నెహ్రూ పర్యటన'

ప్రధానామాత్యుడు పండిట్ నెహ్రూ ఇండోనీషియా పర్యటన విశేషాలతో కూడిన ఫిల్ము ఈ వారం విడుదల అయింది రెండు భాగాలుగా ఉన్న ఈ ఫిలిం 1949 లో ఢిల్లీలో జరిగిన ఇండోనీషియా సమావేశ దృశ్యాలూ, ఢిల్లీ నాకలో ప్రధానామాత్యుని ప్రయాణము, ఇండోనీషియాలో ఆయన పొందిన స్వాగతసత్కారాలూ అన్నీ వున్నవి

'తాసేసే', 'పర్దేసి' 'సిందూర్' ఇత్యాది చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టరుగా పనిచేసిన హేమచంద్ ప్రకాశ్ ఆగస్టు 10 వ బొంబాయిలో చనిపోయాడు

ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య దినసంచిక

వెల 2 అణాలు మాత్రమే

ఆగస్టు 15 వ తేదీగల ఆంధ్రపత్రికతోబాటు స్వాతంత్ర్య దినసంచికనుకూడ అందచేయుచున్నాము ఈ ప్రత్యేక సంచికతో సహా 15 తేదీగల దినపత్రిక వెల ప్రతి కి రెండు అణాలుమాత్రమే ఆ కారణముగనే నేను ఆదివారం పత్రిక ఎనిమిదిపేజీలే ప్రచురించుచున్నాము వెల ఒక అణామాత్రమే. పాఠకులు ఈ మార్పును గమనింప ప్రార్థితులు.

మేనేజరు

వారఫలాలు

ఆగస్టు 13 వ తేదీ మొదలు 19 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి 16 సాయంత్రంవరకు కుజునితో (కటకం) తర్వాత బుధ కేతువులతో (సింహం). కుజుడు (తుల) శుక్రవు (కుంభం) రాహువు (మీనం) చంద్రుడు (కటక సింహ-కన్య-తులల్లో) 14 గురుచంద్ర (సమసప్తకం) 15 శుక్రరాహు (కోణం) బుధ కేతు చంద్రకేతు చంద్ర-బుధ (యుతి) 16 చంద్ర - కేతు (యుతి) కోణతి కుజ శుక్ర (నవపంచమం) 19 చంద్ర శుక్ర (కేంద్రం) చంద్ర - గురు (కోణం)

ధరలు

16 రాత్రి కుజశుక్ర నవపంచమ యోగం వెండి-బంగారాల్లో కొంత క్రిందుమీదులను సూచిస్తుంది 15 అమ్మి 17 ఉదయంకొనడం-మరల 19 సాయంత్రం అమ్మడం లాభకరం లోహములూ రసవస్తువులూకొంత తగ్గి మరల హెచ్చుతవి

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో 16 సాయంత్రంవరకు మీ వృత్తి వుద్యోగ పరిస్థితులు తృప్తికరంగా యుండవు మీ యెడుటు వ్యాపార స్వేచ్ఛ లేనట్లలో మీ రనుకొన్నట్లు మార్పులు జరగకపోయినా మీరు వినోదాలకు మనశ్శాంతి లేదు. ఆరోగ్యం మామూలుగా తిన్నగా యుండవు 17, 18 ల్లో శుభసంతోషకార్యాలకై వస్త్రాలంకారాలు కొంటారు పరిష్కారాలూ, వ్రాతలూ లాభించకలవు 19 ఆప్తసమాగమం, శుభవార్త

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 14 శుభసంతోషస్వీకారాలతో ఆప్తులతో విందూ వినోదాలతో కాలంగడుస్తుంది 14 15 ల్లో జరగని ప్రయాణాలు కలగడం యోచనలుచేస్తారు. భోజన శయ్యా సౌఖ్యాలు పరిగా అమరవు. 16, 17 ల్లో సంఘ వ్యాపారాలు విసుగు కలిగించవలవు ఆరోగ్యంకూడా కొంత తగ్గుతుంది ఖర్చులకు మితియుండదు 18, 19 ల్లో వ్రాతలూ పరిష్కారాలూ లాభకరం ఆందోళన కలిగినూయుండే ఆప్తునివలనుంచి క్షేమవార్తలు వింటారు

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 18 మానసికస్థితి తిన్నగా యుండదు కుటుంబ ఆర్థిక పరిస్థితులు విరుద్ధాంశం కలిగించకలవు మీరు విశ్రాంతిని కోరతారుయినా ఎదోవిధంగా మిమ్ము కదలించి కదించేవారుంటారు 14-15 ల్లోసంఘ వ్యవహారాల్లో మీపేరుమరుగు కార్యదక్షతి ప్రశంసింపబడుతుంది. 16, 17, ల్లో ఆరోగ్యం కలుగుతుంది. 18-19 ల్లో ఉద్యోగ నౌకరీల్లో యత్నమార్పు తొందరలగుతారు

కర్కాటకం (పునర్వసు 4, పుష్య మి ఆశ్లేష)

ఈవారంలో 18 తేది తలపెట్టిన ప్రయాణప్రయత్నం అశుగుణంలో అగిపోతుంది. పట్టుదలతో జరిపితే ఫలితం యుండదు 14, 15 ల్లో మిత్రులతోరకై ముఖ్య కార్యక్రమం ఆపుకొనడం వెనక వివారించడం కలుగుతుంది తర్వా 18 మధ్యాహ్నంవరకూ మీరు పట్టుదలచూపి పెరవేర్చలేనిదేమీ యుండదు. 17 శుభవార్త

శ్రీ రావినూతల ఆంజనేయులు

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో రవి రాశిసంచారం గమనించడం అవసరం 16, 17, 18 ల్లో పరిస్థితులను చక్కగా నిమర్శించి చూడండి ముందు మార్గం అగపడుతుంది 18 విశ్రాంతి అవసరం 14, 15 ల్లో ఆప్తులను కలుస్తారు. మీలో గుట్టును గమనించలేనపే వుద్దేశాలతో మిత్రరూపంలో అగపడే శత్రువులు మీవెంటపడేయుంటారు జాగ్రత్తపడండి. 16, 17 ల్లో వ్యయప్రయాసలు తెచ్చుకుంటారు 18, 19 ల్లో పరిష్కారాలూ వ్రాతలూ లాభకరం

కన్య (ఉత్తర 2 3 4 పాదాలు, హస్త చిత్త 1 2 పాదాలు)

ఈవారంలో అనుకోని అకస్మాత్ ఖర్చులు తెచ్చుకుంటారు కాని ఏదో విధంగా పద్దుబాట్లు కలగడంవల్ల లెక్కచేయరు 16 వుదయంనుంచీ కార్యక్రమం ఆగుతుంది 16, 17 ల్లో ప్రయాణం, ఆప్తులనూ, గౌరవస్థులనూ కలవడం లాభకరం మొత్తం మీద కుటుంబపరిస్థితులు తిన్నగాయుండవు ఇగురుపాటుగు పరిస్థితులు అగ్రహానికి గురి చేయగలవు.

తులా (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో గ్రహస్థితి గతి 6 వారాలకన్నా మేలుగాయుంటుంది. 18 ప్రయాణాభివృద్ధికతి దొక్కువ. కాని పాడగు వింగ వినోదాలతో, మిత్రులతో కాలం సౌఖ్యంగా గడుపుతారు 14, 15 ల్లో వ్యాపార స్వేచ్ఛ లేనట్లలోనుంచి అవకాశాలు కలుగుతవి. వ్రాతలు, పరిష్కారాలూ పై 2 దినాల్లో ముగించడం మంచిది 16, 17 ల్లో విశ్రాంతి అవసరం శుభవార్తవింటారు 18, 19 ల్లో అనుకున్న ప్రయాణం జయప్రదంగా సాగుతుంది.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో పరిస్థితులు యించుమించు గత వారంలోలాగే యుంటవి 18 ఆరోగ్యభంగం కలుగుతుంది. 14, 15 ల్లో తలపెట్టిన ప్రయాణం సంఘ వ్యాపారాలూ విజయప్రదంగా పరిష్కారాలుగుతారు పెట్టుబడులు లాభించకలవు 16, 17 ల్లో పరిష్కారాలూ, వ్రాతలూ, నూతన యత్నం లాభకరం ముఖ్య కార్యక్రమం అంతిలో ఆపండి 16 శుభవార్త, 19 ఆరోగ్యభంగం

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈ వారంలో 16 ఉదయం వరకు మీ వ్యాపార స్వేచ్ఛలేనట్లస్థితి తృప్తికరంగా యుండదు ఆరోగ్యంకూడా మీ అతురత పరిస్థితులవల్ల తగ్గుతుంది. కలకు భోజనశయ్యా సౌఖ్యాలు అమరవు 16, 17 ల్లో ప్రయాణాలు, ఆప్తులను కలవడం నూతన యత్నం 18, 19 ల్లో పరిష్కారాలూ, వ్రాతలూ, పెట్టుబడులూ లాభకరంగా యుండకలవు 16 ఆరోగ్యభంగం 19 శుభవార్త, లాభం

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో 13, 18, 19 ల్లో చిన్న ప్రయాణానికీ, ఆప్తులనూ, బంధువులనూ కలవడానికి శుభసంతోషకార్యక్రమాలకీ అవకాశాలు కలుగుతవి. వ్యాపార వుద్యోగ పరిస్థితులు యథాతథంగానే యుంటవి బంధువులల్ల ఆరోగ్యభంగం కలుగుతుంది ఆరోగ్యం ఆకస్మాత్తుగా తగ్గేనూచనలున్నవి. వ్యాపార స్వేచ్ఛలేనట్లలో అత్యంతజాగ్రత్త అవసరం 13 శుభవార్త

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 13 పరిష్కారాలకూ 14 15 ప్రయాణానికీ మేలు 16, 17, 18 ల్లో మిత్రులు అని అనుకున్నవారివల్ల కొంతకలగకుండా చూచుకొండి. వ్యాపార స్వేచ్ఛలేనట్లలో అవకాశాలు జారిపోతవి. ఆరోగ్యం కూడా తిన్నగా యుండదు. 13 శుభవార్త 19 సంఘంలో అవమాన.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో 13 ఎటుపోబోయినా కలహాలు ఎక్కువ. 14, 15 లో పరిష్కారాలూ, వ్రాతలూ లాభకరం ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. 16, 17 ల్లో తలపెట్టిన ప్రయాణం లాభప్రదం కాగలదు. ఆప్తులనూ బంధువులనూ కలుస్తారు శుభకార్యాలు జరగుతవి 18 19 ల్లో ఆరోగ్యం తిన్నగా యుండగలదు 14 శుభవార్త

రాష్ట్ర వార్తలు

నర్సరావుపేట

స్థానిక క్రీస్తుబ్రోరాయ వారాయణకాలేజి విద్యార్థుల సమావేశమొకటి ప్రిన్సిపాల్ ఐ రంగనాయకులుగారి అధ్యక్షతను ఆగస్టు 4 న జరిగింది డిప్యూటికలెక్టరు పాచా, పాండురంగారావుగారు విద్యార్థులకు హితోపదేశాలు నర్సరావుపేట ప్రాథమిక ఉపాధ్యాయుల సెంట్రల్ క్లాసు దు ఇక్కడ సీనియర్ డిప్యూటియిన్ స్పెక్టరు వెంకటరత్నం చౌదరిగారి అధ్యక్షతను జరిగింది. "జేంజర్ సిగ్నల్" నాటికలలో కొన్ని భాగములవ ప్రదర్శనలు జరిగింది. బ్రహ్మశ్రీ సుబ్బయ్య వితారాజయ్యగారు ఉపాధ్యాయుల విధులనుగురించి ప్రసంగించారు. డి సుబ్బరెడ్డిగారి వందనము తో సభ ముగిసింది.

జమ్మలమడుగు

స్థానిక బోర్డు తెలుగు పాఠశాల మిస్ట్రెస్ కె అంతోనమ్మగారు బదిలీ అయిన సందర్భమున శేషేటి విందు జరిగింది ఆ సందర్భపు సభకు అధ్యక్షతవహించిన హెడ్ మాస్టర్ అర్ వి శేషన్నగారు ఉపాధ్యాయులకు ముఖ్యముగా ప్రాథమికోపాధ్యాయులకు విద్యార్థులే ఆరాధ్య దేవతలనీ, వారిని ఉపాసించి బ్రాహ్మణితో పనిచేసిన కర్మయోగానుపారముగా మోక్షము కలుగుననీ, ఉద్బోధించారు. ఎ శేషరత్నమ్మ కె ఎం వారాయణ రావుగార్లు మాట్లాడి అవాంతరము సభి ముగిసింది

చోలింగపురము

స్థానిక హైస్కూలు ఆంధ్ర విద్యార్థి పారస్పరతనిమిత్తి ప్రథమవార్షికోత్సవము విద్వాన్ రావూరి దొరస్వామి శర్మగారి యాజమాన్యమున ఆగస్టు 9 వ జరిగింది జమంచి శేషాద్రి శర్మగారి జీవిత విశేషములనుగూర్చి విద్యార్థులు అధ్యక్షుడు ప్రసంగించి వారి మరణానికి సంతాపం వెల్లడించారు

1 అణాకు 3 సిగరెట్లు

PASSING SHOW

నిస్సంశయముగా హాయినిచ్చు సిగరెట్లు

పాసింగ్ షో